Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 158 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం16-06-2025 పేజీలు :12 వెల :2/-

విలేఖర్లు కావలెను

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో

జిల్లాలు,నియెజకవర్గాలు

మండలాల వారీగా

" సత్యమేవ జయతే "

తెలుగు దినపత్రికకు

రిపోర్టర్లు కావలెను

ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు

J.BHASKER
Managing Director
PH ; 9398191920

P.AARYA NAYAK
Joint MBNR District Bureau
PH ; 9281116767

SHADNAGAR

## బోయింగ్ 787 8/9 విమానాల భద్రతా తనిఖీలు



న్యూఢిల్లీ : ఘోర ప్రమాదం జరిగిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం బోయింగ్ 7878/9 రకానికి చెందినది. పేలవమైన సాంకేతికత, ఇతరత్రా ఇంజిన్ వైఫల్యాలే విమాన పతనానికి దారితీశాయని, టేకాఫ్ దశలో నిర్ణీత ఎత్తును చేరుకోకపోవడం వల్లనే విమానాశ్రయ సమీపంలో విమానం మంటల్లో కాలి కూలిందని నిర్ధారణ అయింది. దీనితో పౌర విమానయాన శాఖ ఆదేశాల మేరకు ఈ రకం విమానాలన్నింటిని పూర్తి స్థాయి సమగ్ర తనిఖీల తరువాతనే ప్రయాణాలకు అనుమతిస్తున్నారు. ఆదివారం నుంచి ఈ తనిఖీల ప్రక్రియ వేగవంతం చేశారు.వీటి ఫ్యూయల్ , ఇంజిన్, హైడ్రాలిక్ వ్యవస్థల భద్రతను తనిఖీ చేసిన తరువాతనే వీటిని నిర్ణీత ప్రయాణ మజిలీలకు అనుమతిస్తారు. ఈ క్రమంలో జరిగే జాప్యం ,విమానాల రాకపోకలలో ఆలస్యం వంటి పరిణామాలను అర్థం చేసుకుని , సహకరించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) ప్రయాణికులకు విజ్ఞప్తి చేసింది.

## బాసరలో విషాదం.. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి



గోదావరిలో స్నానానికి దిగి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద సంఘటన నిర్మల్ జిల్లా బాసరలో చోటుచేసుకుంది. హైదరాబాద్ కు చెందిన ఓ కుటుంబం గోదావరిలో పుణ్యస్నానాల కోసం బాసరకు వచ్చినట్లు తెలుస్తోంది. మొత్తం 18 మంది కుటుంబ సభ్యులు.. పుణ్యస్నానాలకు రాగా, వారిలో ఐదుగురు నీటిలో మునిగి మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సాయంతో మృతదేహాలను బయటకు తీసి పోస్ట్ మార్టం కోసం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులను హైదరాబాద్‌లోని చింతల్‌కు చెందిన రాకేశ్, వినోద్, మదన్, రుతిక్, భరత్‌గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉగ్రవాదంపై పోరులో చేయూత

- సైప్రస్‌కు చేరిన ప్రధాని మోడీ
- పరస్పర సహకారం దిశలో పర్యటన
- సాదర స్వాగతం పలికిన ప్రెసిడెంట్
- రెండు రోజుల పర్యటనలో కీలక విషయాలు
- తరువాతి దశలో కెనడా జి 7 సదస్సుకు హాజరు
- ప్రధాని మోడీ మూడు దేశాల పర్యటన ప్రారంభం
- విమానాశ్రయంలో మోడీకి ఆత్మీయ స్వాగతం పలికిన సైప్రస్ అధ్యక్షుడు
- భారత్-సైప్రస్ ద్వైపాక్షిక సంబంధాలపై కీలక చర్చలు వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండా
- రెండు దశాబ్దాల తర్వాత ఓ భారత ప్రధాని సైప్రస్ సందర్శన



నికోసియా : ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం సైప్రస్ చేరుకున్నారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ముందుగా ఆయన ఇక్కడికి చేరారు. ఆపరేషన్ సిందూర్ తరువాత ప్రధాని మోడీ విదేశీ పర్యటన చేపట్టడం ఇదే మొదటిసారి. రెండు దశాబ్ధాలలో భారత ప్రధాని ఒక్కరు ఈ మధ్యధరా దేశానికి రావడం ఇదే తొలిసారి. సైప్రస్ పర్యటనలో భాగంగా ముందుగా ప్రధాని మోడీ దేశాధ్యక్షులు నికోస్ క్రిస్టోడైలిడెస్‌తో చర్చలు జరుపుతారని భారత అధికార వర్గాలు తెలిపాయి. ఉభయదేశాల ద్వైపాక్షిక సంబంధాల పటిష్టతకు ఈ పర్యటన చేపట్టారు. 15, 16 తేదీలలో రెండు రోజుల పర్యటనకు సైప్రస్ వచ్చిన మోడీకి దేశాధినేత క్రిస్టోడౌలిడెస్ ఘన స్వాగతం పలికారు.ఆపరేషన్ సింధూర్ తరువాత ప్రధాని మోడీ ఇక్కడికి రావడంతో ఇరువురు నేతల మధ్య ప్రధానంగా ఉగ్రవాద వ్యతిరేక చర్యలపైనే చర్చలు .ఉంటాయని భావిస్తున్నారు. టర్కీ మరికొన్ని దేశాలు పాక్‌తో వంతపాడుతూ భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ప్రధాని మోడీ సైప్రస్ నేతకు తెలియచేయనున్నారు. ఉగ్రవాదంపై పోరులో ఇరు దేశాల పరస్పర సహకారం అత్యవసరం అని మోడీ అభిప్రాయపడ్డారు.ఇక్కడ రెండు రోజుల పర్యటన తరువాతి కెనడా , క్రొయోషియోలలో కలిపి మోడీ మొత్తం ఐదు రోజుల విదేశీ పర్యటన సాగిస్తారు. తన సైప్రస్ పర్యటన గురించి ప్రధాని మోడీ ఎక్స్ సామాజిక మాధ్యమంలో తెలియచేసుకున్నారు.తనకు సాదర స్వాగతం పలికినందుకు ఇక్కడి ప్రెసిడెంట్‌కు తాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని స్పందించారు. వ్యాపార వాణిజ్య రంగాలు, సాంకేతిక విషయాలు, పెట్టుబడుల గురించి ప్రధానంగా చర్చలు ఉంటాయన్నారు. సైప్రస్ తరువాత ప్రధాని మోడీ ఈ నెల 17, 18 తేదీలలో కెనడా, క్రోయోషియాలకు వెళ్లుతారు. కెనడా పర్యటన అత్యంత కీలకం. సైప్రస్ భారత్‌కు మధ్యధరా ప్రాంతంలో అత్యంత సన్నిహిత దేశం అని, ఇయూ లో కూడా కీలకభాగస్వామ్యం అని ప్రధాని ఇక్కడికి రావడానికి ముందు ఢిల్లీలో స్పందించారు. వ్యాపార వాణిజ్య, పర్యాటక, పెట్టుబడులు, భద్రతా ఇతర కీలక రంగాలలో ఇరు దేశాల మధ్య సంబంధాల పటిష్టత కీలకం అని ప్రధాని తెలిపారు. నికోసియాలో మోడీ ప్రెసిడెంట్‌తో చర్చలు జరుపుతారు. కాగా లిమాసాల్‌లో జరిగే వ్యాపారవేత్తల సమావేశంలో పాల్గొంటారు. భారత్‌లో భారీ పెట్టుబడులకు వారిని ఆహ్వానిస్తారు.



## నేను పిలిస్తే బిజెపిలోకి చిరంజీవి వస్తారు

- పార్టీలోకి ఎవరు వస్తానన్నా ఆహ్వానించేందుకు సిద్ధం
- స్థానికసంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీచేస్తాం
- మా ప్రధాన ప్రత్యర్థికాంగ్రెస్సే
- బిజెపి అధ్యక్ష పదవికి రెండుసార్లు క్రియాశీలక సభ్యుడై ఉంటేనే అర్హత ఈటల రాజేందర్‌కు ఈ నిబంధన వర్తించదు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చిట్‌చాట్

**హైదరాబాద్:** భారతీయ జ నతా పార్టీ (బీజేపీ)లోకి ఎవరైనా వస్తానంటే పిలిచేందుకు తాను సిద్ధంగా ఉన్నానని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి అన్నారు. తాను పిలిస్తే తన మాట కాదనకుండా పిలవగానే చిరంజీ వి వస్తారని వ్యాఖ్యానించారు. ఇప్పటికే చా లా మంది సినీ ప్రముఖులకు బీజేపీతో సం బంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. కొందరు పార్టీలో చేరి మంత్రులు కూడా అయ్యారని, కొందరు మాత్రం పార్టీకి ప్రచారం చేశారని పేర్కొన్నారు. ఆదివారం కిషన్‌రెడ్డి మీడియా తో చిట్ చాట్‌లో మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్ష ఎంపికపై కొందరు చేస్తున్న ప్రచారం నిజం కాదని ఖండించారు. బీజేపీ అధ్యక్ష పదవికి రెండు సార్లు క్రియాశీల సభ్యుడై ఉండాలని, అయితే

మిగతా 2లో

## విద్య కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తాం

- విద్యార్థుల భవిష్యతే రాష్ట్ర భవిష్యత్తు
- విక్టోరియా మెమోరియల్ స్కూల్ కు 5 కోట్లు నిధులు మంజూరు
- విక్టోరియా మెమోరియల్ హోమ్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



2



2లో

## ఆనవాళ్లు వాళ్ల వాళ్లకు

- విజయ్ రూపానీ భౌతిక కాయం అప్పగింత
- 32 మృతదేహాల అవశేషాలకు డిఎన్ఎ పూర్తి
- వారి వారి బంధువులకు అందించే ఏర్పాట్లు
- మృతులు ఎవరెవరు తేల్చడం సంక్లిష్టం

## జనగణనపై నేడు నోటిఫికేషన్

### ఏర్పాట్లపై అమిత్ షా సమీక్ష



న్యూఢిల్లీ : దేశంలో జరిగే జనాభా లెక్కల ప్రక్రియ సంబంధిత నోటిఫికేషన్ సోమవారం (నేడు) వెలువడనుంది. ఈ విషయాన్ని అధికారిక ప్రకటనలో తెలిపారు. కాగా జనగణన ప్రక్రియ ఏర్పాట్లను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం సమీక్షించారు. అత్యంత విస్తృత స్థాయిలో జరగాల్సి ఉన్న 16వ సెన్సస్ ప్రక్రియకు ఈసారి కులాల వారి జనగణన కూడా తోడు కానుంది. ఈ కార్యక్రమం 2027లో ఆరంభం అవుతుంది. రెండు దశల్లో పూర్తి కావాలని నిర్ణయించారు. జనగణన కార్యక్రమ ఏర్పాట్లను అమిత్ షా కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఇతర సీనియర్ అధికారుల సమావేశంలో అడిగి తెలుసుకున్నారు.అమిత్ షాకు సంబంధిత ప్రక్రియ ఏర్పాట్ల గురించి హోం శాఖ కార్యదర్శితో పాటు జనాభా లెక్కల సంబంధిత కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణన్ , ఇతర సీనియర్ అధికారులు వివరించారు.



## బీఆర్ఎస్ నేతలపై పెట్టే కేసుల ఎఫ్ఐఆర్‌లు.. గాంధీ భవన్‌లో రెడీ అవుతున్నాయి.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్ : బీఆర్ఎస్ నేతలపై పెట్టే కేసుల ఎఫ్ఐఆర్‌లు గాంధీభవన్‌లోనే రెడీ అవుతున్నాయని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో సీక్రెట్ ఎఫ్ఐఆర్‌లు తయారవుతున్నాయని.. వాట్సాప్‌లో స్టేటస్ పెట్టినా కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులపై పెడుతున్న అక్రమ కేసులపై

మిగితా 2లో

సత్యమేవ జయతే



# విద్య కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తాం

హైదరాబాద్ : విద్యార్థుల భవిష్యతే రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన తన పుట్టినరోజు సందర్భంగా కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ హోమ్‌లో విద్యార్థులు, అధికారులు, స్థానిక నేతలను ఉద్దేశించి ప్రసంగించారు. విద్య ద్వారానే మానవ వనరులు మెరుగుపడి తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం అన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న విద్యా రంగానికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలోని ప్రతి బిడ్డ ప్రపంచంతో పోటీపడేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్ తో విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో 25 ఎకరాల్లో 200 కోట్ల పెట్టుబడితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మొదటి దశలో 11,600 కోట్లతో 100 పాఠశాలలు నిర్మిస్తున్నామని, విలువైన విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని హామీ ఇచ్చారు. విక్టోరియా మెమోరియల్ స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు వెంటనే ఐదు కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్‌కో శాఖలోని సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి ఈ కేటాయింపులు చేస్తున్నట్టు తెలిపారు. నిధులు వెంటనే విడుదల చేస్తామని, ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరంవిక్టోరియా మెమోరియల్ స్కూల్‌లో చదువుకుంటున్న అనాథ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేను పిలిస్తే బిజెపిలోకి చిరంజీవి వస్తారు

సీనియర్ నాయకుడు ఈటల రాజేందర్‌కు ఈ నిబంధన వర్తించదని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీగా ఆయన ఇప్పటికే గెలిచినందున ఆ నిబంధన వర్తించదని స్పష్టం చేశారు. బీజేపీలో తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ వాళ్ళు చెప్పగలరా? అని ప్ర శ్నించిన కిషన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో తర్వాత అధ్యక్షుడు ఎవరో అందరికీ తెలుసునని వ్యా ఖ్యానించారు. బిజెపిలో అనేక అంశాల ఆధారంగా నాయకత్వ బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో తమకు ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఒకటే అంటూ ఎవరో చెప్పిన దానికి తాము సమాధానం చెప్పాల్సిన అవస రం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ, అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. స్థానిక అంశాలనే అజెండాగా తీసుకుని ఎన్నికలకు వెళతామని చెప్పారు. స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ప్రజలకి తెలియజేయాలని ఆయన నాయకులు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. తాజాగా బీజేపీ నియమించిన మండల అధ్యక్షులలో 50 శాతం పైగా బీసీలు ఉన్నారని తెలిపారు. సంస్థాగత ఎన్నికలు పూర్తి కాగానే ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం చేస్తామని వెల్లడించారు. ఉచిత పథకాలకు బీజేపీ వ్యతిరేకం కాదని, అయితే రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు పథకాలు అందించాలన్నది తమ ఉద్దేశ్యమని వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వాలనే అంశం రాష్ట్ర విభజన చట్టంలోనే ఉందని, దాని ప్రకారమే కేంద్రం నడుచుకుంటుందని అన్నారు. తెలంగాణకు టెక్స్‌టైల్ ప్రాజెక్టు, జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ పార్క్, పసుపు బోర్డు కేంద్రమే ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ సహకరిస్తుందని, హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్రం సహకరిస్తుందని తెలిపారు. అసదుద్దీన్ ఒవైసీ దేశ వ్యాప్తంగా ఒక నేతగా ఎదగాలని అనుకుంటున్నారని అన్నారు. బీజేపీని ఓడించేందుకు తెలంగాణలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ తో కలిసి పని చేస్తుందని విమర్శించారు.

# బోగస్ కార్డులపై నజర్

రాష్ట్రంలో అ నుమానాస్పద రేషన్‌కార్డులపై తెలంగాణ ప్ర భుత్వం దృష్టి సారించింది. కార్డులు, లబ్ధిదారుల సంఖ్య మేరకు డీలర్లకు ప్రతి నెలా రేషన్ బియ్యం పంపిస్తున్నప్పటికీ చాలా మంది వాటిని తీసుకోవడం లేదు. దీంతో పౌర సరఫరాల శాఖ గడిచిన ఆరు నెలల నుంచి బి య్యం తీసుకోని వారి లెక్కలు తీయగా ఏకం గా 1,62,773 రేషన్ కార్డులు తేలాయి. చేపట్టిన విచారణలో 6 వేలకు పైగా రేషన్‌కార్డులు అనర్హమైనవిగా ఆ శాఖ అధికారులు గుర్తించా రు. తెలంగాణలో ప్రస్తుతం కొత్త రేషన్ కా ర్డులు మంజూరు అవుతున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ప్రభుత్వం రేషన్‌కార్డులు మంజూరు చేస్తుండటంతో దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కొత్త రేషన్ కా ర్డుల మంజూరు వేళ కేంద్రం ఊహించని షాక్ ఇచ్చింది. రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో అక్రమార్కులు రెచ్చిపోతున్నారని తెలిపింది.

నకిలీ ఆధార్ కార్డులు పెట్టి రేషన్ కార్డులు పొందుతున్నారని కొన్ని చోట్ల మైనర్లకు కూడా కార్డులు మంజూరు చేశారని వెల్లడించింది. అక్రమ రేషన్‌కార్డుల గుట్టు రట్టు చేయడమే కాక వీటి జారీపై అనుమానాస్పదంగా ఉన్న కార్డుల వివరాలను రాష్ట్రానికి పంపింది. తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీలో అక్రమాలు చోటుచేసుకున్నాయని కేంద్ర ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేసింది. కామారెడ్డి జిల్లాలో ఇలాంటివి సుమారు 1700 నకిలీ కార్డులు ఉన్నట్లు గుర్తించారు. మైనర్ల పేరిట కార్డులు జారీ చేయడం, నకిలీ ఆధార్ కార్డులు సమర్పించడం వంటి అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అధికారులు విచారణ చేపట్టి, కార్డుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. సన్నబియ్యం పంపిణీ ప్రారంభమైన తర్వాత చాలామంది రేషన్ తీసుకోవడం లేదని గుర్తించారు. అనుమానాస్పద రేషన్‌కార్డులు 5 వేల పైచిలుకు ఉన్న జిల్లాలు ప్రధానంగా నల్గొండ, నిజామాబాద్, హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి ఈ జాబితాలో ఉన్నాయి. అనర్హమైనవిగా తేలిన 6 వేల కార్డుల్లోనూ అత్యధికంగా సూర్యాపేట, రంగారెడ్డి జిల్లాల్లోనే ఉన్నాయి. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం బోగస్ కార్డులు, అనర్హులపై ఫోకస్ పెట్టింది. జిల్లా అధికారులు రేషన్ డీలర్ల వారీగా జాబితాలో అనర్హుల గుర్తింపు ప్రక్రియ మొదలెట్టారు. అలాంటి వారి పేర్లు తొలగించడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండటంతో కొంతమంది లబ్ధిదారులు బియ్యం తీసుకెళ్లడానికి ఇష్టపడేవారు కాదు. ప్రతి పథకానికి రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకుంటుండటంతో తమ పేరుపై కార్డు ఉంటే చాలని భావించారు. ఇప్పుడు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నా కొందరు తీసుకెళ్లడం లేదని ప్రభుత్వం గుర్తించింది.

గత ఆరు నెలలుగా రేషన్ బియ్యం తీసుకోని వారి జాబితా తయారు చేయాలని ఆదేశించడంతో జిల్లా రెవెన్యూ, పౌర సరఫరాల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టారు.



పెళ్లి చేసుకొని వెళ్లిన వారు, మరణించిన వారు, స్థానికంగా లేని వారిని గుర్తించి, ఏరివేత చేపడుతున్నారు. ప్రస్తుతం మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని ఆదేశించడంతో బియ్యం పక్కదారి పట్టకూడదనే ఉద్దేశంతో రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. క్షేత్రస్థాయిలో సర్వే చేస్తూ లబ్ధిదారులు రేషన్‌కార్డులో ఉన్న చిరునామాలో ఉంటున్నారా అందులో ఎవరైనా మృతి చెందారా? వలస వెళ్లారా? అంటూ ఆరా తీస్తున్నారు. మరి కొందరికి రెండు చోట్ల పేర్లు ఉండటంతో అలాంటి వారి పేర్లు ఒకచోట తొలగిస్తున్నారు. వాటిని పరిగణనలోకి తీసుకుని మూడు మాసాలకు సరిపడా కోటాను విడుదల చేస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అనేక పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. అదే సమయంలో ఇప్పటికే ఉన్న లబ్ధిదారుల్లో అనేక మంది అనర్హులున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మే నెల మొదటివారం నాటికి 90.71 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో లబ్ధిదారుల సంఖ్య 2.93 కోట్లుగా ఉంది. వీరి కోసం ప్రతి నెలా 1.90 లక్షల టన్నుల సన్న బియ్యాన్ని ప్రభుత్వం డీలర్లకు పంపిస్తోంది. ఉచితంగా సన్నబియ్యం పంపిణీ మొదలయ్యాక వాటిని తీసుకోవడానికి ప్రజలు బారులు తీరుతున్నా, లక్ష 60 వేల మంది మాత్రం ముందుకు రావడం లేదు. దీంతో పౌర సరఫరాల శాఖ వారి జాబితా తీసి ఆయా మండలాల్లో తహసీల్దార్లతో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ చేయిస్తోంది. లబ్ధిదారులు చిరునామాలో ఉంటున్నారా? లేదా మరణించారా? అనే వివరాలను తెలుసుకుంటున్నారు. మరోవైపు వందేళ్ల వయసు పైబడి చనిపోయిన వారు రేషన్ లబ్ధిదారుల జాబితాలో భారీ సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. మరికొందరి పేర్లు రెండేసి కార్డుల్లో ఉన్నట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో తేలిన వివరాలను పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యాలయానికి అధికారులు పంపిస్తున్నారు.

రేషన్‌కార్డుల విచారణలో భాగంగా సూర్యాపేట జిల్లా మొదటి స్థానంలో ఉంది. కామారెడ్డిలో 83.33 శాతం, సిరిసిల్లలో 68.06 శాతం, కరీంనగర్లో 63.49 శాతం పూర్తయ్యింది. 12 జిల్లాల్లో మాత్రం ఇంకా ఈ ప్రక్రియ మొదలే కాలేదు. వరంగల్, హనుమకొండ, ఆదిలాబాద్, భూపాలపల్లి, గద్వాల, మహబూబాబాద్, నల్గొండ, నిర్మల్, పెద్దపల్లి, సంగారెడ్డి, వికారాబాద్, వనపర్తి ఈ జాబితాలో ఉన్నాయి. అలాగే ఇప్పటివరకు కామారెడ్డిలో 726, సిద్దిపేట 519, ఖమ్మం 371, సిరిసిల్లలో 360, కరీంనగర్ 330, యాదాద్రి 176, మెదక్లో 106 రేషన్ కార్డులు అనర్హమైనవిగా తేలాయి. రాష్ట్రవ్యాప్తంగా విచారణ పూర్తయిన తర్వాత అనర్హుల కార్డులను తొలగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. క్షేత్రస్థాయి పరిశీలనలో రేషన్ కార్డుల్లో అనర్హులు భారీగానే ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటివరకు 11.13 శాతం కార్డులపై విచారణను పూర్తి చేశారు.

# దాడులకు తెగబడితే పూర్తి స్థాయిలో సైనిక చర్య తప్పదు



వాషింగ్టన్ డిసి: ఇజ్రాయిల్ ముమ్మరదాడులతో కుదేలైపోతున్న ఇరాన్ కు అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ అల్టిమేటం జారీ చేశారు. అమెరికా ఆస్తులకు ఎలాంటినష్టం వాటిల్లినా సహించబోమని, యుఎస్ ఆస్తులపై ప్రతీకారం తీర్చుకోవద్దని హెచ్చరించారు. ఇరాన్ అమెరికా పై ఏరూపంలో దాడి చేసినా అమెరికా సాయుధ దళాల పూర్తి స్థాయిలో ఇరాన్ పై ముందెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో విరుచుకు పడడం ఖాయం అని హెచ్చరించారు. ఇజ్రాయెల్ శనివారం టెహ్రాన్ లోని ఇరాన్ రక్షణ మంత్రిత్వశాఖ హెడ్ క్వార్టర్స్ లక్ష్యంగా దాడులు చేసింది. ఇరాన్ లోని బుషెహర్ ప్రావిన్స్ లోని పర్షియన్ గల్ఫ్ సమీపంలో సహజవాయువు క్షేత్రాలు, ప్రాసెసింగ్ యూనిట్ పై దాడి చేసిన నేపథ్యంలో అమెరికా ప్రెసిడెంట్ ఈ హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ పై ఇజ్రాయెల్ దాడులలో అమెరికా పాత్ర ఏమీలేదని ట్రంప్ పేర్కొన్నారు. ఆదివారం వాషింగ్టన్ డిసిలో జరగవలసిన ఆరో దఫా అణు చర్చలను ఇరానం రద్దు చేసుకుంది. ఈ నేపథ్యంలో తాను ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య సులభంగా ఓ ఒప్పందం కుదిరేటట్లు చూసి ఈ వివాదాన్ని ముగిస్తానని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ట్రూత్ లో పేర్కొన్నారు.

ఇరాన్, ఖతార్ సంయుక్తంగా నిర్వహించే, ప్రపంచంలోని అతిపెద్ద సహజవాయువు రిఫైనరీపై ఇజ్రాయెల్ దాడిని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరఖ్చి ఖండించారు. దీనివల్ల అమెరికాతో ఇరాన్ అణుచర్చలు పక్కదారి పట్టాయని, ప్రస్తుత యద్ధంలో ఇజ్రాయెల్ ను తీవ్రంగా ప్రతిఘటించడమే తమ తక్షణ కర్తవ్యం అని ఆయన అన్నారు. ఇరాన్ అణుకేంద్రాలు, శాస్త్రవేత్తలు, ఉన్నత సైనికాధికారులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సాగిస్తున్న ఆపరేషన్ రైజింగ్ లయన్ కు దీటుగా, ఇరాన్ ఆపరేషన్ ట్రూ ప్రామిస్ -3 ని ప్రారంభించింది. ఇజ్రాయెల్ పై ఇరాన్ దాడులు శనివారం రాత్రినుంచి ప్రారంభమై తెల్లవారు జాము వరకూ ఉధృతంగా కొనసాగాయి. ఇజ్రాయెల్ నగరాలు తామ్రా, బాట్ యామ్, రెహొవ్వాట్ లపై ఇరాన్ చేసిన దాడులలో పదిమంది మరణించగా, 200 మంది పౌరులు గాయపడ్డారు. తామ్రాలో నలుగురు, బాట్ యామ్ లో ఆరుగురు చనిపోయారు. దీంతో ఇజ్రాయెల్ ప్రెసిడెంట్ ఐజాక్ హెర్జోగ్ మూడు నగరాల మేయర్లతో మాట్లాడి. ఇక ముందు ఇరాన్ దాడులలో ప్రతి పౌరుడిని రక్షించేందుకు భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాగా, ఉత్తర ఇజ్రాయెల్ లోని ఓ ఇంటి వద్ద జరిగిన దాడిలో ముగ్గురు మహిళలు చనిపోయారు. మరో పదిమంది గాయపడ్డారు. అదే సమయంలో టెహ్రాన్ లోని ఓ నివాస భవనంపై ఇజ్రాయెల్ క్షిపణులతో విరుచుకుపడడంతో 60 మందికి పైగా మరణించారు. వారిలో 29 మంది పిల్లలేఉన్నారని ఇరాన్ అధికారులు తెలిపారు.

## బీఆర్ఎస్ నేతలపై పెట్టే కేసుల ఎఫ్ఐఆర్‌లు.. గాంధీ భవన్‌లో రెడీ అవుతున్నాయి.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులపై పెడుతున్న కేసులన్నీ తప్పుడు కేసులే అని ఒక మాజీ పోలీసు అధికారిగా చెబుతున్నానని స్పష్టం చేశారు. కొణతం దిలీప్‌పై ఆదిలాబాద్ జిల్లాలో అక్మ కేసులు పెట్టారని.. ఆయన్ను నిర్మల్ పోలీసులు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. నిర్మల్ కోర్టు మెజిస్ట్రేట్ దిలీప్‌కు బెయిల్ ఇస్తే వెంటనే కడెం పోలీసులు వచ్చారని పేర్కొన్నారు. ఇదెక్కడి ఆటవిక న్యాయమని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో సీక్రెట్ ఎఫ్ఐఆర్‌లు అవుతున్నాయని మండిపడ్డారు. వాట్సాప్‌లో స్టేటస్‌లు పెట్టినా కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్త్ సిటీ పేరుతో రేవంత్ రెడ్డి ఫోర్ బ్రదర్స్ సిటీ అంటున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రూ.200 కోట్లతో అందాల పోటీలు పెట్టి తెలంగాణకు తలవంపులు తీసుకొచ్చారని మండిపడ్డారు. ఇంగ్లండ్‌కు చెందిన మ్యాగీ మిల్లా అనే మిస్ వరల్డ్ కంటెస్టెంట్ తనకు అవమానం జరిగిందని పోటీ నుంచి తప్పుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ నేతలు అసభ్యంగా ప్రవర్తించడంతో మ్యాగీ మిల్లా అందాల పోటీ నుంచి తప్పుకున్నారని పేర్కొన్నారు. స్ ఇంగ్లండ్ మాగీ మిల్లాకు తెలంగాణ ప్రజల తరపున కేటీఆర్ క్షమాపణ చెప్పారని గుర్తుచేశారు. కేటీఆర్ అమెరికా వెళ్లి తెలంగాణ గురించి మాట్లాతున్నందుకు, చెన్నై వెళ్లి దక్షిణ భారత దేశానికి జరుగుతున్న అన్యాయంపై మాట్లాడుతున్నందుకు కేసులు పెడుతున్నారా అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కార్ రేస్ పై అసెంబ్లీలో చర్చ ఎందుకు పెట్టలేదని రేవంత్ రెడ్డిని నిలదీశారు. కేటీఆర్ లై డిటెక్టర్ టెస్ట్ కు సిద్ధమని అంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో అసలు నిందితుడు రేవంత్ రెడ్డి అని కేసు పెట్టాను %ౌ%.కానీ నాకు తెలియకుండానే పోలీసులు కేసును క్లోజ్ చేశారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సీఎం కాబట్టి కేసు పెట్టలేదని పోలీసులు అంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం, ఇంకొకరికి ఇంకో న్యాయం చట్టంలో ఉందా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సోదరుల దౌర్జన్యంతో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నారని.. అతనిపై చర్యలేవని నిలదీశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే లై డిక్టేటర్ టెస్ట్ కు, బహిరంగ విచారణకు రావాలని సవాలు విసిరారు. కేటీఆర్‌కు ఇచ్చిన నోటీసులను వెంటనే విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో కేటీఆర్‌పై పెట్టిన కేసులపై న్యాయస్థానాలను తప్పకుండా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.

**– ఫార్ములా ఈ రేసు తుఫేల్ కేసు.. నా 26 ఏండ్ల సర్వీసులో ఇంత చెత్త కేసు చూడలేదు: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

ప్రజల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి అక్రమ కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ప్రశ్నిస్తున్న గొంతులు నొక్కడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతున్నాయని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకారేచ్ఛతో రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నాడు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీరుపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు.

దొంగ చేతికి ఇంటి తాళాలు ఇస్తే ఎంత నష్టం జరుగుతుందో .. ఇప్పుడు రాష్ట్రాన్ని రేవంత్ చేతిలో పెట్టడం వల్ల అంతే నష్టం జరిగిందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. 89 కేసులు ఉన్న, ఓటుకు నోటు కేసులో ఉన్న రేవంత్ రెడ్డి సీఎం అయితే రాష్ట్రానికి నష్టం జరగక ఏమవుతుందని వ్యాఖ్యానించారు. ఏదైనా ఉద్యోగం ఇచ్చే ముందు ఆ అభ్యర్థి గుణగణాలు చూస్తారు .. పాత చరిత్ర పరిశీలిస్తారు

.. కానీ రేవంత్ చరిత్ర అంతా తెలిసిందే అయినప్పటికీ ఆయన చేతిలో హోం శాఖ ఉందని తెలిపారు. సెక్రటేరియట్‌లో లంకెబిందెలు ఉన్నాయని వచ్చానని రేవంత్ రెడ్డి అన్నారని గుర్తుచేశారు.

రాష్ట్రంలో ఎక్కడ సమస్య ఉన్నా కేటీఆర్ పోరాటం చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇప్పటి వరకు కేటీఆర్‌పై 14 కేసులు పెట్టారని.. ఏసీబీ కార్యాలయం నుంచి తెలంగాణ భవన్ కు నడుచుకుంటూ వస్తే కూడా కేసు పెట్టారని గుర్తుచేశారు. కేటీఆర్ శ్వాస తీసుకుంటే కూడా కేసులు పెడుతున్నారని.. కేటీఆర్ పై పెట్టిన కేసుల్లో నాలుగు కేసులను హైకోర్టు కొట్టివేసిందని తెలిపారు. ఒకే అంశం మీద కేటీఆర్ పై రెండు ఎఫ్ఐఆర్‌లు పెట్టారని.. ఇలా ఎక్కడైనా జరుగుతుందా అని ప్రశ్నించారు. ఇలా ఏ రూల్‌బుక్‌లో ఉందని నిలదీశారు. చాలామంది పోలీసు అధికారులు చట్ట ప్రకారం నడుచుకోవడం లేదని, కేటీఆర్‌పై ప్రతీకారంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేసులు పెడుతోందని విమర్శించారు. కేటీఆర్‌పై పెట్టిన ఫార్ములా ఈ కార్ రేసు కేసు తుపేల్ కేసు అని అన్నారు. తన 26 ఏండ్ల పోలీసు సర్వీసులో ఇలాంటి చెత్త కేసు ఎప్పుడూ చూడలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి ఒక వ్యక్తికి లంచం ఇస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారని.. అలా కేటీఆర్ ఎవరికీ డబ్బులు ఇస్తూ దొరకలేదని చెప్పారు. ఫార్ములా ఈ రేసులో ఎలాంటి అవినీతి జరగలేదని తెలిపారు. ప్రపంచ నగరాలతో పోటీ పడేవిధంగా హైదరాబాద్‌కు కేటీఆర్ ఫార్ములా ఈ రేసు తీసుకొచ్చారని తెలిపారు. హైదరాబాద్ నగరానికి పెట్టుబడుల కోసమే ఫార్ములా ఈ కార్ రేసు నిర్వహణ జరిగిందని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని పెంచేందుకు మొబిలిటీ వ్యాలీ తెచ్చారని అన్నారు. హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసు ట్రాక్ లేకున్నా 9వ ఫార్ములా ఈ కార్ రేసు 2023 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో జరిగిందని తెలిపారు. దీనివల్ల హైదరాబాద్ నగరానికి రూ.760 కోట్ల పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేస్ ప్రతినిధులు రేవంత్ రెడ్డి వద్దకు వచ్చారని.. కానీ ఏం జరిగిందో రేవంత్ రెడ్డి పదో ఎడిషన్ ఫార్ములా ఈ రేసును నిర్వహించలేదని చెప్పారు. కర్ణాటకలో ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ తొక్కిసలాటలో సీపీ, 9 మంది పోలీసులను సస్పెండ్ చేశారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పోలీసులు ర్యాలీ వద్దని చెప్పినప్పటికీ అక్కడ ర్యాలీ తీశారని.. చివరకు వారినే బలి పశువులను చేశారని మండిపడ్డారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లుగా కేటీఆర్ అధికారులపై నెపం నెట్టలేదని అన్నారు. తానే ఆదేశాలు ఇచ్చినట్లుగా ధైర్యంగా చెప్పారని తెలిపారు. ఇలాంటి నేతను ఎక్కడా చూడలేదని చెప్పారు. తప్పు చేయలేదు కాబట్టే ధైర్యంగా కేటీఆర్ నిజాలు చెప్పారని స్పష్టం చేశారు. హెచ్ఎండీఏ అకౌంట్ నుంచి ఫార్ములా ఈ రేసు సంస్థ ఖాతాకు డబ్బు పంపించారని, ఇది పూర్తి చట్టబద్ధంగా జరిగిందని తెలిపారు. ఇండియా ఓవర్సీస్ బ్యాంకు ఆర్బీఐ నిబంధనల ప్రకారమే నడుచుకుందని తెలిపారు. ఫార్ములా ఈ కార్ రేసు కంటిన్యూ అయ్యి ఉంటే మొబలిటీ సంస్థలు తెలంగాణకు వచ్చేవని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ రేసుతో కేటీఆర్ అకౌంట్‌లోకి ఒక్క పైసా ప్రభుత్వ సొమ్ము రాలేదని తెలిపారు. ఫార్ములా ఈ రేసు నుంచి డబ్బులు కేటీఆర్ అకౌంట్‌లోకి రాలేదని.. నిజాయితీగా హెచ్ఎండీఏ నుంచి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయమన్నానని కేటీఆర్ చెప్పారని తెలిపారు.

## ఆనవాళ్లు వాళ్ల వాళ్లకు

**విజయ్ రూపానీ భౌతిక కాయం అప్పగింత**

**32 మృతదేహాల అవశేషాలకు డిఎన్ఎ పూర్తి**

**వారి వారి బంధువులకు అందించే ఏర్పాట్లు**

**మృతులు ఎవరెవరు తేల్చడం సంక్లిష్టం**



అహ్మదాబాద్ : గుజరాత్ రెండుసార్ల ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మృతదేహాన్ని గుర్తించారు. దీనితో ఈ నెల 12 నాటి బోయింగ్ విమాన ప్రమాదంలో ఆయన కూడా మృతులలో ఉన్న విషయం సశాస్త్రీయంగా నిర్ధారణ అయింది. ఈ దుర్ఘటనలో మొత్తం 241 మంది ప్రయాణికులు మృతి చెందారు. చాలా మంది శరీరాలు గుర్తు పట్టడానికి వీల్లేని స్థితిలో ఉన్నాయి. వీరి గుర్తింపు కోసం శాస్త్రీయ విధానం డిఎన్ఎ పరీక్షలు చేపట్టారు. ఇప్పటికీ 32 మంది విధి వంచితుల భౌతికకాయాలను డిఎన్ఎ పరీక్షల ద్వారా గుర్తించినట్లు అధికారులు ఆదివారం తెలిపారు. గుర్తించిన వాటిలో 14 శవాలను వారి వారి బంధువులకు అప్పగించారు. ఇప్పుడు విజయ్‌రూపానీ భౌతిక కాయాన్ని వారి సమీప బంధువులు తీసుకువెళ్లారు. విమాన ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య 241 మంది . కాగా ఇతరులు 29 మంది వరకూ చనిపోయారు. ఈ విధంగా మొత్తం 270 మంది చనిపోయిన ఈ ఘటన భారతదేశంలో జరిగిన అత్యంత పెను విమాన ప్రమాదాలలో ఒక్కటిగా నిలిచింది. రూపానీ మృతదేహాన్ని మధ్యాహ్నం 11 గంటల తరువాత గుర్తించారు. పుట్టెడు శోకంతో రూపానీ బంధువులు ఆయన అవశేషాలను తీసుకువెళ్లి , అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. ఆయన భౌతిక కాయాన్నిగుర్తించినట్లు, రాజ్‌కోట్‌లో తుది కర్మకాండ జరిగేందుకు ప్రభుత్వం తరపున కూడా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఆరోగ్య మంత్రి రిషికేష్ పటేల్ విలేకరులకు తెలిపారు. విమాన ప్రమాద బాధితులలో చాలా మంది గుజరాత్, మణిపూర్ ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారు. తమ వారి శవాలను అయినా తీసుకువెళ్లాలని చాలా కుటుంబాలు అహ్మదాబాద్‌కు వచ్చాయి. అయితే వరుస క్రమంలో అత్యంత క్లిష్టమైన డిఎన్ఎ పరీక్షలు జరగాల్సి ఉంది. దీనితో తమ వారి కడచూపు తరుదాతి అంతిమయాత్రల కోసం బాధిత కుటుంబాల వారు పడిగాపులు పడాల్సి వస్తోంది.

# పంచాయతీలను నడపలేం.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇదే దుస్థితి

**- గ్రామ పంచాయతీల నిర్వహణపై చేతులెత్తేస్తున్న కార్యదర్శులు**

**- ట్రాక్టర్లకు తాళాలు వేసి మండల పంచాయతీ అధికారులకు అప్పగింత**

**- కదిలిస్తే కథలు కథలుగా కష్టాలు ఏ కరువు**

**- సర్కారు తీరుతో విసుగుపోయామంటూ ఆవేదన**



**సత్యమేవ జయతే - ఆదిలాబాద్** ఆదిలాబాద్ : "గ్రామ పంచాయతీల నిర్వహణ మాపై పడింది. ఆర్థిక భారాన్ని మోయడం మాతోకాదు. లక్షల రూపాయలు అప్పులు తెచ్చి పంచాయతీలను నడిపిస్తున్నం. తెచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక మనోవేదన అనుభవిస్తున్నం. పారిశుధ్య ట్రాక్టర్ల డీజిల్‌తోపాటు ఇతర ఖర్చులకు అప్పులు తీసుకురావాల్సి వస్తున్నది. ఇప్పుడు అప్పు ఎవ్వరూ ఇవ్వడం లేదు." ఇది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా ఏ పంచాయతీ కార్యదర్శిని కదిలించినా వినిపిస్తున్న మాటలు. పంచాయతీల నిర్వహణ మాతో కాదంటూ కార్యదర్శులు చేతులెత్తేస్తున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లను నడపలేమని తాళాలు తీసుకొచ్చి మండల పంచాయతీ అధికారులకు అప్పగిస్తున్నారు. మొన్నటికి మొన్న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోను కలిసి ట్రాక్టర్ల తాళాలు ఇచ్చారు. మరుసటి రోజే మంచిర్యాల జిల్లా చెన్నూర్ రూరల్ మండలంలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలు తెచ్చి ఎంపీవోకు అప్పగించారు. నిర్మల్ జిల్లాలో కూడా ట్రాక్టర్ల తాళాలను ఎంపీడీవోలకు అప్పగించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్యదర్శులు గుర్రుగా ఉన్నారు. అసహనం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఎవరిని కదిలించినా కష్టాల చిట్టాను కథలు కథలుగా చెప్తున్నారు.

**రేవంత్ సర్కారు వచ్చాక నిధుల్లేవ్..**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో పల్లెలు అభివృద్ధిపథంలో దూసుకుపోయాయి. కేసీఆర్ సర్కారు తీసుకొచ్చిన పల్లె ప్రగతి కార్యక్రమంతో తెలంగాణ గ్రామాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. పాతగోడలు, పాడుబడ్డ భవనాలు, అధ్వానపు రోడ్లతో అవస్థల్లో ఉన్న గ్రామాల దిశాదశ ఒక్కసారిగా మారింది. కేంద్ర ప్రభుత్వం ప్రతి నెల 15వ ఆర్థిక సంఘం నిధులు ఎన్ని ఇస్తే, దానికి సమానంగా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చింది. ఒక్కో వ్యక్తికి కేంద్ర ప్రభుత్వం ప్రతి నెల రూ.160 ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ.160 చొప్పున.. అంటే ఒక్కో వ్యక్తి పేరిట నెలకు రూ.320 ఎంత మంది జనాభా ఉంటే అంత మొత్తం విడుదల చేశారు. కేసీఆర్ సర్కారు ప్రతి నెల పంచాయతీలకు రూ.275 కోట్లు, ఏడాదికి రూ.3,330 కోట్లు విడుదల చేసింది. దీంతో గ్రామాలకు నిధుల వరద పారింది.పల్లె ప్రకృతి వనాలు, పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణకు గ్రామానికి ట్రాక్టర్, చెత్త సెగ్రిగేషన్ షెడ్లు, శ్మశాన వాటికలు, హరితహారం కింద మొక్కల పెంపకం ఇలా గ్రామాలు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. 2024లో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చాక ఒక్క పైసా కూడా రాలేదు. పంచాయతీల్లో పాలకవర్గాల సమయం ముగిసిపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. అటు కేంద్రం నిధులు రాక, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వక గ్రామాల్లో అభివృద్ధి స్తంభించింది. గతంలో కేసీఆర్ సర్కారు చేసిన పనులను కూడా కొనసాగించే పరిస్థితి లేదు. పాలకవర్గాలు లేని సమయంలో ఆలాన పాలన చూడాల్సిన రాష్ట్ర సర్కారు చేతులెత్తేసింది. దీంతో గ్రామాలు సమస్యల సుడిగుండంలో చిక్కుకుపోతున్నాయి. పల్లె ప్రకృతి వనాలు, చెత్త సేకరణ ట్రాక్టర్లు, సెగ్రిగేషన్ షెడ్లు, శ్మశాన వాటికల నిర్వహణ కష్టంగా మారింది.

- పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి..

నిధులు లేక సుస్తి పట్టిన గ్రామాల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులపైనే వదిలేసింది. 'మీరు గతంలో బాగా పని చేశారు. కాంగ్రెస్ వచ్చాకే పని చేయడం లేదు. మీరు ఏం చేస్తారో తెలియదు. పల్లెల్లో పనులు ఆగొద్దు. పనులు చేసి బిల్లులు పెట్టుకోండి. డబ్బులు వచ్చినప్పుడు తీసుకోవచ్చు..' అని కార్యదర్శులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. దీంతో చాలా రోజులుగా పంచాయతీల నిర్వహణ కోసం కార్యదర్శులు అప్పులు తెచ్చి నడిపిస్తున్నారు. పంచాయతీ ట్రాక్టర్లకు ఉద్దెరకు డీజిల్ పోయిస్తూ.. అప్పులు తెచ్చి పనులు చేస్తూ నెట్టుకొస్తున్నారు. గతంలో గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్రాల నుంచి వచ్చే నిధుల్లో 20 శాతం శానిటేషన్‌కు, 5 శాతం గ్రీన్ మేనేజ్‌మెంట్‌కు, 2 శాతం నిధులు ఇతర ఖర్చులకు వాడుకునేవారు. ఇప్పుడు వీటికి ప్రత్యేక నిధులు రావడం లేదు. పారిశుధ్య పనులు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్న సర్కారు.. ఫండ్స్ మాత్రం ఇవ్వడం లేదని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటి, వాటి నిర్వహణకు వచ్చే ఫండ్స్‌తో ట్రాక్టర్లు నడిపించాలని ఉన్నతాధికారులు చెప్తున్నారట. గత సర్కారులో రోజూ ట్రాక్టర్లు తీశారని, ఇప్పుడు వారానికి ఒకసారైనా తీయాలంటూ ఒత్తిడి తెస్తున్నారని కార్యదర్శులు వాపోతున్నారు. వచ్చిన జీతం పంచాయతీలో పెట్టుబడులు పెట్టడానికే పోతుందంటున్నారు. స్ట్రీట్‌లైట్లు మార్చడానికి మా జేబుల్లో నుంచే ఖర్చు పెడుతున్నామంటున్నారు. వేసవి తీవ్రత పెరిగిన నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎక్కువయ్యాయి. అంతకుముందు గ్రామాల్లో ఉన్న మల్టీ పర్పస్ వర్కర్లను కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ఉద్యోగులుగా చూపిస్తూ.. కేంద్రం నుంచి వచ్చే జీతాలనే మల్టీ పర్పస్ వర్కర్లకు ఇస్తున్నారు. దీంతో మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సమస్యలపై పంచాయతీ కార్యదర్శులనే బాధ్యులను చేస్తున్నారు.ఎక్కడ పైప్‌లైన్ లీకేజీ జరిగినా, ఎక్కడ బోర్ పనిచేయకపోయిన ఆ పనులు మాకే చెప్తున్నారంటూ వాపోతున్నారు. బోర్లు బాగు చేయించడానికి చందాలు సేకరించాల్సిన దుస్థితి నేడు పల్లెలో ఉందంటున్నారు. నిధులు లేకుండా ట్రాక్టర్లు నడపమంటే, డబ్బులు లేకుండా పల్లె ప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్లు నడపమంటే ఎక్కడికి పోవాలో అర్థం కావడం లేదంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

**- తిరుగబడుతున్న కార్యదర్శులు**

18 నెలలుగా నిధులు లేకుండా గ్రామ పంచాయతీల ఆలనాపాలనా చూసుకుంటూ వచ్చిన పంచాయతీ కార్యదర్శులు ఇక మాతో కాదంటూ చేతులెత్తేస్తున్నారు. ఆర్థిక భారాన్ని మోయలేమని, లక్షల్లో అప్పులు తెచ్చి పంచాయతీలను నడపలేం అంటూ తిరగబడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సిద్ధిపేట, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్లు తాళాలు వేసి మండలాధికారులకు అప్పగించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కూడా పలు మండలాల్లో కార్యదర్శులు ఇలాగే ట్రాక్టర్ల తాళాలు ఎంపీడీవోలకు, ఎంపీవోలకు సరెండర్ చేశారు. గ్రామాల్లో ఆర్థిక పరమైన పనులు ఇకపై చేయబోమని, తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు.

- పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లు ఇవి..
- గ్రామ పంచాయతీలకు సంబంధించిన పెండింగ్ చెక్కులను వెంటనే క్లీయర్ చేయాలి.
- పంచాయతీల నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ డీజిల్ ఖర్చులు, తాగునీటి నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, ఇతర ఖర్చులకు నిధులు ఇవ్వాలి.
- రాష్ట్రంలో పని చేస్తున్న ఓపీఎస్ పంచాయతీ కార్యదర్శులకు జేపీఎస్‌లుగా కన్వర్ట్ చేయాలి.
- జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగేండ్ల విధి నిర్వహణ కాలాన్ని సర్వీస్‌గా పరిగణించాలి.
- గ్రామ పంచాయతీ సాధారణ నిధులను(జనరల్ ఫండ్) ట్రెజరీ అనుసంధానం నుంచి తొలగించాలి.

## బాసరలో విషాదం.. గోదావరి స్నానానికి వెళ్లి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి



**సత్యమేవ జయతే - నిర్మల్** నిర్మల్ : నిర్మల్ జిల్లా బాసరలో తీవ్ర విషాదం నెలకొంది. గోదావరిలో స్నానానికి వెళ్లి ఐదుగురు మృత్యువాత పడ్డారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం.వివరాల్లోకి వెళ్తే.. వీకెండ్ కావడంతో హైదరాబాద్‌లోని చింతల్‌కు చెందిన ఓ కుటుంబం గోదావరిలో పుణ్యస్నానాలకు బాసరకు వచ్చింది. దాదాపు18 మంది కుటుంబసభ్యులు బాసరకు వెళ్లారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం గోదావరిలో తేలిన ఇసుక మెటల వద్దకు చేరుకు స్నానాలు చేస్తుండగా ఐదుగురు యువకులు గోదావరి నదిలో మునిగి గల్లంతయ్యారు. ఇది గమనించి కుటుంబసభ్యులు, స్థానికులు సమాచారం అందించడంతో సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహాలను వెలికితీశారు.అనంతరం మృతదేహాలను భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా, మృతులను రాకేశ్, వినోద్, మదన్, రుతిక్‌గా గుర్తించారు.

## టైగర్ కన్జర్వేషన్ రిజర్వు జీవోను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి : ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



**స్పత్యమేవ జయతే - కాగజ్ నగర్** కాగజ్ నగర్ : కుమురంభీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వు జీవో ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి సిర్పూర్ శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎటువంటి సంప్రదింపులు లేకుండా ఏక పక్షంగా, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.49 ను తీసుకువచ్చిందని ఆరోపించారు.

జీవో వల్ల జిల్లాలోని రైతులకు, గిరిజనులకు, గిరిజనేతరులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని దాదాపు 4 లక్షల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటించడంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి, ప్రజలు తిరగలేని పరిస్థితి దాపురిస్తుందని తెలిపారు. ఇప్పటికే పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రోడ్లకు కనీసం మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇంకా కన్జర్వేషన్ రిజర్వు పేరిట అటవీ అనుమతులు వచ్చే పరిస్థితి ఉండదని విమర్శించారు.

గ్రామాల్లో సీసీ రోడ్లు వేయలేని పరిస్థితి వచ్చిందని, తాగునీటికి బోరింగ్లు వేయనీయకుండా అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఇక టైగర్ కన్జర్వేషన్ రిజర్వు పేరిట అటవీ అధికారులు పెట్రేగి పోయి ప్రజల మాన ప్రాణాలతో చెలగాటం ఆడటం జరుగుతుందని ఆరోపించారు. జీవో నంబర్ 49పై ఆదివాసీ సంఘాలు ఆందోళన చేస్తుంటే, కనీసం మాట మాత్రం కూడా గిరిజన ఇన్‌చార్జి మంత్రి సీతక్క మాట మాత్రం స్పందించక పోవడం అన్యాయమన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయాల ఎదుట జీవో నం.49 ప్రతులను దహనం చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు శివ, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, మాజీ ఎంపీటీసీ గణపతి, తిరుపతి, గజ్జల లక్ష్మణ్, తిరుపతి గౌడ్, మహేష్, చిలుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెత్త కుప్ప ఎత్తమని మున్సిపల్ జవాన్ పై కార్ వాష్ యజమాని దాడి



సత్యమేవ జయతే - వేములవాడ వేములవాడ : చెత్త కుప్ప ఎత్తమని మాటకు మాట పెరిగి మున్సిపల్ జవాన్ పై దాడి చేసిన సంఘటన ఆదివారం వేముల వారి పట్టణంలో చోటుచేసుకుంది. కోరుట్ల బస్టాండ్ నుండి మల్లారం వెళ్లే రహదారిలో మున్సిపల్ సిబ్బంది రోడ్డుపై చెత్త కుప్పలను వాహనంలోకి ఎత్తుతున్నారు. ఇదే రహదారిలోని కార్ వాష్ దుకాణం ముందు ఉన్న చెత్త కుప్పలను ఎత్తాలని యజమాని మున్సిపల్ కార్మికులకు సూచించాడు. వరుస క్రమంలో అదే పని చేసుకుంటూ వస్తున్నామని తర్వాత మీది కూడా ఎత్తుతామని సమాధానం చెప్పారు.ముందుగా ఇదే ఎత్తాలని లేదంటే రోడ్డు మీద పడేస్తానని కారు వాష్ యజమాని కార్మికులను దుర్భాషలాడారని వాపోయారు. అక్కడికి చేరుకున్న మున్సిపల్ జవాన్ మహేందర్ పై కూడా అదే వాగువాదంతో దాడి చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్రమ పద్ధతిలో తాము చెత్తను తొలగిస్తున్నామని చెప్పిన వినకుండా దుర్భాషలాడుతూ దాడికి దిగాడని జవాన్ మహేందర్ వాపోయారు. కార్మికులను దుర్భాషలాడమే కాకుండా దాడి చేసిన సదరు యజమానిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు.

# సీడ్ మిల్లుల్లో 'బోనస్' దోపిడీ.. ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యాపారులకు వరం

**నిర్లక్ష్యంతో వ్యాపారులకు వరం**

**- బోనస్ ధరతో కలిపి విత్తనాల విక్రయం**

**- రైతుల దాన్యానికి మాత్రం మొండి చేయి.**

**- కలెక్టర్ చొరవ చూపాలని అన్నదాతల వేడుకోలు**




**సత్యమేవ జయతే - హుజురాబాద్** హుజురాబాద్ : ప్రభుత్వం నిర్లక్ష్యం సీడ్ మిల్లు వ్యాపారులకు వరంగా మారిందని చెప్పవచ్చు. వరి ధాన్యం బోనస్ విషయం సీడ్ మిల్లు వ్యాపారులకు రెట్టింపు లాభాలను తెచ్చి పెడుతోంది. ప్రభుత్వం తగు చర్యలు తీసుకోకపోతే అన్నదాతలకు సీడ్ మిల్లు వ్యాపారులు మొండిచేయి చూపి కోట్లరూపాయలు వెనుకేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బోనస్ బూచి చూపి మోకాలికి బోడి గుండుకు ముడిపెట్టే చందంగా సీడ్ వ్యాపారులు వ్యవరిస్తూ దోచుకునే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. బోనస్ ధరతో కలిపి విత్తనాల విక్రయిస్తూ రైతులకు మాత్రం ఎగ్గొంటేందుకు పన్నాగాలు రూపొందిస్తున్నారు.

- బోనస్ ధరతో కలిపి విత్తనాల విక్రయం

హుజూరాబాద్ ప్రాంతం సీడ్ మిల్లుకు పెట్టింది పేరు. ఇక్కడ పండిన వరి ధాన్యం విత్తనాలు ఎంతో మేలుగా ఉంటాయి. యాసంగిలో సాగు చేసిన వరిపంటలో సగానికిపైగా సీడ్ మిల్లు వ్యాపారులు విత్తనాల కోసం రైతుల దగ్గర వరి ధాన్యం సేకరిస్తారు. అయితే ప్రభుత్వం యాసంగిలో సాగు చేసిన సన్నాలకు కూడా రూ.500 ప్రకటించింది. దీంతో సీడ్ మిల్లుల వ్యాపారులు కూడా బోనస్ కలిపి ఇస్తామని చెప్పి రైతుల దగ్గరినుంచి ధాన్యాన్ని సేకరించారు. ఈ మేరకు సీడ్ మిల్లు వ్యాపారులు బోనస్ తో కలిపి విత్తనాల ధర నిర్ణయించి విక్రయం చేస్తున్నారు. అయితే ప్రభుత్వం బోనస్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవరిస్తుండడంతో రైతులకు ధర విషయంలో వ్యాపారులు కొరివి పెడుతున్నారు. విత్తనాల విషయంలో బోనస్తో కలిపి ధర నిర్ణయించి క్రయవిక్రయాలు చేస్తూ డబుల్ బోనస్ పొందుతుండగా రైతులకు మాత్రం మొండి చేయిచూపే ప్రయత్నం చేస్తున్నారు.

- పాత ధరతో పోల్చుకుంటే రూ.150 అదనం

ఇక్కడి పండిన వరిధాన్యం విత్తనాలకు క్వాలిటీ పరంగా ఇతర రాష్ట్రాల్లో చాలా డిమాండ్ ఉంది. శుద్ధి చేసిన సన్న దాన్యాన్ని 25కిలోల చొప్పున బ్యాగులో నింపుతారు. అట్టి విత్తనాల సంచికి కొంత లాభం చూసుకొని వ్యాపారులు ధర నిర్ణయించి విక్రయిస్తారు. అయితే ఈ యేడు సీడ్మిల్ యజమానులు 25కిలోల విత్తన సంచికి బోనస్ రూ.1449 ధర నిర్ణయించారు. ఈ మేరకు ఇతర రాష్ట్రాల్లో ఫర్టిలైజర్ అండ్ సీడ్ దుకాణాల వ్యాపారులు కొంచెం అటుఇటుగా ఇదే ధరకు విక్రయిస్తుండగా ఇక్కడి మార్కెట్లో రూ.1050నుంచి రూ.1100 వరకు ఫర్టిలైజర్ అండ్ సీడ్ దుకాణాలల్లో క్రయవిక్రయాలు కొనసాగుతున్నాయి.

ఇదీ పాత ధరతో పోల్చుకుంటే రూ.150 అదనం. సన్నరకం విత్తనాలు 25కిలోల సంచికి గత యాసంగిలో రూ.900నుంచి రూ.950వరకు లభ్యమయ్యాయి. 25కిలోల విత్తన సంచి రూ. 1249 ధర ముద్రించి సీడ్ వ్యాపారులు విక్రయించారు. దీన్ని బట్టి చూస్తే సీడ్ మిల్లు వ్యాపారులు ఏ మేరకు దోచుకుంటున్నారో అర్థమవుతుంది. క్వింటాల్ వరి దాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర రూ.2330 ఉండగా రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్తో కలుపుకుని మొత్తంగా క్వింటాలుకు. రూ.2830 ఇస్తుంది.

- వ్యాపారులది తలో మాట..

ఇక్కడి విత్తనాలకు దేశవ్యాప్తంగా మంచి పేరుంది. రైతుల దగ్గరినుంచి సేకరించిన దాన్యానికి ధర చెల్లించే విషయంలో సీడ్ మిల్లు వ్యాపారులు తలోమాట అంటున్నట్లు తెలిసింది. సీడ్ మిల్లు వ్యాపారులు ఇప్పటివరకు ఒక్కరూపాయికూడా రైతులకు చెల్లించలేదు. అత్యవసరం ఉన్న రైతులకు రేపోమాపో చెల్లించడానికి సిద్ధమవుతుండగా క్వింటల్ కు రూ.2500 అని కొందరు వ్యాపారులు, మద్దతు ధర మాత్రమే రైతులకు కట్టివ్వాలని ఏజంట్లకు వ్యాపారులు చెప్పినట్లు తెలిసింది. మొదట మాట ఇచ్చిన ప్రకారంగా బోనస్ ధరతో రైతులకు చెల్లిస్తే తమకు సంబంధం లేదని వ్యాపారులు ఏజంట్లతో అన్నట్లు తెలిసింది. ఒకరిద్దరి రైతులకు క్వింటాలుకు రూ.2500 ధర చొప్పున డబ్బులు చెల్లించినట్లు రైతులు పేర్కొంటున్నారు. ఇట్టి ధర చెల్లిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరిస్తున్నారు.

- ప్రభుత్వ తాత్సర్యంతో రైతులకు తీరని నష్టం

బోనస్ కలిపి విత్తనాలను వ్యాపారులు విక్రయిస్తుండగా రైతులకు మాత్రం అట్టి ధర చెల్లించడానికి చేతులు రావడంలేదు. ఎందుకంటే సన్నరకం దాన్యానికి బోనస్ చెల్లించడంలో ప్రభుత్వం తాత్సర్యం చేస్తుండటమే కారణమని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బోనస్ త్వరగా ఇవ్వకుంటే రైతులకు తీరని నష్టం జరిగే అవకాశాలుండగా వ్యాపారులకు కోట్లలో డబ్బులు మూటకట్టుకుంటారని రైతులు చెబుతున్నారు. బోనస్ తో కలిపి విత్తనాలను వ్యాపారులు విక్రయిస్తూ తమకు ముందు అనుకున్న ప్రకారంగా ధర ఎందుకు కట్టివ్వరని రైతులు ప్రశ్నిస్తున్నారు. పాత ధరతో పోల్చుకుంటే 25కిలోల సంచికి రూ.150 అదనంగా వస్తుండగా మొత్తంగా క్వింటాల్ కు రూ.600 సీడ్ మిల్లు వ్యాపారులకు లాభం చేకూరుతుంది. తన్నిపడేసినా పడేసి తన్నినా రైతులకే నష్టం తప్ప వ్యాపారులకు పోయేదేమి లేదని ఈ లెక్కలకు బట్టి చూస్తే తెలుస్తుంది

- బోనస్ కలిపి చెల్లించాలని కోరుతున్న రైతన్నలు

రాష్ట్రంలోనే హుజూరాబాద్ ప్రాంతంలో సీడ్ మిల్లులు ఎక్కువగా ఉంటాయి. ఇక్కడి నుంచి దేశంలో నలుమూలల చిత్తనాలు ఎగుమతి అవుతాయి. ముందు అనుకున్న ప్రకారం సీడ్ మిల్లు వ్యాపారులు ప్రభుత్వ మద్దతు ధరకు బోనస్ కలిపి దాన్యానికి డబ్బులు చెల్లించాలని రైతులు పేర్కొంటున్నారు. ఎందుకంటే విత్తనాలను బోనస్ కలిపి విక్రయిస్తూ తమకు మాత్రం ఎందుకు మొండి చేయి చూపితే ఊరకునేది లేదని హెచ్చరిస్తున్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని వ్యాపారుల దగ్గరినుంచి బోనస్తో కలిపి డబ్బులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



సత్యమేవ జయతే - మధిర మధిర : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం పదవి హోదాలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నో సేవలు అందిస్తున్నారన్నారు. మల్లు భట్టి విక్రమార్క ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్, వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విమాన ప్రమాదంలో మరణించిన బాధితులకు శ్రద్ధాంజలి ఘటించిన స్విమ్మర్స్



సత్యమేవ జయతే - మధిర మధిర : విమాన ప్రమాదంలో పలువురు మృతి చెందడం బాధాకరమని మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నరసింహారెడ్డి అన్నారు. నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అహ్మదాబాద్ లోమృతి చెందిన విమాన ప్రమాద బాధితులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యుడు శీలం నరసింహారావు మాట్లాడుతూ.. ఈ ప్రమాదంలో దాదాపుగా 250మంది ప్రయాణికులు, సిబ్బంది, మెడికల్ విద్యార్థులు మృతి చెందటం విచారకరమన్నారు. ప్రమాదానికి గల కారణం శాస్త్ర వేత్తలకు కూడా అంతుపట్టడం లేదన్నారు.

ఈ కార్యక్రమంలో చెరుకూరి కృష్ణారావు, పల్లపోతుల ప్రసాద్,వెలివేల శ్రీధర్,గుర్రాల శ్రీనివాసరెడ్డి, కటకం రాంబాబు,ఆదూరి అబ్రహం,వేముల ఆంజనేయులు ,ఊటుకూరి భాస్కరరావు,కంచి పోగు ఆదం,కళ్యాణ పున్నయ్య,తూములూరి రాజా,ఎల్ అప్పారావు,రంగశెట్టి శ్రీను, బనగండ్లపాటి మూర్తి, బజాజ్ సాంబిరెడ్డి, జంగా శ్రీనివాసరెడ్డి, కొలగాని ప్రసాద్, ఇన్ స్టైల్ రాము, చల్ల సత్యనారాయణ, దాచేపల్లి మురళి, దాచేపల్లి రాము, కస్తాల సతీష్, ఏలూరు దుర్గాప్రసాద్, శీలం శ్రీనివాస్ రెడ్డి, వేమిరెడ్డి రవీందర్ రెడ్డి, ఒట్టే సైదులు, సముద్రాల ఉపేందర్, కొత్తూరు నరసింహారావు, నంబూరు మురళి, నీరుకొండ మురళి, యూనియన్ బ్యాంక్ రామకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విమానం ఎగిరేనా?.. ముందుకు సాగని భూసేకరణ ప్రక్రియ

- అడిగిన పరిహారం ఇవ్వరు.. అభివృద్ధి చేయరు
- మామునూరు ఎయిర్‌పోర్ట్‌పై అయోమయం
- సర్వే పూర్తయినా మొదలు కాని కార్యాచరణ
- ఒక్క అడుగూ ముందుకు పడని వైనం
- ధర నిర్ణయించడంపై అధికారుల సాగతీత
- సమీక్షలతో సరిపెట్టుకుంటున్న మంత్రులు



సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక మలుపుగా భావించే మామునూరు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ ప్రక్రియ ఎంతకీ ముందుకు సాగడం లేదు. ఎయిర్‌పోర్టు అభివృద్ధికి అవసరమైన భూసేకరణ ప్రక్రియలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎడతెగని జాప్యం చేస్తున్నది. వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మంత్రి కొండా సురేఖ ఎన్నిసార్లు సమీక్షలు నిర్వహించినా ఎయిర్‌పోర్టు అభివృద్ధిలో ఎలాంటి మార్పు ఉండడం లేదు. మౌఖిక ఆదేశాలతో సమీక్షలు ముగిసిపోతున్నాయి. వరంగల్ జిల్లాలోని అధికార యంత్రాంగం తీరు ఇలాగే ఉంటున్నది. సమీక్ష తర్వాత రెండు మూడు రోజులు హడావుడి చేసి ఆ తర్వాత పక్కన పెడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం తీరుతో మామునూరు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణపై అయోమయం నెలకొన్నది. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ కోసం వరంగల్ జిల్లా యంత్రాంగం సర్వే చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం నిర్ణయించడంలో జాప్యం జరుగుతున్నది.

మూడు సార్లు రైతులతో సమావేశాలు నిర్వహించినా పరిహారం ధరపై స్పష్టమైన నిర్ణయానికి రావడం లేదు. ఇటీవల జరిగిన సమావేశంలో వ్యవసాయ భూమికి ఎకరాకు రూ.1.20కోట్లు, లే అవుట్ ప్లాట్‌కు చదరపు గజానికి రూ. 4,887 చొప్పున అధికారులు ప్రతిపాదించారు. భూములు కోల్పోతున్న రైతులు ఈ ధరను అంగీకరించలేదు. మరోసారి సమావేశమవుదామని చెప్పి అధికారులు వాయిదా వేశారు. భూసేకరణపై నాలుగు నెలలుగా ఇదే వైఖరి కొనసాగుతున్నది. మామునూరు ఎయిర్‌పోర్టుకు ఇప్పటికే 696 ఎకరాల భూమి ఉండగా, మరో 253 ఎకరాలు అవసరం ఉన్నది. దీంట్లో 220 ఎకరాల వ్యవసాయ భూమి, 33 ఎకరాల ప్లాట్లు ఉన్నాయి.

నక్కలపల్లిలో 47 ఎకరాలు, గాడిపల్లిలో 197 ఎకరాలకు సంబంధించి సర్వే చేసిన అధికారులు నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి మూడు నెలలవుతున్నది. రైతులకు న్యాయం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం తీవ్ర జాప్యం చేస్తుండడంతో భూ సేకరణకు అడ్డంకులు పెరుగుతున్నాయి. ఎయిర్‌పోర్టు పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటి నుంచి ముందుగానే భూములు కొనుగోలు చేసిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇక్కడి భూముల ధరలు పెంచుతున్నారు. అధికారులు తమ ప్రతిపాదనలు ప్రకటించే సమయానికి భూ యజమానులు అంతకుముందు సమావేశంలో కంటే ధరలను పెంచి చెబుతుండడంతో భూ సేకరణలో స్తబ్ధత ఏర్పడుతున్నది.

- బీఆర్ఎస్ హయాంలో అడుగు

హైదరాబాద్ రాష్ట్రాన్ని పాలించిన నిజాం సర్కారు హయాంలో వరంగల్ సుబేదార్ (ప్రాంతీయ కేంద్రం)గా ఉండేది. వరంగల్‌లో అప్పుడు అజంజాహి టెక్స్‌టైల్ మిల్లును ఏర్పాటు చేశారు. మీర్ ఉస్మాన్ అలీఖాన్ హయాంలో మామునూరు ఎయిర్ పోర్టును నిర్మించడంతో హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి వాయుదూత్ పేరుతో 1930 నుంచి విమానాలు నడిచేవి. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1981లో సర్వీసులు నిలిచిపోయాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మామునూరు ఎయిర్‌పోర్టు సేవల పునరుద్ధరణకు అడుగులు పడ్డాయి. ఇందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ ప్రణాళికను 2020లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించింది.

ఈ ప్రతిపాదనలతో 2022లో కేంద్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్ పోర్టును ఉడాన్ పథకంలో చేర్చింది. మామునూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి కోసం 2023లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త బృందం ఏర్పాటు కాగా, రూ. 592 కోట్లతో పునరుద్ధరించాలని పేర్కొన్నది. ఇందుకు అవసరమైన నిర్ణయాలు, నిధులు, భూసేకరణపై కార్యాచరణను ప్రతిపాదించింది. విమాన సర్వీసుల పునరుద్ధరణ కోసం మామునూరు ఎయిర్‌పోర్టులో 2.9 కిలోమీటర్ల పొడవుతో రన్‌వే, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మించాలని సూచించింది. ఇందుకోసం అప్పటికే ఉన్న 696 ఎకరాల భూమికి అదనంగా మరో 253 ఎకరాలు సేకరించాలని నిర్ణయించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం 2024 నవంబర్ 17న రూ. 205 కోట్లు విడుదల చేసింది.

- నాలుగు నెలలుగా..

వరంగల్ నగర సమీపంలోని మామూనూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి, విమాన సర్వీసుల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ఆ దిశగా కార్యాచరణ అమలు కావడంలేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టును నిర్మించే ముందు కేంద్ర ప్రభుత్వంతో, హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ ఒప్పందం చేసుకున్నది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో అప్పటికే ఉన్న విమానాశ్రయాలు, కొత్త వాటి అభివృద్ధికి అనుమతించొద్దని ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 150 కిలో మీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్టు సర్వీసులు ఉండకూడదనే నిబంధనను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో రద్దు చేసింది. మామునూరు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ పనుల్లో అప్పటి నుంచి ఎలాంటి పురోగతి కనిపించడం లేదు.

# ఉచితాలు వద్దు.. వైద్యం, విద్య అందిస్తే ముద్దు : ఏరుకొండ సదానందం



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : ప్రజలకు ఉచితాలు ఇవ్వకుండా విద్య, వైద్యం సక్రమంగా అందిస్తే ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక డివిజన్ ఉపాధ్యక్షుడు ఏరుకొండ సదానందం అన్నారు. నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఉద్యమకారుల ఐక్యవేదిక డివిజన్ స్థాయి సమావేశం ఏరుకొండ సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్, ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మీనారాయణ నేతృత్వంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో వివిధ పార్టీలు గెలుపు కోసం ఎన్నో రకాల హామీలు ఇస్తున్నారు. అవి అమలుపరిచే విధానంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. ఉచిత పథకాల అమలులో విఫలమై ఆయా రాష్ట్రాల్లోని ప్రజలు ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వైపు ఎదురుచూస్తూ వివిధ రంగాల్లోని ప్రజలందరూ తమకున్న నైపుణ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు పార్టీలకతీతంగా విద్య, వైద్యం సక్రమంగా అమలు చేస్తే దేశం పురోగతి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో నీలా శ్రీధర్ రావు, సంగం మహేందర్, గవర్ సింగ్, టి అంజయ్య, ఓటు రమేష్, బి రాజశేఖర్, జె రవి. తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



సత్యమేవ జయతే - బోధన్ బోధన్ : బోధన్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. స్వామివారి కల్యాణ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా ప్రతీ నెల మాస కల్యాణాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం స్వామివారి కల్యాణోత్సవం లో భాగంగా ముందుగా విశ్వక్సేనారాధణ, సుదర్శన పూజ వాసుదేవ పుణ్యావచనము శ్రీవారి కంకణ ధారణ ప్రవరలు తదితర కార్యక్రమాలను జరిపించారు అనంతరం మధుపర్క సమర్పణ, వస్త్ర సమర్పణ, కల్యాణాష్టకం, కన్యాదానం, మాంగల్య పూజ, మాంగళ్యధారణ అనంతరం కార్యక్రమాలను శశాస్త్రీయంగా జరిపించారు. ఇట్టి కార్యక్రమాలను యాగ్నీకులు కలకుంట్ల శ్రీధరాచారి మంత్రోచ్చారణలతో ఆలయ అర్చకుడు దీపక్ పాండే సహకారంతో జరిపించారు. ఈ వివాహ వేడుకల్లో యజమానులుగా రాజు పటేల్, గోవర్ధనం చంద్ర ప్రకాష్ ఆండాలు, గాదె వెంకటరమణారావు దుర్గా లక్ష్మి, అమృతం వినోద కాశీనాథ్ దంపతులు వ్యవహరించారు. కళ్యాణోత్సవం శాస్త్రీయంగా, మంత్రోచ్ఛారణల మధ్య ఉదయం 9 గంటల నుంచి సుమారు మూడు గంటల పాటు కొనసాగింది. కల్యాణోత్సవానికి స్థానికులతో పాటు చుట్టుపక్క గ్రామాలకు చెందిన పలువురు భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిబంధనలు సులభతరం చేయాలి : ఎమ్మెల్యే కూనంనేని



సత్యమేవ జయతే - కొత్తగూడెంకొత్తగూడెం : అత్యవసర పరిస్థితిలో సొంత ఖర్చులతో ప్రైవేటు దవాఖానల్లో వైద్యం చేయించుకున్న పేద వర్గాలకు ప్రభుత్వం ద్వారా అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ప్రతి ఒక్కరు అందుకునేవిధంగా సులభతరం చేయాలని, పథకం అమలులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న 84మంది లబ్ధిదారులకు రూ.32.25లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన లబ్ధిదారులకు అందించి మాట్లాడారు.

ఇప్పటివరకు నియోజకవర్గంలో 1505 మందికి రూ.3.16కోట్ల విలువచేసే చెక్కులు అందించామని, 800 మందికి పంపిణీ కావాల్సివుందన్నారు. మరో 310మంది రోగులకు నిమ్స్ దవాఖాన ఎల్వోసీ ద్వారా ముందస్తు వైద్య ఖర్చులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. దవాఖానల యాజమాన్యాలకు ఈ పథకంపై ఎలాంటి అవగాహన లేకపోవంతో దరఖాస్తుదారులు నష్టపోవాల్సి వస్తోందని, వీరిపై ప్రభుత్వం చేర్యాలకు సిఫారసు చేయాలని కోరారు.

నిధి మంజూరులో ప్రభుత్వం పరిమితి విధించడం సరికాదని తక్షణమే పరిమితి ఎత్తివేసి పూర్తి బిల్లును చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, వి పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నాయకులు యూసుఫ్, ధర్మరాజు, రామారావు, అప్పారావు, కూచిపూడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి : బడే నాగజ్యోతి



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి అని ములుగు బీఆరెస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి అన్నారు. తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామంలో ఆమె ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఇటీవల కాలంలో అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పూర్తిగా అనర్హులకే కేటాయించారని నాగజ్యోతి మండిపడ్డారు. అసలైన లబ్ధిదారులను జాబితాలో చేర్చకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డబ్బులు చెల్లించిన వారికే కట్టాపెట్టారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం గ్రామాలలో నిరుపేదలకు అందించకుండా అనర్హులకే అందించారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్లను మభ్యపెట్టి పథకాలలో అవకతవకలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోవింద్ నాయక్, రామసహాయం శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవాశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

సత్యమేవ జయతే - నారాయణపేట్ నారాయణపేట్ : ప్రమాదవాశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని పెద్ద చింతకుంట గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు మరికల్ ఎస్ఐ రాము కథనం మేరకు ఇలా ఉన్నాయి. బీరప్ప, ఎల్లమ్మల కుమారుడు శివుని పూజకై తామర పూలకు చెరువుకు వెళ్లిన మల్లేష్(43) ప్రమాదవాశాత్తు చెరువులు పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

ప్రతి ఆదివారం శివుని పూజకై తామర పూలకు వెళ్లి తామర పూలు తీసుకొని శివ పూజ చేసేవాడని గ్రామస్తులు తెలిపినట్లు తెలిపారు. మల్లేష్ కు భార్య యాదమ్మతో పాటు ఇద్దరు కుమారులు కూతురు ఉన్నారు. ఇట్టి విషయమై భార్య యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాము తెలిపారు. మల్లేష్ మృతితో పెద్ద చింతకుంట గ్రామంలో విషాదఛాయలు అములుకున్నాయి. పూజకు పూలకై వెళ్లిన మల్లేష్ మృతి చెందడం బాధాకరంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.

సత్యమేవ జయతే


## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ చ్రి రమేష్ బాబు



స్సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ప్రభుత్వ పథకాలకు అప్లై అంటూ సైబర్ నేరగాండ్లు పంపించే లింకులను నమ్మి క్లిక్ చేయవద్దని నెల్లికుదురు ఎస్ఐ చ్రి రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర పథకాల పేరిట సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీఎం కిసాన్, ముద్ర లోన్స్ వంటి పేర్లతో సైబర్ నేరగాళ్లు వలవేస్తున్నారని గుర్తు చేశారు.కేవలం అధికారిక సైట్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. వాట్సాప్, ఎస్ఎంఎస్ లలో వచ్చే లింకులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. పెట్టుబడుల కోసం సోషల్ మీడియాను నమ్మవద్దని, రోజుల్లో డబ్బులు రెట్టింపు అవుతాయంటే కచ్చితంగా అది అబద్ధమేనని, అపరిచితుల మాటలు నమ్మి ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోవద్దని హెచ్చరించారు.

## యాదగిరీశుడి క్షేత్రంలో భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 3 గంటలు



సత్యమేవ జయతే – యాదగిరిగుట్ట యాదగిరిగుట్ట : రాష్ట్ర ప్రముఖ ఆలయం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో భక్తుల రద్దీ నెలకొన్నది. స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. లక్ష్మినారసింహుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారితి ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. వేకువ జాము నుంచే స్వామివారి దర్శనం కోసం భక్తులు బారిలు తీరారు. దీంతో ఉచిత సర్వదర్శనానికి మూడు గంటల సమయం పడుతున్నది. ప్రసాదం కౌంటర్ల వద్ద కూడా క్యూలైన్లు నిండిపోయాయి

## ఇప్పట్లో రాజీవ్ యువ వికాసం పథకం రాయితీ రుణాలు అందనట్టేనా




సత్యమేవ జయతే – మేడ్చల్ మేడ్చల్ : ఇప్పట్లో రాజీవ్ యువ వికాసం పథకం రాయితీ రుణాలు ఇప్పట్లో అందేలా కనపడటం లేదు. ఈ నెల 2 న రాయితీ రుణాలు అందించాలని నిర్ణయించినా రుణాలు అందలేదు. దీంతో దరఖాస్తుదారులకు రాయితీ రుణాల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. ప్రభుత్వం నిరుద్యోగులకు స్వయం ఉపాధి ఆవకాశాలు కల్పించాలన్నా ఉద్దేశ్యంతో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ. 50 వేల నుంచి రూ. 4లక్షల వరకు రాయితీ రుణాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అందించాలని నిర్ణయించింది. అయితే రుణాలు అందజేయడం అప్పుడూ.. ఇప్పుడూ అంటూ ఆర్భాటాలు చేయడమే తప్ప అమలులో మాత్రం అంతగా దృష్టి సారించడం లేదని దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో రాజీవ్ యువ వికాస పథకానికి 66,540 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలోని 66,450 దరఖాస్తులకు గాను 22,648 యూనిట్లు మంజూరు అయినట్లు తెలుస్తోంది.

**– అర్హుల జాబితా గోప్యం**

రాజీవ్ యువ వికాసం పథకానికి లబ్ధిదారుల ఎంపిక పూర్తయినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ లబ్ధిదారుల జాబితాను మాత్రం గోప్యంగా ఉంచుతున్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాకు జిల్లా ఇంచార్జి మంత్రి అమోదం తెలపాల్సి ఉంటుంది. ముందుగా జిల్లా ఇంచార్జి మంత్రి అమోదం తెలిపితే బ్యాంకు అధికారులు అమోదించనట్లయితే పరిస్థితి ఏమిటన్న దానిపై అధికారులు మల్లగుల్లలు పడుతున్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులలో ఒకవేళ ఇంతకు ముందు బ్యాంకు రుణాలు తీసుకున్నట్లయితే బ్యాంకు అధికారులు రుణాలు అందించే అవకాశం లేదని తెలుస్తోంది. రాయితీ రుణాలు అందజేతలో సిబిల్ స్కోర్ను పరిగణలోకి తీసుకోవడం లేదని అధికారులు చెబుతున్నప్పటికీ ఇందులో నిజం కనిపించడం లేదు. రుణాలు అందించేందుకు సిబిల్ స్కోర్నే ప్రమాణికంగా బ్యాంకు అధికారులు తీసుకుంటున్నట్లు సమచారం. దీంతో ఇప్పటి వరకు లబ్ధిదారుల జాబితాను ప్రకటించడం లేదన్న అనుమనాలు వస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ శాఖల నుంచి వేర్వురుగా దరఖాస్తులు స్వీకరించిన విషయం విదితమే. అయితే అత్యధికంగా దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో తక్కువగా యూనిట్లు మంజూరైన క్రమంలో కావాలనే రుణలు అందించేందుకు జాప్యం చేస్తున్నారని దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు.

### కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న భక్తులు



సత్యమేవ జయతే – గజ్వేల్ గజ్వేల్ : కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రంలో ఆదివారం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారిని సుమారు 15 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మరికొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.అలాగే కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు,కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం కోసం క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఈవో అన్నపూర్ణ, ఏఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్రెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు సేవలందించారు.

# ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్గా గిరిజన బిడ్డ సరిత





సత్యమేవ జయతే – నారాయణపురం

నారాయణపురం : ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్గా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సీత్యతండాకు చెందిన సరిత రికార్డు సృష్టించారు. శనివారం విధుల్లో చేరిన ఆమె.. మొదటిరోజు హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు బస్ నడిపారు. ఇన్నిరోజులు ఢిల్లీలో డ్రైవర్గా విధులు నిర్వహించిన సరిత ప్రత్యేక అనుమతితో తెలంగాణ ఆర్టీసీలో చేరారు.

సీత్యతండాకు చెందిన వాంకుడోతు సరిత.. రాంకోటి, రుక్కా దంపతుల ఆరుగురు సంతానంలో ఐదో అమ్మాయి. నలుగురు అక్కల పెండ్లి కోసం తన తండ్రి ఉన్న మూడెకరాల భూమిని అమ్మేయడంలో కుటుంబ పోషణ భారమైంది. దీంతో అక్క దగ్గర ఉంటూ నల్లగొండ జిల్లా దేవరకొండలో 8వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివింది. అక్కడ నుంచి 10వ తగతి వరకు ఓపెన్ స్కూల్లో విద్యను అభ్యసించారు. తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండటంతో కుటుంబ బాధ్యత తీసుకున్నారు. ఈ క్రమంలో ఆటో నడటం నేర్చుకున్నారు. ఐదేండ్లు సంస్థాన్ నారాయణపురం నుంచి సీత్యతండా వరకు ఆటో నడిపారు. అనంతరం హైదరాబాద్లోని బంధువుల ఇంట్లో ఉంటూ బస్సు డ్రైవింగ్ నేర్చుకుని హెవీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నారు. 2010లో నల్లగొండ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలవడంతో దరఖాస్తు చేశారు. అయితే అధికారులు మహిళలను డ్రైవర్లుగా తీసుకోలేమని ఆమె దరఖాస్తును తిరస్కరించారు. ఈ క్రమంలో ఆజాద్ ఫౌండేషన్ సహకారంతో ఢిల్లీకి వెళ్లిన సరిత.. కొన్నాళ్లపాటు కారు నడిపారు. రెండేండ్ల తర్వాత ఢిల్లీ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్లో 15 మంది మహిళా డ్రైవర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వచ్చింది. అందులో సరిత ఒక్కతే ఎంపికయ్యారు. దీంతో దేశంలో మొదటి మహిళా డ్రైవర్గా గుర్తింపు పొందారు. ఢిల్లీలోని సరోజినీ డిపోలో ఉద్యోగం చూస్తూ రోజూ 185 కిలోమీటర్ల దూరం బస్సు నడిపారు. ఆమె సేవలకు గుర్తింపుగా 2018లో నాటి రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రత్యేక పురస్కారం, కిరణ్ బేడీ వంటి ప్రముఖుల చేతుల మీదుగా 'ఉమెన్ అచీవర్స్' అవార్డును అందుకున్నారు.

అయితే, ఢిల్లీలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా ఉండటం, ఖర్చులు ఎక్కువగా ఉండటంతోపాటు తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండటంతో వారిని చూసుకోవడానికి రాష్ట్రంలో బస్ డ్రైవర్గా అవకాశం ఇవ్వాలని గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని, సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ను కోరారు. వారు స్పందించి ఆర్టీసీ డ్రైవర్గా ఆమెకు అవకాశం కల్పించారు. దీంతో హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు బస్సును నడిపి ఆర్టీలో తొలి మహిళా డ్రైవర్గా నిలిచారు.

# పల్లెపాలన అస్తవ్యస్తం

## రంగారెడ్డి జిల్లాలో నిధులు లేక అభివృద్ధికి నోచుకోని గ్రామాలు



సత్యమేవ జయతే – షాబాద్

షాబాద్ : గ్రామాల్లో పల్లె పాలన అస్తవ్యస్తంగా తయారైంది. పంచాయతీల్లో డబ్బులు లేక, ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుంది. గతేడాది జనవరి 31తో గ్రామాల్లో సర్పంచ్ల పదవీకాలం ముగిసింది. అప్పటి నుండి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు లేకపోవడంతో వీధి దీపాలు, బోర్ల మరమ్మతులు, పంచాయతీ ట్రాక్టర్లకు డీజిల్ కొనేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగులకు సైతం జీతాలు చెల్లించలేని స్థితిలో పంచాయతీలున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడి పంచాయతీ కార్యదర్శులపై పనిభారం పెరిగింది. పల్లెల్లో పారిశుధ్యం పడకేయడంతో పాటు సరైన నిర్వహణ లేక పల్లె ప్రకృతివనాలు, వైకుంఠధామాల పరిస్థితి అధ్వానంగా మారింది.

– పంచాయతీ కార్యదర్శులపై పనిభారం

రంగారెడ్డిజిల్లా వ్యాప్తంగా చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, షాద్నగర్, ఆమనగల్లు, మహేశ్వరం, రాజేంద్రనగర్, నియోజకవర్గాల పరిధిలోని 21 మండలాల్లో మొత్తం 526 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత 16 నెలల క్రితం గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం ముగిసింది. ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేకాధికారుల పాలన కొనసాగిస్తుంది. దీంతో గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రంగానే ఉండటంతో పంచాయతీ కార్యదర్శులపై పనిభారం పెరిగింది. హరితహారం, ఉపాధిహామీ, పల్లెప్రగతి, ఇంటి పన్నుల వసూలు, పారిశుధ్యం తదితర పనులతో పంచాయతీ కార్యదర్శులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గ్రామ పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో చెత్త సేకరణ ట్రాక్టర్ల నిర్వహణ భారంగా మారింది. ట్రాక్టర్లలో డీజిల్ పోయడం, అత్యవసర పనుల కోసం పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ నిధులు రాకపోవడంతో నిర్వహణ భారంగా మారింది. ఒక్కో గ్రామ పంచాయతీల్లో వివిధ పనులు చేపట్టడానికి కార్యదర్శులు రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

– కనిపించని శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వర్షాకాలం ప్రారంభంలోనే గ్రామాల్లో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా పారిశుధ్య పనులు చేపట్టేవారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించేవారు. దీంతో గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకపోవడంతో వ్యాధుల జాడ కనిపించలేదు. పల్లె ప్రకతి వనాలు, వైకుంఠధామాలతో గ్రామాలకు కొత్త శోభ సంతరించుకుంది, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో పల్లెల్లో పడకేసిన పారిశుధ్యంతో వ్యాధుల ముప్పు పొంచి ఉందని ప్రజలు వాపోతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం : శ్రీరాం నాయక్




సత్యమేవ జయతే – యాచారం యాచారం : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీరామ్ నాయక్ విమర్శించారు. మండలంలోని తమ్మలోని కూడా గేటు వద్ద నిర్వహించిన సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చిన కాంగ్రెస్ సర్కారు గద్దెనెక్కగానే వాటన్నింటినీ విస్మరించిందని ఆయన మండిపడ్డారు.పేదల సంక్షేమాన్ని పక్కకు పెట్టి ప్రతిపక్షాలను విమర్శించడమే రేవంత్ పనిగా పెట్టుకున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను 420 హామీలను తప్పనిసరిగా నెరవేర్చా లని ఆయన డిమాండ్ చేశారు. వానకాలం వచ్చిన రైతు భరోసా వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అర్హులందరికీ రుణమాఫీ రైతు భరోసా పథకాలను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమపై దృష్టి సారించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో నిరంతరం ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, నాయకులు జంగయ్య, బ్రహ్మయ్య, భూషణ్, చందు నాయక్, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



సత్యమేవ జయతే – ఉప్పల్ ఉప్పల్ : సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ సమావేశం నాచారంలోని హెచ్ఎంటీ నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కోదండ రామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్లకు సమాజంలో తగిన గౌరవం, గుర్తింపు తీసుకువచ్చేలా ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్, సాయిబాబా, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కలెక్టర్లకు సమస్యల స్వాగతం !

**- అధికార యంత్రాంగంలో స్తబ్దత.. పడకేసిన పాలన**

**- ప్రత్యేకాధికారుల పాలనలో పరిష్కారానికి నోచుకోని సమస్యలు**

**- నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న జీపీలు**

**- అన్నిశాఖల్లో పెరిగిన అవినీతి**

**- అర్హులకు అందని పథకాలు, సంక్షేమం అంతంతే**

**- వందల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం**

**- కీలక శాఖలపై నిఘా పెంచాల్సిన అవసరం**



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ప్రావీణ్య, సిద్దిపేట కలెక్టర్‌గా శనివారం బాధ్యతలు తీసుకున్న హైమావతికి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. మూడు రోజుల క్రితం ఐఏఎస్‌ల బదిలీలు జరగగా, వీరిద్దరు సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్లుగా నియమితులయ్యారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి పెద్ద ఎత్తున జరిగింది. సంక్షేమం ఫలాలు అర్హులకు అందాయి. నిత్యం ఏదో కార్యక్రమంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేవారు. దీంతో బీఆర్ఎస్ హయాంలో పాలనలో హడావిడి కనిపించేది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో ఉమ్మడి మెదక్ జిల్లాకు తీవ్రంగా అన్యాయం జరుగుతున్నది. ఆశించిన మేర నిధులు రావడం లేదు. పథకాలు సంపూర్ణంగా అందడం లేదు. అంతేకాకుండా యంత్రాంగంలో ఒక విధమైన నిర్లిప్తత నెలకొంది. పాలన ఉండా లేన్నట్లు పరిస్థితి ఉంది. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అధికారుల పర్యవేక్షణ అశించిన మేర లేదని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ పథకాల్లో భారీగా అవినీతి పెరిగి పోయింది. ధాన్యం కొనుగోలులో భారీగా అక్రమాలు, జిల్లాలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.

ఆయా శాఖల ఉన్నతాధికారులపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్ర స్థాయి ఉద్యోగులపై ఉన్నతాధికారుల వేధింపులు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. జిల్లాలోని కీలక శాఖల్లో అవినీతి పెరిగి పోయింది. ఇటీవల జిల్లా వైద్యారోగ్య శాఖలో నిధుల గోల్‌మాల్ అయ్యాయి. మున్సిపల్ శాఖలో అంతు లేని అవినీతి చోటు చేసుకుంటుంది. విద్యుత్ అధికారుల అవనీతికి అంతు లేకుండా పోయింది.ఏ చిన్న పని కావాలన్న పైసలు ఇస్తేనే అవుతున్నాయి. విద్యుత్ లైన్ వేయకుండానే వేసినట్లు రికార్డులు సృషించి ఇష్టానుసారంగా కేబుల్, విద్యుత్ స్తంభాలను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఇక చెప్పాల్సిన అవసరం లేదు. లంచాలు ఇస్తే ఏదైనా పనిచేసి పెడుతున్నారు.

జిల్లా పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలోని అధికారులను మామూళ్ల కోసం ఒత్తిడి చేస్తున్నారు. టూర్‌ల పేరిట ఆ గ్రామాలకు వెళ్తే కిందిస్థాయి ఉద్యోగులు ఎంతో కొంత తడపాల్సిందే. అలా ఇవ్వకపోతే ఇబ్బందులు గురిచేస్తున్నారు. సివిల్ సైప్లై అధికారుల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రధాన శాఖల్లో సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం కొత్త కలెక్టర్లపై ఎంతైనా ఉంది. పాలనను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉంది. ఆయా శాఖల్లో జరుగుతున్న అవినీతిని కట్టడి చేసి..ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత కొత్త కలెక్టర్లపై ఉంది.

- పలు కీలక శాఖల్లో అవినీతి%

%సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో పలు శాఖల్లో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని శాఖల్లో అవినీతి బాగా పెరిగిపోయింది. ఉన్నతాధికారులే అవినీతికి పాల్పడడంతో కింది స్థాయి అధికారులు అదే దారిలో పోతున్నారు. ఆయా శాఖలపై అధికారుల నియంత్రణ కరువైంది.క్షేత్ర స్థాయిలో సమన్వయం చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో రెవెన్యూ శాఖ పూర్తిగా అవినీతి కంపులో కూరుకుపోయింది. తహసీల్దార్లు తమ కార్యాలయాల్లోనే పైరవీకారులతో పనులు చక్కబెడుతున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో వందల ఎకరాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. వాటిపై చర్యలు నామమాత్రంగానే ఉన్నాయి.సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వం భూములు కబ్జాకు గురై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది.

పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం కావడంతో, రాష్ట్ర రాజధానికి దగ్గరగా ఉండడంలో ఇక్కడి భూములకు ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ఇక్కడ ప్రభుత్వ భూములు వందల ఎకరాలు ఇప్పటికే అన్యాక్రాంతం అయ్యాయి. తహసీల్దార్లు బడానాయకుల కనుసన్నల్లో పనిచేస్తూ ప్రభుత్వ భూములు అప్పనంగా వారికి కట్టబెడుతున్నారు.రెవెన్యూ అధికారులపై ఫిర్యాదులు వచ్చినా చర్యలు శూన్యం. కనీసం విచారణ చేయడం లేదు. పోలీస్‌శాఖ క్రమ శిక్షణకు మారుపేరు. ఆ శాఖ గాడితప్పింది. ప్రతి పోలీస్‌స్టేషన్ ఒక సెటిల్‌మెంట్‌కు అడ్డాగా మారింది. నిత్యం సివిల్, ఇతర వ్యవహారాల్లో తల దూరుస్తూ వారి విధులు పూర్తిగా మర్చిపోయారు.ఇటీవల ఏసీబీ రైడ్‌లో సైతం పలువురు ఉద్యోగులు పట్టుబడిన విషయం తెలిసిందే.

గంజాయి, ఇసుక దందాలు జోరుగా కొనసాగుతున్నాయి. వైద్యశాఖలో నిధుల గోల్‌మాల్ అయ్యాయి. నకిలీ మందులు అమ్ముతున్నా చర్యలు శూన్యం. పుట్టగొడుగులా మందుల దుకాణాలు పుట్టుకొస్తున్నాయి. వాటిపై నియంత్రణ కరువవడంతో డ్రంగ్స్ దందా జోరుగా కొనసాగుతున్నది. సిద్దిపేట జిల్లా పత్తి కొనుగోళ్లలో అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడంలో భారీగా కుంభకోణం జరిగింది. ఈ విషయాన్ని 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తేవడంతో పలువురు అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది.జిల్లాలో నకిలీ విత్తనాల దందా జోరుగా కొనసాగుతున్నది. కనీసం దానిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నామమాత్రంగా దాడులు చేస్తున్నారు తప్పా మరోటి లేదు.

ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందడం లేదు. దీంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం అందించే పథకాలకు మామూళ్లు తడపనిదే పనికావడం లేదు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావాలంటే డబ్బులు ఇస్తేనే ఇల్లు మంజూరవుతున్నాయి. ప్రత్యేకాధికారుల పాలనలో సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, చెత్త సేకరణ, నర్సరీలు, మొక్కల పెంపకం, వీధి లైట్లు, దంపుయార్డులు, వైకుంఠధామాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. నిధుల లేమితో పంచాయతీ కార్యదర్శులు పనులు చేయలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు జిల్లాలో ఉన్నాయి. కొత్త కలెక్టర్లు తమ సామర్థ్యంతో సమస్యలు పరిష్కరించడంతో పాటు మెరుగైన పాలన అందించాలని ప్రజలు ఆశపడుతున్నారు.

## ఎల్బీనగర్‌లో దారుణం.. హైటెన్షన్ వైర్లు తెగిపడటంతో ఇద్దరు సజీవదహనం

సత్యమేవ జయతే - ఎల్బీనగర్ఎల్బీనగర్ : ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధి సాగర్ రింగ్ రోడ్డు సమీపంలో దారుణం చోటు చేసుకుంది. ఫుట్‌పాత్ పై నిద్రిస్తున్న ఇద్దరు యాచకులపై చింతలకుంట ఫీడర్ కు సంబంధించిన 11 కేవీ వైర్లు తెగిపడ్డాయి. ఈ సంఘటనలో ఇద్దరు యాచకులతో పాటు ఒక కుక్క మృతి చెందింది.

పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, సాగర్ రింగ్ రోడ్ సమీపంలోని బాబాయి హెూటల్ ఎదురుగా ఉన్న రేణుక ఎల్లమ్మ దేవాలయం ముందు ఫుట్‌పాత్ పై ప్రతిరోజు ఇద్దరు యాచకులు( ఓ వ్యక్తి తో పాటు మహిళ) నిద్రిస్తుంటారు. వారిద్దరూ భార్యాభర్తలు అయి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. ప్రతిరోజు రోడ్లపై చెత్త కాగితాలను సేకరించి అమ్ముకోవడంతోపాటు భిక్షాటన చేస్తూ జీవితాన్ని గడుపుతున్నారు. రోజు మాదిరిగానే భిక్షాటన అనంతరం శనివారం రాత్రి సదరు మహిళ, వ్యక్తి ఇద్దరు రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద ఉన్న ఫుట్ పాత్ నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి 1:50 గంటల సమయంలో పెద్ద శబ్దంతో 11 కేవీ విద్యుత్ వైరు తెగి రేణుక ఎల్లమ్మ తల్లి గుడి ఎదురుగా నిద్రిస్తున్న కుక్కపై మొదట పడి పోయాయి. విద్యుత్ షాక్ కు గురైన కుక్క ఎగిరి కొంత దూరంలో పడే సమయంలో%%% సదరు 11 కేవీ విద్యుత్ వైర్లు పక్కనే నిద్రిస్తున్న ఇద్దరు యాచకులపై పడ్డాయి. విద్యుత్ వైర్లు మీద పడటంతో ఇద్దరు అక్కడికక్కడే సజీవదహనం అయ్యారు.

అదే సమయంలో స్కూటీ పై అటు నుంచి వెళుతున్న ఓ వ్యక్తి విషయాన్ని గమనించి ఎల్బీనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే అప్రమత్తమైన ఎల్బీనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అప్పటికే ఇద్దరు యాచకులతోపాటు ఒక కుక్క ఈ సంఘటనలో మృతి చెందింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుల వివరాలను తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.



- గుర్తు తెలియని వాహనం విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడం వల్లే ప్రమాదం: ఎలక్ట్రికల్ డీఈ, రాజేందర్ నాయక్

ప్రమాదం జరిగిన కొద్ది దూరంలో విద్యుత్ స్తంభానికి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం వల్లనే 11 కేవీ విద్యుత్ వైర్లు తెగి రోడ్డుపై పడ్డాయి. వాహనం గుద్దిన తీవ్రతకు ఇన్సులేటర్ మెటల్ రాడ్ విరిగి విద్యుత్ వైర్లు తెగినట్లు భావిస్తున్నాం. ఈ సంఘటనలో ఇద్దరు మృతి చెందడం దురదృష్టకరం. విద్యుత్ వైర్లు తెగడానికి మరి ఏమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలోనూ విచారణ చేస్తున్నాం.

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమా? లేక మరి ఏదైనా కారణమా తెలియాల్సి ఉంది: ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

సాగర్ రింగ్ రోడ్డు సమీపంలో 11 కేవీ విద్యుత్ వైర్లు తెగి పడి ఇద్దరు యాచకులు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆదివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 11 కేవీ విద్యుత్ వైర్లు తెగిపోవడం అంత సులువైన విషయం కాదని అన్నారు. విద్యుత్ వైర్లు తెగి పడిన ఘటనలో ఇద్దరు యాచకులు మృతి చెందడం ఎంతో బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమా.. లేక మరి ఏదైనా కారణం ఉందా అనే కోణంలో విచారణ చేపట్టాల్సి ఉందన్నారు. పరిస్థితులను చూస్తుంటే విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఉన్నట్లు కనిపిస్తుందని పేర్కొన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలే యాదయ్య...





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమారక్క పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ రెడ్డి గారితో కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య , ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ %డ% మాజీ పార్లమెంటు సభ్యులు మధు యాష్కీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేసిన అనంతసాగర్ యువ నాయకులు..



సత్యమేవ జయతే- కొండాపూర్ కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన తొంటా సురేష్ ఆదివారం తెలంగాణ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి సురేష్ కి పార్టీ కండువా కాప్పి పార్టీలోకి ఆహ్వాని0చారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలను ఆదుకునే పార్టీ అని కొనియాడారు. ఎన్ని పార్టీలు వచ్చిన కాంగ్రెస్కు సాటి లేదన్నారు. తనపై నమ్మకంతో పార్టీలోకి ఆహ్వానంచిన టి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నన్నారు.వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్యకర్తగా పని చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురురాజు, మాజీ కో అప్షన్ మెంబర్ జాకిర్ తదితరులు ఉన్నారు.

## మంత్రి విద్యార్థులకు ఇచ్చిన హామీ అమలయ్యేనా..? ప్రహరీని నిర్మించేనా..?



సత్యమేవ జయతే - కోహిర్ కోహిర్ : కోహిర్ మండలంలోని పీచెర్యాగడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విద్యార్థులకు హామీనిచ్చారు. ఏప్రిల్ 19వ తేదీన స్థానిక పాఠశాల ఆవరణలో చేపట్టిన సమావేశంలో ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన పథకం ప్రారంభానికి విచ్చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఈ మేరకు వారు వినతి పత్రం అందజేశారు.

తమ పాఠశాల భవనానికి పెయింటింగ్ చేయించాలని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. భవనానికి ప్రహరీ లేక పశువులు, కీటకాలు పాఠశాల ఆవరణలో సంచరిస్తున్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి తమ ఇబ్బందులను తీర్చాలని వేడుకున్నారు. పాఠశాల హెచ్ఎం సురేశ్, విద్యార్థులు కలిసి సమర్పించిన వినతిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ వాటిని వెంటనే పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

పెయింటింగ్ ఖర్చు, ప్రహరీ నిర్మాణం, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తామన్నారు. విద్యార్థులు కోరిన పనులకు నిధులు కూడా పెద్దగా అవసరం లేదు. కానీ మంత్రి హామీనిచ్చి రెండు నెలలు కావస్తుండటం, పాఠశాల విద్యా సంవత్సరం ప్రారంభమైనా హామీ అమలు కాలేకపోవడంతో సమస్యల పరిష్కారానికి వారు ఇతర మార్గాలను అన్వేషిస్తున్నారు.

- దాతల సహాయంతో పెయింటింగ్..

పీచెర్యాగడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చారు. గ్రామానికి చెందిన ప్రముఖ నాయకుడు తనవంతుగా రూ.60వేలను పేయింటింగ్ కోసం విరాళమిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేశ్, ఉపాధ్యాయ బృందం కలిసి మరో రూ.40వేలను పోగు చేశారు. మొత్తానికి లక్ష రూపాయల ఖర్చుతో పాఠశాల భవనానికి పేయింటింగ్ పూర్తి చేయించారు. పాఠశాలను అందంగా తయారు చేయించారు. విద్యార్థుల అవసరార్థం కవేలి సెయింట్ గోబెన్ పరిశ్రమ ఆధ్వర్యంలో మరుగుదొడ్లను నిర్మించి అందుబాటులోకి తెచ్చారు. కానీ తాము మంత్రి దామోదర్‌కు విన్నవించిన ప్రహరీ నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటు అయినా చేయిస్తారో లేదోనని విద్యార్థులు చర్చించుకుంటున్నారు. తాము అందించిన వినతిని మరోసారి పరిశీలించాలని వారు వేడుకున్నారు. పేయింటింగ్ వేయించిన దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## వన మహెూత్సవాన్ని విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



సత్యమేవ - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారం (5కే రన్), వన మహెూత్సవ కార్యక్రమాన్ని నార్సింగి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గండిపేటలోని మెలుహ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వన మహెూత్సవ కార్యక్రమాన్ని వారు మొక్కలు నాటి అనంతరం ఐదు కిలోమీటర్ల పరుగును జెండా ఊపి ప్రారంభించారు. మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించి ప్రారంభించారు. అనంతరం 5కే రాన్లో పాల్గొన్న ప్రతిభావంతులందరికీ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 100 రోజుల ప్రణాళికతో ప్రజా సమస్యలను గుర్తిస్తూ ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే వన మహెూత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి 5కే రన్ తో పాటు ప్రజా అవసరాలను గుర్తించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులు ఎప్పటికప్పుడు చర్చించి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.

## రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,



సత్యమేవ జయతే/హత్నూర:రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, అన్నారు, హత్నూర మండలం నస్తీపూర్, సాదుల నగర్, గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల నిర్మాణం పనుల కోసం ఆదివారంనియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజు రెడ్డి,మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా భూమి పూజ , శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని అన్నారు, పదేళ్లు అధికారంలో ఉన్న బీ ఆర్ఎస్ నాయకులు ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు ఇస్తుంటే జీర్ణించుకో లేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతున్న ప్రజా ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన నుండి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళను కోటీశ్వరులు చేసే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు,, పేదల ఆకలి తీర్చడానికి రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో, రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి ఎంఏ హకీమ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రే కృష్ణ , నస్తీపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ యాదగిరి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రాజేందర్, మాజీ సర్పంచులు, కొన్యాల వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి,, జోగిపేట్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, దుర్గారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు, అరిగే సాయి, శ్రీకాంత్, నస్తీపూర్ మాజీ సర్పంచ్ వరిగుంతం రాములు,యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు, అరిగే సాయి, వరిగుంతం కృష్ణ, కాంగ్రెస్ నాయకులు వెంకటేశం గౌడ్, సోహెల్, అజీజ్, తదితరులు పాల్గొన్నారు..

సత్యమేవ జయతే



# పోలీసులకు సూక్తులుగా రేవంత్ బూతులు..!

**సీఎంను తిట్టారనే సాకుతో కేటీఆర్‌పై కేసులు..!**

**- ఒక్కొక్క నా కొడుకుని పండవెట్టి తొక్కి పేగులు తీసి మెడలేసుకొని ఊరేగుతం బిడ్డా..**

**- ఓ సన్నాసోడా.. సోయిలేనోడా.. సవట.. దద్దమ్మ.. దిక్కుమాలినోడా.. దివానా..**

**- హౌలా పోరల్లి.. ఆ పోరల్ని ఊరిమీదికి అట్ల ఇడిసినవ్ అని చెప్పలేదా అసెంబ్లీల..**

**- ఈ సన్నాసి.. ఈ రండ..**

**లి స్టేచర్ ఉన్నాయన స్ట్రెచర్ మీదికి పోయిండు. స్ట్రెచర్ మీద నుంచి మార్చురీకి పోతడు రేపు పొద్దుగాల.**

**- మరి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును రేవంత్‌రెడ్డి తిట్టిన తిట్ల సంగతేంది?**

**- ఆయన తిట్లు పోలీసులకు వినపడలేదా?**

**- సీఎంపై కేసు నమోదు చేయరెందుకు?**

**- వాళ్లు ఫిర్యాదు చేస్తే ఆగమేఘాలపై కేసులు**

**- ప్రతిపక్ష నేతల ఫిర్యాదులు బుట్టదాఖలు**



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తిట్టారనే సాకుతో మాజీ మంత్రి కేటీఆర్‌పై శుక్రవారం సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. అదీ ఆగమేఘాలపైన! కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదు చేయడమే ఆలస్యం.. కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ తయారు చేసిన పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్ష నేతలపై అధికార పార్టీ నేతలు చేసిన ఫిర్యాదులపై ఉరుకులు పరుగుల మీద స్పందిస్తున్న పోలీసులు, సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రతిపక్ష పార్టీ నేతలు ఇచ్చిన ఫిర్యాదులపై కిక్కురుమనడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్ని ఫిర్యాదులు చేసినా వాటిని బుట్టదాఖలు చేస్తున్నారే తప్ప ఎఫ్ఐఆర్ నమోదు చేసింది లేదు.. కేసు పెట్టింది లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కేటీఆర్‌పై ఫార్ములా-ఈ కేసు పెట్టి ఇబ్బందులకు గురి చేయాలనుకున్న ప్రభుత్వ పాచిక పారకపోవడంతో ఇప్పుడు పక్క దారులు వెతుకుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో భాగంగానే ఎక్కడ వీలైతే అక్కడ కేసులు నమోదు చేస్తున్నట్టు తెలిసింది. కేటీఆర్‌పై ఎంత ఎక్కువ వీలైతే అన్ని కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ పెద్దల నుంచి పోలీస్ బాస్‌లకు ఆదేశాలు అందినట్టు చర్చ జరుగుతున్నది. ఇందులో భాగంగానే తిట్టుకాని తిట్టు పేరుతో కేసు నమోదు చేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

- మరి రేవంత్‌వి భక్తి ప్రవచనాలా ?

'ఒక చిల్లర గాడు ఇవాళ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం మన ఖర్మ. ఏం చేద్దాం. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అంటాడు. కాళేశ్వరం అంటే ఈ సన్నాసికి తెలియదు. నల్లగొండకు వెళ్లి గంధమల్ల ప్రాజెక్టు పూర్తి చేస్తా అన్నాడు. కాళేశ్వరం లేకుంటే గంధమల్ల ఎక్కడిది రా హౌలా' ఇలా సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి కేటీఆర్ తిట్టినట్టు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్‌వి తిట్లయితే మరి సీఎం రేవంత్‌రెడ్డి బూతు పురాణాన్ని ఏమనాలి? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. 'నా కొడుకుని పండవెట్టి తొక్కి పేగులు మెడలేసుకుంటా, సన్నాసోడా, సవట, దద్దమ్మ, దివానాగా, సన్నాసి, రండ, హౌలా, మార్చురీకి పోతడు' ఇదీ పలు సందర్భాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి వాడిన జుగుప్సాకరమైన భాష! కొన్ని సందర్భాల్లో అయితే ఏకంగా కేసీఆర్ మరణాన్ని కోరుకునేలా ఆయన వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 'స్ట్రెచర్ నుంచి మార్చురీకి పోతరు, నీ చరిత్ర ఫామ్‌హౌస్‌లోనే శాశ్వతంగా సమాధి అయిపోతుంది' అంటూ కేసీఆర్ మరణాన్ని కాంక్షించే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అప్పట్లో పెద్ద దుమారమే రేగింది. సీఎం వ్యాఖ్యలను తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్‌రెడ్డి శైలిపై రాష్ట్రమంతా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తిట్లయితే.. సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు చేసిన వ్యాఖ్యలు భక్తి ప్రవచనాలా? అన్న ప్రశ్నలు రాజకీయ విశ్లేషకుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

- అవి తిట్లు కావా? సీఎంపై కేసులేవి?

పలు సందర్భాల్లో మాజీ సీఎం కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వింటే ఎవరికైనా రోత పుడుతుంది. కానీ పోలీసులకు మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి తిట్టినవి తిట్లు కావు.. ఆయనపై కేసులు లేవు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కేటీఆర్ వాడుక భాషగా మాట్లాడిన మాటలనే తిట్లుగా ఫిర్యాదు చేస్తే.. ఆగమేఘాలపై కదిలి.. కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు.. ఈ వేగాన్ని ప్రతిపక్ష పార్టీ నేతల ఫిర్యాదుపై ఎందుకు చూపడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కేసీఆర్‌ను ఉద్దేశించి అన్ని తిట్లు తిట్టిన సీఎం రేవంత్‌రెడ్డిపై కేసులేవని పలువురు రాజకీయ ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ తిట్ల ఆధారంగా కేసులు నమోదు చేయాల్సి వస్తే ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై వందల సంఖ్యలో కేసులు నమోదయ్యేవని అభిప్రాయపడుతున్నారు.

- బీఆర్ఎస్ నేతల ఫిర్యాదులు బుట్టదాఖలు

ప్రతిపక్ష నేతలపై అధికార పార్టీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా వారిపై ఆగమేఘాలపై కేసులు నమోదు చేస్తున్న పోలీసులు.. అదే సమయంలో అధికార పార్టీ నేతలపై ప్రతిపక్ష నేతలు ఇచ్చిన ఫిర్యాదులపై మాత్రం స్పందించడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిపక్ష నేతలు ఇచ్చిన ఫిర్యాదలు బుట్టదాఖలు చేస్తున్న పోలీసులు అధికార పార్టీ నేతల అడుగులకు మడుగులొత్తుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మూసీకి అడ్డొస్తే బుల్డోజర్లతో తొక్కిస్తామంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎంపీ బాల్క సుమన్ తదితరులు నిరుడు నవంబర్ 9న బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఇప్పటి వరకు చర్యల్లేవు. మొన్నటి మార్చిలో కేసీఆర్‌ను ఉద్దేశించి స్ట్రెచర్ నుంచి మార్చురీకి పోతరు అంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపైనా పోలీసుల స్పందన లేదు. సీఎంపై ఎలాంటి కేసూ నమోదు చేయలేదు. ఇలా పలుమార్లు సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు చేసిన ఫిర్యాదులను పోలీసులు బుట్టదాఖలు చేశారు.

- టార్గెట్ బీఆర్ఎస్ నేతలు

ప్రస్తుతం రాష్ట్రంలో 'టార్గెట్ బీఆర్ఎస్ నేతలు' అన్నట్టుగా నడుస్తున్నదనే చర్చ జరుగుతున్నది. బీఆర్ఎస్ నేతలు ఎవరైనా సరే తుమ్మితే కేసు.. దగ్గితే కేసు.. ప్రజల తరఫున ప్రశ్నిస్తే కేసు.. రైతుల తరఫున నిలదీస్తే కేసు.. విద్యార్థుల తరఫున పోరాడితే కేసు.. ఇలా సందర్భం ఏదైనా సరే బీఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేయడం పరిపాటిగా మారింది. కేటీఆర్, హరీశ్‌రావు, జోగినపల్లి సంతోశ్‌కుమార్, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, మన్నె క్రిశాంక్, పాడి కౌశిక్‌రెడ్డి, కొణతం దిలీప్, క్రాంతి కిరణ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బాల్కసుమన్, గండ్ర వెంకటరమణారెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, జైసింహా, మన్నె గోవర్ధన్ ఇలా పదుల సంఖ్యలో బీఆర్ఎస్ నేతలపై చిన్నచిన్న కారణాలతో కేసులు నమోదు చేశారు. మన్నె క్రిశాంక్ ఒక్కడిపైనే 11 నెల్లలో 11 కేసులకు పైగా నమోదు చేశారంటే పోలీసుల తీరు ఎంత దారుణంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ఈ విధంగా పెద్ద నేతల నుంచి మొదలు చిన్నస్థాయి నేతల వరకు సుమారు 200 మంది బీఆర్ఎస్ నేతలపై పోలీసులు కేసులు నమోదు చేయడం గమనార్హం.

- సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ ఫిర్యాదులు

- 'మూసీకి అడ్డొస్తే ముక్కలుగా నరుకుతం.. బుల్డోజర్లతో తొక్కిస్తం' అంటూ కేసీఆర్, కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు నిరుడు నవంబర్ 9న బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

- 'స్ట్రెచర్ ఉన్నాయన స్ట్రెచర్ మీదికి పోయిండు. స్ట్రెచర్ మీది నుంచి మార్చురీకి పోతడు రేపు పొద్దుగాల' అంటూ మాజీ సీఎం కేసీఆర్ మరణాన్ని కోరుకునేలా వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

- సీఎం రేవంత్‌రెడ్డి అనాలోచితంగా ఫార్ములా -ఈ కార్ రేస్ ఒప్పందాన్ని రద్దు చేయడం వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.55 కోట్ల నష్టం జరిగిందని, తెలంగాణకు వచ్చే వేల కోట్ల పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని, రాష్ట్రంలో పెట్టుబడులకు విఘాతం కలిగించిన రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నార్సింగి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ముషీరాబాద్ మాజీ ఎమ్మెల్యే ముఠా గోపాల్, నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు ఫిర్యాదు చేశారు.

- సీఎంకు ఓ రూలు..సామాన్యులకు మరోటా? : ఆర్ఎస్పీ

'చేయని నేరానికి ఫార్ములా %-% ఈ రేస్ వ్యవహారంలో కేటీఆర్‌పై తప్పుడు కేసు పెట్టారు. నోటీసుల మీద నోటీసులు పంపుతున్నరు. ఎక్కడ పడితే అక్కడ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నరు. మరి ఫార్ములా-ఈ రేస్ రద్దుతో రాష్ట్రానికి రావాల్సిన వేల కోట్ల ఆదాయానికి గండిపడ్డదని నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు? ఫిర్యాదు దారును విచారించకుండానే కేసును మూసివేయడంలో అంతర్యమేంటి? అంటే సామాన్యులకు ఓ రూలు..సీఎంకు మరో రూలా?' అని శనివారం ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిలదీశారు. ముఖ్యమంత్రి, హోంమంత్రిపై కేసు పెట్టవద్దని బీఎన్ఎస్ చట్టంలో ఎక్కడైనా ఉన్నదా? ఇదెక్కడి న్యాయం? అని ప్రశ్నించారు.

- సీఎం బూతులపై పోలీసులు ఎందుకు స్పందించరు?: వై సతీశ్‌రెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని బూతులు మాట్లాడినా, అనరాని మాటలన్నా స్పందించని పోలీసులు, అనుచిత వ్యాఖ్యలు చేశారనే నెపంతో కేటీఆర్‌పై కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి నిలదీశారు. కేటీఆర్ మాట్లాడిన దాంట్లో తప్పేమున్నదని, రేవంత్ బూతులతో పోల్చితే అవి చాలా చిన్నవని పేర్కొన్నారు. నాడు పీసీసీ చీఫ్‌గా, నేడు ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ చేసిన దారుణమైన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయని గుర్తుచేశారు. పెద్ద మనిషి అనే గౌరవం లేకుండా కేసీఆర్‌ను ఉద్దేశించి ఎంతగా దిగజారి మాట్లాడుతున్నారోనని చెప్పారు. ఆయన వయసును గౌరవించకుండా నీచమైన భాషను ప్రయోగించడం బాధాకరమని వ్యాఖ్యానించారు.

## నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తాళం వేసిన ఇంట్లో దొంగతనం

**- 12 తులాల బంగారు నగలు, ల్యాబ్ టాప్ సెల్ ఫోన్ చోరీ**

**- బైక్ పై వచ్చి చోరీకి పాల్పడిన దుండగులు**

**- సీసీ కెమెరాకు చిక్కిన దొంగల ఆనవాళ్లు**





సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం అర్ధరాత్రి ఓ తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి దోచుకెళ్లారు. నగరంలోని వినాయక్ నగర్ లోని ప్రధాన రోడ్డు పక్కన గల సూపర్ మార్కెట్ వెనకాల బచ్చు ప్రసాద్ అనే వ్యాపారి ఇంట్లో దొంగలు పడి బంగారు నగలు నగదు ఇతర విలువైన వస్తువులు దొంగిలించుకుపోయారు. సదరు వ్యాపారి ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి రెండు రోజుల క్రితం షిరిడి దర్శనానికి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండడాన్ని గమనించిన దుండగులు శనివారం అర్ధరాత్రి సమయంలో ఇంటి తాళం ధ్వంసం చేసి లోనకి వెళ్లి దొంగతనానికి పాల్పడ్డారు. బీరువాలోంచి సుమారు 12 తులాల వరకు బంగారు నగలతో పాటు రూ.పదివేల నగదు, ఓ గదిలో గల ల్యాప్టా, మొబైల్ ఫోన్ ను దొంగిలించుకుపోయినట్లు తెలిసింది. ఆదివారం ఉదయాన్నే పక్కింటి వారు ఈ ఇంటి తాళం పగలగొట్టి ఉండడాన్ని గమనించి నాలుగో టౌన్ పోలీసులకు సమాచారమందించారు. విషయం తెలుసుకున్న నగర సీఐ శ్రీనివాస్ రాజ్, ఎస్సై-2 ఉదయ్ కుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

అయితే చోరీకి పాల్పడిన దుండగుడు ద్విచక్ర వాహనంపై వచ్చినట్లుగా స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలో రికార్డైంది. ఈ ఘటనపై నాలుగో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు. చోరీకు పాల్పడిన దుండగులను పట్టుకునేందుకు నగర సీఐ పర్యవేక్షణలో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు పూల గుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డా.పిల్లుట్ల స్వామి

**బొమ్మల మైసయ్యరాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్రం నాయకులు**

**డా. పిల్లుట్ల స్వామిరాష్ట్ర ఉపాధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర నాయకులు**

**మిర్జాపల్లి మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్**





సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా తన నివాసంలో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినతెలంగాణ రాష్ట్ర మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న బొమ్మల మైసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పిల్లుట్ల స్వామి, అనంతరం భట్టి విక్రమార్క తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడుగు బలహీనవర్గాల దళిత బహుజన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు కర్షకులకు రైతు కూలీలకు రైతులకు పేద ప్రజలకు ప్రభుత్వపరమైనటువంటి సంక్షేమ పథకాలతో పాటు ప్రత్యేక ఇన్సూరెన్స్ పాలసీని చేయించాలని, రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే, స్వర్గీయులు కాక గడ్డం వెంకటస్వామి, ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న విగ్రహాలను ఏర్పాటు చేసి వారి పోరాటాలు వారి కృషి ఫలితాన్ని విద్యార్థులకు పాఠ్యాంశాలలో ప్రచురణ చేయాలని తద్వారా వారి కీర్తి ప్రతిష్టలు సమాజానికి పరిచయం చేయడం కోసం, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ కులాల యువతి యువకుల పై జరుగుతున్న అగైత్యాలను అక్రమాలను అంతమొందించడానికి చట్టపరంగా గట్టి చర్యలు తీసుకుని దళితులకు న్యాయం చేయాలని, దళితులకు రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించాలని, రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ ప్రభుత్వ పాఠశాలను సక్రమంగా కొనసాగించే విధంగా ప్రభుత్వపరమైన నిధులను కేటాయిస్తూ బడుగు బలహీనవర్గాల పిల్లలకు విద్యను అందిస్తూ వారి ఆర్థిక సామాజిక పరీక్షలు మెరుగుపడే విధంగా అత్యున్నత సాయికి ఎదగడం కోసం ప్రత్యేక ప్రణాళిక సంసిద్ధం చేసి అమలు చేయాలని ఈ సందర్భంగా మాలల హక్కుల సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పిల్లుట్ల స్వామి,

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్యతో పాటు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పిల్లుట్ల స్వామి, మిర్జాపల్లి మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## దళితులపై దాడి చేసి పెండ్లి జులూస్ ను అడ్డుకున్న బెల్కటూరు ఆర్ ఎస్ ఎస్ గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలి,ఎస్ సి ఎస్ టీ కేసును లో నిర్లక్ష్యం వహిస్తున్న,తాండూర్ డీస్పీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.ఆదివారం దళిత కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య అధ్యక్షతన తాండూరు పట్టణంలోని సీతారాంపేట్ కమ్యూనిటీ హాల్ లో రౌండ్ టేబుల్ సవవేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీస్ దళిత, అంబేత్కర్,మైనార్టీ కార్మిక ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ..

బెల్కటూర్ గ్రామ దళితుడు పెండ్లి జూలూస్ తీస్తుండగా అడ్డువచ్చి దాడి చేసిన ఆర్ ఎస్ ఎస్ గుండాలను అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ,నిందితులకు వత్తాసు పలుకుతూ,దళితుల పక్షాన నిలబడి పోరాడుతున్న దళిత ప్రజాసంఘాల నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం చాలా సిగ్గు సేటు అని,వెంటనే అక్రమ కేసులు ఎత్తి వేయాలని ప్రభుత్వం న్ని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ సీఎం సొంత జిల్లా, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి సొంత గ్రామం బెల్కటూరులో దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం,దళితులు పెళ్లి చేసుకొని భారత్ నిర్వహిస్తున్న సమయంలో ఆర్ ఆర్ ఎస్ ఎస్ గుండాలు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని హెచ్చరించారు.తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సొంత జిల్లాలోనే,కుల వివక్ష అంటరానితనం,దళితులపై దాడులు జరగడం సిగ్గు చేటు అని ఇప్పటికైనా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు జిల్లా కలెక్టర్ గారికి జిల్లా ఎస్పీ గారికి ఆదేశాలు జారీ చేసి నిందితులు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.తాండూర్ మండలం,బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే నెల 18 న వివాహం చేసుకొని అదే రోజు భారత్ ఊరేగింపు చేస్తున్న సందర్భంలో దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపు అడ్డుకొని,దళితులపై దాడి చేసిన,



దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపు అడ్డుకొని,దళితులపై దాడి చేసిన అగ్రకుల కులదూహంకారులు, పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులి.

దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సం॥ రాలు అవుతున్న, మెరిసిపోతున్న తెలంగాణ అని రేవంత్ రెడ్డి ఇంకో వైపు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రత్యేకంగా మన గౌరవ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్డం ప్రసాద్ పుట్టిన సొంత గ్రామంలో దళితులు వివాహం భరత్ ఊరేగింపు చేసుకొని దురదృష్టం ఉంది.దళితులకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 ప్రకారం,సమానత్వం,

17 ప్రకారం కువివక్ష నిషేద్దాం,

21ప్రకారం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులను అగ్రకుల పెత్తందార్లు కాలారాస్తున్న ప్రభుత్వం,పోలీస్ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డురం అన్నారు.ఘటన జరిగి 28 రోజులు గడుస్తున్నా నేటికీ ఆ గ్రామాన్ని,జిల్లా కలెక్టర్గారు, జిల్లా %వ్రా% గారు ఆ గ్రామాన్ని సందర్శించక పోవడంపై అధికారులపై పలు అనుమానాలకు తావు ఇస్తుందన్నారు.ఆ గ్రామంలో దళితులకు నేటికీ దేవాలయ ప్రవేశం లేదు.ఆ గ్రామం లో కులవివక్ష,అంటరానితనందళితులపై దాడులు,దౌర్జన్యం నిరంతరం కొనసాగుతున్న ఆ దళితులు ఎన్నిసార్లు సంబందిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.కొడంగల్ ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం వర్గం లొ దళితుల పంట పోలలో అక్రమంగా రోడ్డు వేసి భయభ్రాంతులకు గురిచేసి బెదిరిస్తున్న అధికార పార్టీ నాయకుల పై చట్ట పరం అయినా చర్యలు తీసుకోవాలి.అని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఎస్పిగారు వెంటనే గ్రామాలను సందర్శించి బాధితులను పరామర్శించి దళితులను దేవాలయం ప్రవేశం కల్పించి,నిందితులను అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశార.ఇప్పటికైనా తాండూర్ డిఎస్పి తక్షణమే అరెస్ట్ చేయకపోతే కేవీపీస్,దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు . శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప, రైతు సంఘం జిల్లా నాయకులు రాపోల్ మహిపాల్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య,తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాహబ్, టౌన్ అధ్యక్షులు,సాజిద్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం నర్సింలు మాదిగ కృష్ణ మాదిగ, ప్రధాన కార్యదర్శి స్వామి దాస్ మాదిగ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్, జిల్లా నాయకులు గుమ్మడి రత్నం,పూలే అంబేద్కర్ సంఘం నాయకులు రఘుపతి,కెవిపిఎస్ పెద్దేముల్ మండల అధ్యక్షులు కొల్లా గోపాల్, ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు నరేష్ దళిత ప్రజాసంఘాల నాయకులు .రవి,సురేష్,వై రాములు అశోక్,నవీన్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ రిలీజ్ అవుతున్నా..? ఉత్సాహం లేనీ వి"నాయకులు"..

న్నో నెలలుగా వాయిదా పడుతూ వస్తున్న సర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహిస్తామని, ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ కూడా రిలీజ్ చేశామని ప్రభుత్వం నుండి వార్తలు వెలువడుతున్నా గ్రామాలలో సర్పంచ్ పదవులకు పోటీ చేసేందుకు గత సర్పంచులు కానీ, ప్రస్తుత ఆశావాహులు గాని అంత ఉత్సాహం ను చూపడం లేదు. గత సంవత్సరం సర్పంచ్ పదవులలో కొనసాగిన వారు గ్రామాభివృద్ధికి సొంత నిధులను ఖర్చు పెడుతూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాలలో చేసినా అందుకు సంబంధించిన బిల్లులు వారి పదవీ కాలం పూర్తి అయ్యే సమయం లోగా రాక పోవడం కొంత, గ్రామ అభివృద్ధి పనులకు మీ స్వంత నిధులు ఎందుకు ఖర్చు చేశారంటూ...? ప్రభుత్వము గత సర్పంచ్ లు గ్రామాలలో చేయించిన గ్రామ అభివృద్ధి పనులకు అయిన బిల్లులను చెల్లించక పోవడం తో చాలామంది గత సర్పంచులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ అక్కడక్కడ కొంతమంది అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా తెలంగాణ రాష్ట్రం లో వెలుగులోకి వచ్చాయి. ఇలాంటి నేపథ్యం లో సర్పంచ్ ఎన్ని కలు నిర్వహించ నున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు చేసినా..? గతము లో సర్పంచులుగా పోటీ చేసిన వారు కానీ, ప్రస్తుతం సర్పంచ్ గా పోటీచేయాలని ప్రయత్నం చేసేవారు గానీ గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల పట్ల అంత ఉత్సాహము ను చూపడం లేదు. దీనితో వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామాలలో సర్పంచులు గా పోటీ చేసేందుకు తగిన అభ్యర్థులను ఎంపిక చేసే ఏర్పాట్లలో ఇప్పుడిప్పుడే తల మునకల ప్రయత్నాలకు శ్రీకారం చుట్టుతున్నారు. కాగా లోగడ సర్పంచులు గా ఉన్న వ్యక్తులు అధికార పార్టీ నేతల మూలము గా ఎదుర్కొన్న ఇబ్బందులు ప్రజా ప్రతినిధుల సహాయ నిరాకరణ ల వలన తాము పడ్డ బాధలను ఇక్కట్లను అవమానాలను దృష్టి లో పెట్టు కోని గ్రామ ప్రజలు సర్పంచ్ గా పోటీ చేయాలని తమపై ఒత్తిడి తెస్తున్నా మాజీ లైన సర్పంచులు కొందరు తిరిగి సర్పంచు గా పోటీ చేసేందుకు



అయిష్టతలను వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు 2018 డిసెంబర్ జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అప్పటివరకు కొల్లాపూర్ ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న బీరం హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అప్పటి వరకు మాజీ ఎమ్మెల్యే గా, మాజీ మంత్రి గా బిఆర్ఎస్ లోనే కొనసాగి ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ లోకి "జంప్" అయి కొల్లాపూర్ ఎమ్మెల్యే గా గెలిచి రాష్ట్ర మంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టిన జూపల్లి కృష్ణారావు "హవా" ను తట్టు కోలేక మాజీ అయిన బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము నకు అంటి ముట్టనట్లు అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి "మెరుపు తీగలా" మాయమై పోతు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని ప్రజలను,బి ఆర్ ఎస్ పార్టీ నీ, పార్టీ కార్య కర్తల ను పట్టించు కోక పోవడం తో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో జీవశవం లా ఉన్న బిఆర్ఎస్ పార్టీ అండదండలతో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో జూపల్లి కృష్ణారావు "హవా " ను తట్టుకొని సర్పంచ్లుగా పోటీ చేసేందుకు ఎవరు కూడా సంసిద్ధులు గా లేక పోవుతుండడం ప్రస్తుతం కొల్లాపూర్ లో కొనసాగుతున్నది.

# దేశ వ్యాప్తంగా కులగణన చేయాలి: సిపిఐ రాష్ట్ర నాయకులు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి

దేశంలో ఎవరి జనాభా ఎంత ఉందో తక్షణమే కులగణన చేయాలనీ భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కుంట్లూరు శాఖ మహా సభ సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సహాయ కార్యదర్శి మరియు మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరిసింగ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ మహాసభకి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారీ మరియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాది రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరు అయ్యారు. సిపిఐ పార్టీ జెండాని రవీంద్ర చారీ ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ.భూర్జువ రాజకీయ పార్టీలు ఏ రోజు కూడా పేద ప్రజల సంక్షేమం గురించి ఆలోచించకుండా కేవలం ప్రజలని ఓట్లు వేసే యాంత్రాలాగా మాత్రమే ఉపయోగించుకుంటు 78 ఏళ్ళు పబ్బం గడిపాయని అన్నారు. ఇన్నేళ్ల స్వాతంత్ర భారతదేశంలో ఎవరి జనాభా ఎంత ఉన్నారో తెలియని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం వెంటనే దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టి ఎవరి జనాభాకీ దమాషా ప్రకారం వారికీ వాట ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న బిసిలకి 42 శాతం వాటా ఇవ్వాలని రాష్ట్ర కమిటీ చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.కూలి పని చేసుకొని బతికే నిరు పేదలని విద్య, వైద్యం పేరు మీద విద్య, వైద్య సంస్థలు పేదల రక్తాన్ని తాగుతున్నాయని భారత రాజ్యాంగంలో ఉచిత విద్య, వైద్యం అందించాలని ఉన్నప్పటికీ అదే రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన పాలకులు మాత్రం వాటి పేరు మీదనే కోట్ల రూపాయలు సంపాదిస్తూ ప్రజల సంక్షేమం మర్చిపోయారని మండిపడ్డారు.ఉప్పు, పప్పు, నూనె, చింత పండు ఇలా నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకి అందుబాటులో లేకుండా పోయాయని. కనీసం ప్రాణాలు కాపాడే మెడిసిన్ సైతం పేదోళ్ళకి అందుబాటులో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం



చేశారు.పాలకులు ఇప్పటికైనా సామాన్య జనాలకి కావాల్సిన కనీసం అవసరాలు కూడు, గూడు, బట్ట అందించాలని,పేద ప్రజలకి సొంత ఇళ్ళు అనేది పెద్ద కళ ఆ పేదోళ్ల సొంత ఇంటి కల నెరవేరాలంటే కుంట్లూరు రెవెన్యూ పరిధి రావి నారాయణరెడ్డి భూ పోరాట కేంద్రంలో ఫేస్ 3 లో ఇండ్లు లేని నిరు పేదలు వేసుకున్న గుడిసెల స్థలంలో సొంత ఇంటిని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంద ఏళ్ళు పూర్తి చేసుకున్న సిపిఐ పార్టీ తరుపున ప్రతి ఒక్కరు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ మహా సభ సందర్భంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) కుంట్లూరు శాఖని ముత్యాల యాది రెడ్డి ప్రకటించారు.సిపిఐ కుంట్లూరు శాఖ కార్యదర్శి గా బానోత్ బిచ్చు నాయక్ ని సహాయ కార్యదర్శులుగా రాం రెడ్డి మరియు సామ కొండల్ రెడ్డి ని కార్యవర్గ సభ్యులుగా పద్మ, లక్ష్మమ్మ, రమేష్ తదితరులని ఏకీగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు చిత్ర శేఖర్ ప్రజా నాట్య మండలి గణేష్ విద్యార్థి నాయకులు పేరాల గోపి, సైదులు, కుంట్లూరు శాఖ సభ్యులు అనసూయ, రాజు, రవళి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ బోనాలు...

కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రంలో మాల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి బోనం ఎత్తుకొని డప్పు చప్పుల తో శివశక్తుల పూనకాలతో, బైండ్ల పూజారులతో పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అందరిని చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నక్క అంజయ్య, న్యాత రమేష్, చిట్యాల కొమరయ్య, న్యాత జీవన్, నక్క దామోదర్, సంపత్, న్యాత రాజేందర్, కొంపెల్లి నరేష్, మీసాల రవీందర్, న్యాత అనిల్, న్యాత పోచయ్య ,న్యాత రాజేశం న్యాత సాగర్, మండాల కనకయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జయ సూర్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్: జంగయ్య

మునగనూరు పరిధిలోని శ్రీ జయ సూర్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్ గా జంగయ్య ఎన్నికయ్యారు.

1)%లా%. జంగయ్య ( ప్రెసిడెంట్)
2) %వీ%. సతీష్ (జనరల్ సెక్రటరీ)
3) %వీ%. రమేష్ శంకర్ (ట్రెజరర్)
4)%ఎ%. బాలాజీ (వైస్ ప్రెసిడెంట్ )
5) %ఎ%.ఉపేందర్ రెడ్డి (వైస్ ప్రెసిడెంట్)
6)%జీ%. వెంకన్న (జాయింట్ సెక్రెటరీ)
7) %ఎ%. లక్ష్మణ్ (జాయింట్ సెక్రెటరీ) నఅసోసియేషన్ కార్యవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు కార్యక్రమంలో.బొక్క రవీందర్ రెడ్డి 14 వ వార్డు మాజీ కౌన్సిలర్,మోహన్ గుప్త ,వేముల అమరేందర్ రెడ్డి, వంగేటి సంజీవరెడ్డి పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు .





# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గౌడ సంఘం నాయకులు...



గౌడ సంఘ సమావేశం లో నిర్ణయించిన మేరకు కొల్లాపూర్ గౌడ సంఘం నాయకులు మరణించిన గీతా కార్మికుడి కుటుంబానికి సంఘం తరఫున ఆర్థిక సహాయం ను అందజేశారు. కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లి గ్రామ నివాసి గౌడ సంఘం సభ్యుడు గీత కార్మికుడు పందిరి శివయ్య గౌడ్(55) అనారోగ్యం తో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ గౌడ సంఘం నాయకులు గత సంవత్సరం గౌడ సంఘ సమావేశాలలో నిర్ణయించిన విధం గా చనిపోయిన గౌడ సంఘం సభ్యుడు గీత కార్మికుడు పందిరి శివయ్య గౌడ్ కుటుంబానికి కొల్లాపూర్ గౌడ సంఘం తరఫున సంఘం అధ్యక్షుడు తమటం కృష్ణయ్య గౌడ్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భం గా కొల్లాపూర్ గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూమాచినేనిపల్లి గౌడ సంఘ సభ్యులకు, మృతి చెందిన శివయ్య కుటుంబానికి కొల్లాపూర్ గౌడ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం గా ఉండాలని మృతుడు పందిరి శివయ్య గౌడ్ కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ను కల్పించారు. ఈ కార్యక్రమం లో కొల్లాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు తమటం శేఖర్ గౌడ్, బాల గౌడ్, తిరుపతయ్య గౌడ్, బాలస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం: కొత్త కురుమ మంగమ్మ

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని తొర్రూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో



ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, మరియు తుర్క యంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సబ్ అధ్యక్షురాలు. (మాజీ సర్పంచ్.). కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ ఈరోజు.ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కొత్త కురుమ మంగమ్మ అన్నారు.

# మెయింటెనెన్స్ లేక నిరుపయోగంగా మారిన పుట్ ఓవర్ బ్రిడ్జ్..... బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ పలు రహదారిలో పాదచారుల భద్రతకు నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి యొక్క లోపాల సమస్యలను బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా



కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ గారు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ గారు మాట్లాడుతూ సిటీలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిరుపయోగంగా మారుతున్నాయి అన్ని అన్నారు.కొన్ని ప్రాంతాల్లో లిఫ్ట్ లు, ఎస్కలేటర్లు లేకపోవటం, కొన్నింటిలో ఎస్కలేటర్లు, లిఫ్ట్ ఉన్నా.. అవి పనిచేయకపోవడం సిగ్నచేటు అన్ని అన్నారు. కొన్నిచోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు బస్టాండ్లకి దూరంగా ఉండటం, కొన్నింటిని తాగుబోతులు,భిక్షాటకులు అడ్డాగా మార్చుకోవడంతో వాటి మీదుగా వెళ్లేందుకు జనాలు భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని చోట్ల మెట్లు సరిగ్గా లేక కిందపడతామేమోనని భయంతో వెళ్లేందుకు జనం జంకుతున్నారు అన్ని అన్నారు.ప్రస్తుతం సిటీలో 208 మించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఉన్నప్పటికీ.ఈ ఉన్న కొన్నింటిని కూడా సరిగా మెయింటెనెన్స్ చెయకపోవడం చాలా బాధాకరం అన్ని అన్నారు.ఇది జీహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యమా లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా అన్ని అన్నారు.కొన్ని చోట్ల ఎస్కలేటర్లు, లిఫ్ట్ ఉన్నా అవి పని చెయకపోవడంతో మెట్లు ఎక్కి దిగేందుకు జనం ఇబ్బందులు పడుతున్నారు అన్ని అన్నారు.దీంతో రోడ్డుపై వెహికల్స్ రద్దీ ఎక్కువగా ఉన్నా రిస్క్ చేసి మరీ రోడ్డు దాటే పరిస్థితి ఏర్పడింది.ఫుట్ఓవర్ బ్రిడ్జి నిర్వహణ చాలా దారుణంగా ఉంది.అలాగే ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోవడంతో ముక్కు మూసుకొని నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్ని పాదచారులు చెబుతున్నారు అన్ని అన్నారు. ఇకనైనా జీహెచ్ఎంసి అధికారులు, ప్రభుత్వం మేలుకొని ఈ యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా పనిచెయండి అన్ని లేని పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్,నవీన్, రంజిత్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు

# సర్వ విఘ్నోప శాంతమూర్తి!

**‘ఓం గణానాం త్వా గణపతిగ్ం
హవామహే కవిం కవీనా ముపమశ్ర వస్తమమ్
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత
ఆ నః శృణ్వన్నూతిభిస్సీద సాదనమ్.
ఓం మహా గణపతయే నమః.
– గణపతి స్తోత్రం**

‘దేవగణాలకు అధిపతివైన గణపతీ! నిన్ను స్తుతిస్తూ ఆహ్వానిస్తున్నాం. మేధావులలో మేధావిగా, ఉన్నతులలో అత్యున్నతమైన వాడివిగా, వేదాలకు ఆద్యునివిగా నిన్ను ఆరాధిస్తున్నాం. మా వినతులను ఆలకించి మమ్ము కటాక్షించ వలసిందిగా ప్రార్థిస్తున్నాం. నీకు నమస్కారం...’
ప్రస్తుత శ్వేత వరాహ కల్పంలో పేర్కొన్న విధంగా వినాయకుని పుట్టుక భాద్రపద శుద్ధ చవితి రోజున జరిగింది. పార్వతీదేవి తను అభ్యంగన స్నానం చేస్తూ, శరీరంపై ఉన్న మట్టితో చేసిన ఆకృతికి ప్రాణం పోసింది. అతనిని ద్వారానికి కాపలా పెట్టడం, అది తెలియక వచ్చిన శంకరుడు, తనను అడ్డగించిన ఆ బాలుని తలను ఖండించడం, తిరిగి పార్వతి ప్రార్థనను అనుసరించి గజముఖాన్ని అమర్చి ప్రాణం పోయడం... వినాయకుని పుట్టుక ఇతివృత్తంగా చెప్పబడింది. అందుకే, భాద్రపద శుద్ధ చవితిని వినాయకుని పుట్టిన రోజుగా జరుపుకుంటున్నాం. అలాగే, భాద్రపద బహుళ చతుర్థిని ఆయనకు గణాధిపత్యం లభించిన రోజుగా జరుపుతున్నాం.

**పుట్టుకలోనే పృథ్వీతత్తం!**

పార్వతీ దేవి శరీరపు మట్టినుండి వినాయకుడు ఆవిర్భవించాడు. ఈ కారణంగా వినాయకుని అర్చన సమయంలో ‘మట్టి విగ్రహాన్ని’ అర్చించడమే ఉత్తమంగా శాస్త్రాలు చెబుతున్నాయి. పార్థివ (మట్టి) గణపతిని పార్వతికూడా శ్రావణ శుద్ధ చతుర్థి నుండి భాద్రపద శుద్ధ చతుర్థి వరకు అర్చించినట్లుగా ‘గణేశ పురాణం’లో పేర్కొన్నది. అంతేకాక, గణపతిది పృథ్వీ తత్త్వం. కాబట్టి, మట్టి విగ్రహాన్నే ఆరాధించాలని పురాణాలు చెపుతున్నాయి. ‘ఆదౌ పూజ్యో గణాధిపః’. ఏ శుభ కార్యం సంకల్పించినా కార్య నిర్వహణలో ఎదురయ్యే విఘ్నాలను తొలగించే వానిగా ముందుగా వినాయకుడిని అర్చిస్తుంటాం. అతడే అగ్రపూజలు అందుకోవడం సంప్రదాయంగా వస్తున్నది. సృష్టి కార్యాన్ని ప్రారంభించే సమయంలో బ్రహ్మ ముందుగా గణపతిని పూజించినట్టు ఋగ్వేదాన్ని ఉదహరిస్తూ చెపుతారు. పురాణాల ప్రకారం విజ్ఞానానికి, తేజస్సుకు ప్రతీకగా గణపతిని చెపుతారు. పంచమ వేదంగా ప్రసిద్ధమైన ‘మహాభారతాన్ని’ వేద వ్యాసుడు చెపుతుండగా గణపతి లిఖించాడని చెప్పబడింది.

**సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపం**

గణం అంటే సమూహం. గణాలతో నిండి వున్న ఈ సమస్త విశ్వానికి అధిపతి గణపతి. అలాగే, అహంకారానికి ప్రతీక అయిన ‘ఎలుక‘ను శాసించి వాహనంగా చేసుకున్న గణపతిని, మహా గణపతి, హరిద్రా గణపతి, స్వర్ణ గణపతి, ఉచ్ఛిష్ట గణపతి, సంతాన గణపతి, నవనీత గణపతి అని 6 రూపాల్లో పూజిస్తారు. ‘గణపతి అథర్వ శీర్షం’ ఆయన్ని పరబ్రహ్మగా చెపుతుంది. ‘నమస్తే గణపతయే... నీ ముందు అహంకార రహితమైన నా మనస్సును సమర్పిస్తున్నాను. హే గణపతీ! ఏదైతే సనాతనమో, ఏదైతే ఆది అంత్యాలు లేనిదో, అనిర్వచనీయమో, భావానికీ శబ్దానికీ అతీతమైందో ‘అది‘ నీవే అయి ఉన్నావు. అన్నింటికీ కర్తవు, ధరించే వానివి, లయం చేసుకునే వానివి నీవే. నీవే బ్రహ్మమూ, సత్యానివీ. నీకు నమస్కరిస్తున్నాను. సకల వాక్సంబంధిత శక్తివి, జ్ఞానమూర్తివి, ఆనంద మయునివి నీవే. పరబ్రహ్మం, శాశ్వతమైన వానివి నీవే. ప్రత్యక్ష పరబ్రహ్మవూ నీవే. నీవే జ్ఞానానివి, నీవే విజ్ఞానానివి’ అంటున్నది ‘గణపతి అథర్వ శీర్షోపనిషత్తు’.



ఏకదంతుడు, నాలుగు చేతులలో పాశం, అంకుశం, దంతం (ఇది ఏనుగు దంతం, త్యాగానికి ప్రతీక), అభయ ముద్రను ధరించిన వాడు, ఎలుక వాహనాన్ని కలిగినవాడు, పెద్ద పొట్టను కలిగి వున్నవాడు, చాటల లాంటి చెవులను కలిగిన వాడు, రక్తవర్ణ వస్త్రాలను ధరించినవాడు, ఎర్రనైన సుగంధాలను పులుముకున్న శరీరం కలిగినవాడు, ఎర్రని పుష్పాలతో చక్కగా పూజింపబడేవాడు, భక్త కోటిపై అమితమైన అనుకంప (దయ) కలిగినవాడు ఎవరోకాదు, గణపతియే. ఇంతేకాదు, భగవంతుడైనవాడు, ఈ జగత్తుకు కారణమైనవాడు, అచ్యుతుడు (జారిపోని వాడు), సృష్టి ఆదిలోనే ఆవిర్భూతుడు, ప్రకృతి పురుషులకు కూడా పరమమైనవాడు ఇన్ని రకాలుగా ఎవరైతే ఉన్నాడో... ఆ మహా గణపతిని నిత్యం ఎవరైతే ధ్యానిస్తారో, వారు యోగులలో శ్రేష్ఠులుగా చెప్పబడతారు.

**ధర్మార్థ కామమోక్షాలకు ప్రతీక!**

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే?**

తెలుపు స్వచ్ఛతకు, సత్త్వగుణానికి చిహ్నం. ఆకాశమంతటా నిండి వున్నవాడు. సర్వవ్యాపకత కలిగినవాడు. చంద్రుని వంటి లేదా స్వచ్ఛమైన వర్ణం (యశస్సు) కలిగినవాడు, కాలస్వరూపుడు. నాలుగు దిక్కులను భుజాలుగా కలిగినవాడు. అవి శక్తికి నిదర్శనాలు. కాబట్టి, సృష్టిని ధరించి, భరించగలిగిన వాడు గణాధిపతి. నాలుగు భుజాలూ ధర్మార్థ కామమోక్షాలకు ప్రతీక. నిర్మలమైన (సంతుష్టమైన) ముఖం కలవాడు. తనను ధ్యానించడంతోనే అన్ని అడ్డంకులు తొలగిపోతాయి. అతనిని అద్భుత మూర్తిగానే కాక ఆద్యమూ, సర్వవ్యాపితమూ, సర్వజ్ఞానయుతమూ, సర్వశక్తి సమన్వితమూ అయిన అనంత శక్తిని సకల విఘ్నాలు శాంతింపచేయడానికి ప్రార్థించే విధానమిది. ఇది మన సంస్కృతిలోని ఉదాత్తతను తెలుపుతుంది.

**ఆ విజయం వెనుక...**

వినాయకుడు, కుమారస్వామి ఇరువురూ శివపార్వతుల సంతానం. వారిలో ఒకరిని గణాలకు అధిపతిని చేయాలని భావించారు. పిల్లలిరువురూ ఆ పదవి తమకే కావాలని కోరుకున్నారు. అంతర్గతమైన స్పర్ధ వారిమధ్య నెలకొన్నది. అంతర్గత వైరుధ్యాలు, స్పర్ధలు బయటకు రావాలి, వాటిని మూలలలో పరిష్కరించుకోవాలి. దానితో శాంతి అభ్యుదయం కలుగుతుంది. సాధారణంగా తల్లి బలహీనుని ఆదరిస్తుంది. తండ్రి సమర్థుని వైపు చూస్తాడు. పార్వతికి గణపతిలోని లోపాలు తెలుసు కాబట్టి, అతనికి ఈ పదవి రావాలని అనుకున్నది. శివునికి కుమారస్వామి సామర్థ్యం తెలుసు కనుక, అతనికి ఈ పదవిని ఇవ్వాలనుకున్నాడు. ఎవరైనా తమ సత్తా నిరూపించుకొని పొందాల్సిన పదవిని అందుకు విరుద్ధంగా ‘పంచడం’ సమంజసం కాదు. అయాచితంగా వచ్చిన ఏ ఫలితమైనా విలువను పొందదు. స్పర్ధతో తమ అర్హతను నిరూపించుకోవడం ద్వారా స్థాయి ఉన్నతీకృతమవుతుంది. శ్రేష్ఠత గుర్తింపును, అంగీకారాన్ని పొందాలి. అందుకే, ఆ ఆదిదంపతులు ఆలోచించారు. వారికి ఒక పరీక్షను పెట్టారు. ముల్లోకాలలో ఉన్న పుణ్యనదులలో మూడుసార్లు స్నానం చేసి ముందుగా ఎవరు వస్తారో వారికే గణాధిపత్యాన్ని ఇస్తామన్నారు. వెంటనే కుమారస్వామి తల్లిదండ్రులకు నమస్కరించి తన నెమలి వాహనంపై తీర్థయాత్రలకు వెళ్ళాడు. వినాయకుడు మాత్రం కండ్లు మూసుకొని ధ్యానించాడు. ఆ స్ఫురణతో, అంకిత భావంతో, సమర్పణా భావనతో తల్లిదండ్రులకు ముమ్మార్లు భక్తితో ప్రదక్షిణం చేసి సాష్టాంగంగా నమస్కరించాడు. దానితో అతనికి ముల్లోకాలలోని నదులలో స్నానం చేసిన ఫలితం వచ్చింది. అలా గణాధ్యక్షుడయ్యాడు! దీంతో లోకానికి కుమారస్వామి కష్టించి పనిచేసే విధానం, గణపతి బుద్ధి కుశలత, చురుకుదనాలు నిరూపితమైనాయి. ఇవాళ భౌతిక విజయాలకు ఈ రెండూ అవసరమే. అలాగే, ఆధ్యాత్మిక సాధనలో కష్టమైనా సాధన చేయడం తప్పనిసరి. కనుక, అవరోధాలను అన్నింటినీ దూరం చేసుకోవాలి. అందుకు గణపతే శరణ్యం! ఈ పండుగలోని పరమార్థాన్ని, గణపతి తత్తంలోని అంతరార్థాన్ని తెలుసుకొని నిత్య జీవితంలో చురుకుగా ఉండటం, సృజనాత్మకంగా పనిచేయడం, సమర్థతను ప్రదర్శించుకోవడం వంటి వాటివల్ల ఐహిక ఆధ్యాత్మిక మార్గాలలో మనం విజయం సాధించగలుగుతాం. అందుకే, ఎప్పుడూ వచ్చే వినాయక చవితి అయినా, ఎప్పటికపుడు కొత్తగా ఆరాధించడం ద్వారా ఆత్మసంతృప్తిని పొందుతాం.

**సకల విద్యలు, సంపదలు!**

ఐహిక కార్యంలో విజయమైనా, ఆధ్యాత్మిక లక్ష్యం చేరుకోవాలన్నా రెండు ప్రధానాంశాల తోడ్పాటు మనకు కావాలి. ఒకటి బుద్ధి, రెండవది సిద్ధి. విచక్షణ కలిగి, వివేచన చేయగలిగిన ‘బుద్ధి’ని సాధించిన వ్యక్తికి కార్య‘సిద్ధి‘ కలుగుతుంది. ఈ రెంటినీ అనుగ్రహించ గలిగిన దైవమే వినాయకుడు. ఎవరు ఇవ్వగలరు? ఉన్నవాడే ఇవ్వగలుగుతాడు. అందుకే, వినాయకునికి ఇరువురు భార్యలను చూపించారు. వారే బుద్ధి (సరస్వతికి ప్రతీక), సిద్ధి (లక్ష్మికి ప్రతీక). గణేశుడి ఆరాధనవల్ల సాధకునికి కలిగే ప్రయోజనాలు కూడా రెండు. ఒకటి క్షేమం. రెండవది లాభం. ఈ రెంటినే ఆయనకు ఇరువురు కుమారులుగా సూచించారు.

# రాధాకృష్ణుల సేవాభాగ్యం



రాధాకృష్ణులు వేర్వేరు కాదని, శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన ‘హ్లాదినీ శక్తి’ స్వరూపమే ఆమె అని ‘శ్రీ చైతన్య చరితామృతం’ వెల్లడించింది. సుమారు 5,000 సంవత్సరాల కిందట భగవంతుడు భూమ్మీద అవతరించి తన లీలలను ప్రదర్శించినప్పుడు రాధారాణి కూడా ఆవిర్భవించింది. ఒకనాడు వృషభాను మహారాజు యమునా నదీతీరాన స్నానానికి వెళ్లాడు. నదిలో ఒక బంగారు పద్మం తేలియాడుతూ వేయి సూర్యుల కాంతితో ప్రకాశిస్తూ కనిపించింది. వెంటనే నదిలోకి దిగి దాని దగ్గరకు వెళ్లగా, అందులో ఎంతో అందమైన, ప్రకాశవంతమైన ఒక పాపను చూశాడు. ఆ పాపను ఇంటికి తీసుకువచ్చి తన భార్యయైన కీర్తిదకు చూపించగా, ఆమె పరమానందభరితురాలైంది. సంతానం లేని ఆ దంపతులు ఆ పాప ను అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. కానీ, ఆ పాప ఎన్ని రోజులైనా కళ్లు తెరువకపోవటంతో వారు చాలా బాధపడ్డారు. నారదముని సలహాతో ఆమె పుట్టినరోజు సంబురాలను ఎంతో ఘనంగా ఏర్పాటుచేశారు. ఆ వేడుకలకు ఆహ్వానం పొందిన నందమహారాజు దంపతులు కూడా కృష్ణబలరాములతో కూడివచ్చారు. అప్పుడు చిన్ని కృష్ణుడు నేల మీద పాకుతూ ఆ ఉయ్యాల దగ్గరికి వెళ్లి రాధారాణిని చూడటంతోనే ఆమె కళ్ళు తెరిచింది. ఆమె తదేకంగా శ్రీ కృష్ణుడినే కొంచెం సేపు చూస్తుండి పోయింది. రాధారాణి కళ్ళు తెరుచుకోవడంతో వృషభాను, కీర్తిద దంపతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అక్కడున్న వారంతా అది చూసి ఆనందపరవశులయ్యారు.పద్మపురాణం, పాతాళకాండలో శ్రీమతి రాధారాణి సర్వోన్నత శ్రేష్ఠ స్థానాన్ని గురించిన వివరాలున్నాయి. రాధారాణి శ్రీ కృష్ణునకు అత్యంత ప్రియతమురాలు. ‘రాధాకుండం’ అనే కొలను కూడా అత్యంత ప్రియమైంది. గోపికల్లో రాధయే శ్రీ కృష్ణునకు పరమ ప్రియురాలు. రాధారాణియే శ్రీకృష్ణుని పట్టమహిషి అని కూడా ‘బృహత్ గౌతమీయ తంత్రం’ పేర్కొన్నది. దివ్య దేవతా స్వరూపిణి అయిన రాధారాణి శ్రీకృష్ణుని అర్ధాంగి. లక్ష్ములలో ఆమెయే ప్రధానురాలు. సర్వాకర్షకుడైన భగవానుని ఆకర్షించే సమస్తాకర్షణలూ ఆమెలో ఉన్నాయి. ఆమెయే దేవదేవుని ఆది అంతరంగశక్తి. శ్రీ మద్భాగవతంలో శ్రీ శుక మునీంద్రులవారు ‘రాధ’ అనే నామాన్ని ప్రస్తావించిన వైనం ‘దశమస్కంధం’లో (10.30.28) చూస్తాం. ‘అనయారాధితో నూనం భగవాన్ హరిరీశ్వరః’ అనే ఈ శ్లోకంలోని ‘ఆరాధితః’ అనే మాట రాధారాణిని సూచించేదని శ్రీల విశ్వనాథ చక్రవర్తి ఠాకూరుల వారు తమ భాష్యరచనలో తెలిపారు. శ్రీ కృష్ణుని ఆరాధనకు ప్రతిరూపమే శ్రీమతి రాధారాణి. శ్రీ కృష్ణుని సేవించటంలోనే ఆమె ఎంతో ఆనందాన్ని పొందుతుంది. నిత్యం ఆ దేవదేవుని సేవలో నిమగ్నులై ఉండే లక్ష్మీదేవి, గోపికలకు సైతం రాధారాణియే మూలాధారం. ఈ విషయాన్ని ఆచార్య బలదేవ విద్యాభూషణుల విరచితమైన ‘వేదాంత శ్యమంతకం’ వెల్లడించింది.‘సమస్త అవతారాల్లో ఏ విధంగా శ్రీకృష్ణుడే స్వయం భగవంతునిగా పరిగణించబడుతాడో, అదేవిధంగా లక్ష్మీదేవి సమస్త అవతారాలకు శ్రీమతి రాధారాణియే ఆదిమూలమై ఉన్నది’ (వేదాంత శ్యమంతక (2.37). కనుక, భక్తిమార్గంలోకి ప్రవేశించిన వారందరికీ రాధారాణి చరణాశ్రయమే సర్వశ్రేయస్కరం. ఆమె కృపలేనిదే శ్రీ కృష్ణుని సమీపించడం అసాధ్యం. అందుకే, భక్తులు ముందుగా రాధారాణి కృపను అర్థిస్తారు. తల్లి అనుగ్రహిస్తే తండ్రి తేలిగ్గా ప్రసన్నుడైనట్లు శ్రీకృష్ణుడు వెంటనే వారిని కరుణిస్తాడు. ‘రాధాకృష్ణుల సేవాభాగ్యాన్ని’ అనుగ్రహించమని ప్రార్థించే సులభమైన మార్గమే ‘హరేకృష్ణ’ మహామంత్రం. ఇందులోని ‘హరే’ అనే నామం సైతం శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన రాధారాణిని సూచిస్తుంది. ‘హరేకృష్ణ’ మంత్రాన్ని నిత్యం జపించడం వల్ల కలి కల్మషాల నుంచి విముక్తులమై, రాధాకృష్ణుల అనుగ్రహాన్ని తప్పక పొందగలం.

# సంసార వృక్షఫలం మోక్షమే!



భగవంతుడు ఈ శరీరాన్ని ఎందుకిచ్చాడనే అసహనంతో ప్రశ్నించేవాళ్లు చాలామంది ఉంటారు. ఈ శరీరం అనేది లేకపోతే ఏ కష్టాలూ ఉండవని వారి తలంపు. అటువంటి వారికి శరీరం విలువ తెలియదనే చెప్పాలి. జన్మలలో మానవజన్మ ఉత్తమమైంది. నిజానికి భగవంతుడు జీవులను ఉద్దేశించి ‘మీకే జన్మ కావాలని’ అడిగితే ఆయనను ‘మానవజన్మ ఇమ్మని’ కోరుతాం. ఆశ్చర్యం ఏమంటే, భగవంతుడు మొదట మానవుడినే సృష్టించినట్లు వేదాది గ్రంథాలు చెబుతున్నాయి. ‘యః ఈశే అస్య ద్విపదః చతుష్పదః (23-3)’ అన్నది యజుర్వేదం. రెండు పాదాలుగల ఉత్తమజన్మ మానవజన్మే. ఆ తర్వాతనే నాలుగు పాదాలు, అంతకంటే ఎక్కువ పాదాలుగల జన్మలు కలిగాయి. జీవకోటికి సుఖదుఃఖాలు అనుభవించడానికే సృష్టి ఉద్దేశితమైంది. మానవ శరీరం సృష్ట్యాదిలో భగవంతుని కరుణతో అయాచితంగా లభించిందే. బుద్ధిమంతులైన మానవులు సృష్టిగతమైన ఈ రహస్యాన్ని తెలుసుకొని వ్యవహరిస్తారు. మానవ శరీరం ఎంతో పుణ్యం చేస్తేగాని లభించదని మనందరికీ తెలుసు. కానీ, మొదట అయాచితంగా భగవంతుడు దాన్ని మనకు ఇచ్చిన విషయమే మన గ్రహింపులోకి రాదు. భగవంతుడే సృష్టికర్త. అతడు యజుర్వేదంలో (స ఓతశ్చ ప్రోతశ్చ విభూః ప్రజాసు. 32-8) చెప్పినట్లు అన్నింటిలోను ఓత ప్రోతమై ఉన్నాడు. ఇక్కడ ‘అన్ని’ అంటే సర్వ పదార్థాలని భావించాలి. మరి, సృష్టికంటే ముందు ‘అతడొక్కడే ఉన్నాడా? అతనిలో ఏమీ లేవా?’ అనే ప్రశ్న కలుగుతుంది. దానికి సమాధానం ‘ఛాందోగ్యోపనిషత్తు’లో ఉంది. ‘సదేవ సౌమ్యేదం అగ్ర ఆసీదేక మేవా ద్వితీయమ్’ (6-2-1). సృష్టికంటే ముందు భగవంతుడు ఒక్కడే ఉన్నాడు. అతడు అద్వితీయుడు అనే విషయం ‘సత్’ పదం వల్ల తెలుస్తున్నది. భగవంతుడు సూక్ష్మ పదార్థాలలోకెల్లా సూక్ష్మమైనవాడు. కనుకనే అంతటా వ్యాపించి ఉన్నాడు. పరమాణువులు సూక్ష్మమైనవి. అవి జ్ఞానం లేనివి. జీవులు వాటికంటే సూక్ష్మమైనవి. అవి జానం కలిగినవి. పరమాణువులకంటే, జీవులకంటేకూడ సూక్ష్మమైనవాడు భగవంతుడు. ‘ముండకోపనిషత్తు’ దీనిని ధ్రువపరుస్తున్నది. ‘సూక్ష్మాచ్చ సూక్ష్మాతరం విభాతి’ (3-1-7). సూక్ష్మమైన ప్రకృతిని నామరూప జగత్తుగా మార్చినవాడు భగవంతుడే. శరీరధారియైన జీవునికే రూపం, నామం లభిస్తాయి. నిజానికి జీవుడు అణువుకంటే సూక్ష్మమైనవాడు కనుక, అతనికి రూపం లేదు. శరీరంలోకి ప్రవేశించేంత వరకు పేరుకూడా లేదు. ఆత్మజ్ఞానం లేకపోవడం వల్ల తానే శరీరంగా భావించినప్పుడు, శరీరసుఖం కోసం కర్మలు చేస్తూ జన్మలు ఎత్తుతుంటాడు మానవుడు. కానీ, ఈ పాంచభౌతికమైన శరీరంలో తాను ఉన్నట్లు, దానికంటే భిన్నమైనట్లు, దాన్ని వదులుకోవడమే శ్రేయస్కరమైనట్లు ఎప్పుడైతే భావిస్తాడో అప్పుడు మానవుడు పురుషార్థాలపట్ల దృష్టి పెడతాడు. ‘శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్’ అనే సూక్తిని ఆకళింపు చేసుకొని ధర్మకార్యాలే తలపెడతాడు. పరోపకార కర్మలకే ప్రాధాన్యమిస్తూ, యథోచితంగా లభించిన సంపదతో జీవితాన్ని కొనసాగిస్తూ, సుఖాలను అనుభవిస్తూ పరమ పురుషార్థమైన మోక్షం వైపు సాగుతాడు. మనం ఎప్పుడైతే నిష్కామబుద్ధితో కర్మలు చేస్తామో అప్పుడే ప్రకృతి బంధనాలనుంచి బయటపడగలుగుతాం. కర్మనే మనల్ని బంధిస్తుంది. అదే తిరిగి మనలను మోక్షం వైపు మళ్లిస్తుంది. ‘కర్మ వై చిత్ర్యాత్ సృష్టి వైచిత్ర్యమ్’ (సాంఖ్యం? 6-46). కర్మ వైచిత్రివల్లే ఈ విచిత్రమైన సృష్టి రచన జరిగింది. ఎప్పుడైతే కర్మబంధనాల నుంచి మనకు విముక్తి లభిస్తుందో, అప్పుడే విశ్రాంతి లభిస్తుంది. నదులు ప్రవహిస్తూ సముద్రాన్ని చేరి నామరూపాలు విడిచి కనిపించకుండా పోయినట్లుగా, జ్ఞానికూడా నామరూపాలను విడిచి, పరాత్పరుడైన భగవంతున్ని చేరుకొంటాడు. ఇది నిష్కామకర్మ యోగం వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. అటువంటి యోగి తన యోగాగ్నిలో కర్మలను దగ్ధం చేసుకోగలుగుతాడు. సంసార బంధనాలనుంచి బయటపడి మోక్షస్థితిని చేరుకొంటాడు.



# కైకేయిలో అంత స్వార్థమా?

**రామాయణంలో కైకేయి తన భర్త (దశరథుడు)ను కోరరాని వరాలు కోరడం న్యాయమేనా? తన కొడుకు (భరతుడు) మనసు తెలుసుకోకుండా స్వార్థబుద్ధిని చూపడం ఎంతవరకు ధర్మం?**

రామాయణం ఆత్మ ప్రధాన కావ్యం. రాముడు సాక్షాత్తు శ్రీమహా విష్ణువు. ఈ అప్రమేయ తత్త్వాన్ని మానవులు తెలుసుకునేందుకే ‘కైకేయి పాత్ర’ చక్కగా ఉపయోగపడింది. కైకేయి చేసిన ‘రామ పట్టాభిషేక భంగం’ అనేది పైకి తప్పు వలె కనిపించినా అది లోక శ్రేయస్సుకు జరిగిన మహోపకారంగానే భావించాలి. ఈ విషయం శ్రీరామునికీ తెలుసు కనుకనే చిన్నమ్మను తప్పు పట్టలేదు. ఇంకా, ఎక్కువగానే గౌరవించాడు. మంథరకూడా దేవతలతో ప్రేరేపితమైందే. దీని వెనుక ‘రావణాసుర వధ’ అనే ఒక బృహత్ కార్యం దాగి వుంది. ఇది జరగాలంటే, రాముడు అయోధ్యను విడిచి వెళ్లక తప్పదు. ఇంతేకాదు, దట్టమైన అడవులున్న అయోధ్య పరిసర ప్రాంత ప్రజలు ఆటు క్రూరమృగాలతోనూ, ఇటు రాక్షసులతోనూ పీడింపబడుతూ వున్నారు. ‘దుష్ట శిక్షణ- శిష్ట రక్షణ’కు రామ వనవాసం అనివార్యం. అసలు, ‘కైకేయి వరాలు’ కోరక పోతే రామాయణ కావ్యమే లేదు. అయోధ్య నుండి రాముడు బయటకు వెళ్లడానికి బలమైన కారణంగా ‘కైకేయి ఉదంతాన్ని’ పేర్కొనాలి. ఆమెకూ తెలుసు ‘రాముడు తన తండ్రి మాట కాదనడని’. అందుకే, అలాంటి కోరరాని వరాలనే కోరింది. దాని వెనుక ఒక మాతృహృదయాన్ని చూపించడం గ్రంథకర్త గొప్పతనం. ఎంతమంది చెప్పినా కైకేయి తన పట్టుదల వదలలేదు. ‘నువ్వు వరాన్ని ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని’ దశరథుడిని బెదిరించింది కూడా. తల్లిని వారించే శక్తి ఒక్క భరతుడికి మాత్రమే ఉంది. కానీ, ఆ సమయంలో అతను మేనమామల దగ్గర ఉన్నాడు. వరాలు, శాపాలు మానవ ప్రవృత్తికి సంబంధించినవే. అవి అన్నీ కర్మ సిద్ధాంతాన్ని అనుసరించే పుట్టాయన్నదీ గమనార్హం.

సత్యమేవ జయతే



# శ్రీసాయినాథుని మార్గనిర్దేశనం

సబ్‌కా మాలిక్ ఏక్.. అంటే అందరి ప్రభువు ఒక్కరే అని గొప్ప సిద్ధాంతం ప్రబోధించారు షిరిడీ సాయిబాబా. ఆయన్ని పూజించడానికి %ళా%ఎలాంటి నియమాలు అవసరంలేదు. నిర్మలమైన మనస్సుతో పూజించినవారిని కరుణిస్తానని ఆయనే స్వయంగా చెప్పారు. సాయిబాబాను గురువు, సాధువు, ఫకీరు అని ప్రియంగా పిలుచుకుంటారు భక్తులు. కుల, మతాలకతీతంగా అందరూ సమానులు అని ప్రబో ధించారు సాయినాథుడు. అందుకే ఆయన్ను ము స్లింలు, హిందువులు పూజిస్తారు. మసీదులో నివ సించిన సాయినాథుడు గుడిలో సమాధి అవడమే అందుకు నిదర్శనం. సాయినాథుడు గోధుమలను విసిరి ఆ పిండిని ఊరి పొలిమేరల్లో జల్లించి ఊరి నుంచి కలరా వ్యాధి ని తరిమివేసారు. నీటితో దీపాలు వెలిగించారు. భక్తు ల పాపకర్మలను తానే స్వయంగా కడిగేసేవారు. తన ను ఆశ్రయించిన భక్తులను ఎల్లవేళలా కాపాడే వారు. కోర్కెలు తీర్చేవారు. తన చెంతకు వచ్చినవారికి వారి కి ఇష్టమైన దేవుడి రూపంలో కనిపించేవారు. ఇలా ఎన్నో%ళా% ఎన్నెన్నో మహిమలను చూపేవారు. అయి నా కూడా సద్గురు సాయి తాను దైవం అని ఎప్పుడూ ఎక్కడా చెప్పలేదు. తనను దైవంగా కొలిచే భక్తులతో ఆయన ఎప్పుడూ తాను దైవాన్ని కాదని, తనను కేవ లం గురువుగానే భావించాలని చెప్పేవారు. ఈ జగ త్తులో దైవానికి మించినది ఏదీ లేదని భక్తులకు బోధించేవారు సాయినాథులు. అయినా ఆయనతో కలిసి జీవించినవారు సాయిబాబా సాక్షాత్తు దైవ స్వరూపులని, ఆయన సద్గురువు మాత్రమేకాదని ఆయన లీలలు సాక్షాత్తు చూశామని విశ్వసించారు. అంతేకాదు భగవంతుడిని ఏవిధంగా ఆరాధిం చాలి. భగవంతుడి పట్ల వినయ విధేయులుగా ఎలా ఉండాలో తానే స్వయంగా ఆచరించి భక్తులకు మార్గ నిర్దేశం చేశారు సాయిబాబా. సాయిబాబా తన భక్తుల కు రెండు నియమాలు తప్పకుండా పాటించాలని ఎప్పుడూ చెబుతూ ఉండేవారు. అవి శ్రద్ధ- సబూరి. ఈ రెండు లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవరుచుకో వాలని సూచించా రు. శ్రద్ధ అంటే విశ్వాసం, భక్తి, దీక్ష అని, సబూరి అంటే ఓర్పు, సాధన అని సందేశమి చ్చారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా శ్రద్ధ, సబూ రి వుంటే వాటిని పరిష్కరించుకోగలుగుతారని చెప్పే వారు. భగవంతుడు సృష్టించిన జీవరాశులన్నీ సమానమే అని చెప్పడానికి, ప్రతి దానిలో తాను ఉన్నానని చాటి చెప్పడానికి భక్తులకు ఎన్నో నిదర్శనా లు చూపించేవారు. ఏదో అవినాభావ సంబంధం ఉంటేనే ఒకర్ని ఒకరు కలుసుకుంటారు. ప్రత్యక్ష లే దా పరోక్ష సంబంధం లేకుంటే ఒకరి దగ్గరకు ఇంకొక రు రారు. కనుక అలా వచ్చిన వ్యక్తులు లేదా జంతువు లు కానీ మీ వద్దకు వస్తే నిర్దాక్షిణ్యంగా వాటిని తరిమి వేయకండి. మన వద్దకు వచ్చినవారిని ప్రేమతో ఆద రించాలి. జంతువులు అయినా అంతే. తోటి వ్యక్తుల ను, జంతుజాలాన్ని ఆదరించడం వల్ల మన సంపద లు ఏమీ కరిగిపోవు. దాహార్తితో వచ్చినవారికి తాగ డానికి నీళ్లు ఇచ్చి దాహం తీర్చాలి. ఆకలితో ఉన్నవా రికి కడుపునిండా అన్నం పెట్టాలి. కట్టుకోడానికి బట్ట లు లేక బాధపడేవారికి దుస్తులు ఇచ్చి ఆదుకో. అవస రమైనవారికి నీ ఇంటి వసారాలో విశ్రాంతి తీసుకో మని చెప్పు. ఇలా మానవ సేవ చేస్తే మాధవ సేవ చేసినట్లే. భగవంతుడు సంతోషిస్తాడు. అప్పుడు ను వ్వు భగవంతుడికి దగ్గర అయినట్లే. ఇలా సాయినా థుని బోధనలు ఎంతో ప్రబోధాత్మకంగా ఉంటాయి.



# నారద ముని సంతానం



ఆబాల గోపాలానికీ తెలిసిన మునిపుంగవుడు నారదుడు. ఎల్లవేళలా నారాయణ నారాయణ అనే మంత్రం జపిస్తూ లోకాలన్నీ తిరుగుతాడు. సనాతన ధర్మ సంప్రదాయంలో మనిషి. మనీషిగా, మహాత్ము డుగా ఉన్నతిని అందుకొని ముముక్షువుగా పరమప దంచేరి మహర్షిగా దైవత్వాన్ని పొందుతాడు. ఆజన్మ బ్రహ్మచారి అయిన నారదుడు బ్రహ్మదేవుని మానస పుత్రుడు. విష్ణు భక్తుడు. పరమశివుని ప్రియశిష్యుడు. పధ్నాలుగు లోకాలను ఇచ్ఛామాత్రంగా చుట్టిరాగల బ్రహ్మర్షి. ఆధ్యాత్మిక సాధనలో ఆయనకు ఆయనే సాటి. ఎలాంటి సంసార సంబంధమైన సమస్యలు లేకుండా ఎంతో హాయిగా తిరిగే ఆయనకు ఓ రోజు విచిత్రమైన కోరిక కలిగింది. భూలోకంలో భవసాగరా న్ని దర్శించాలన్న ఆసక్తి కలిగి విష్ణుమూర్తి దగ్గరకు వెళ్ళాడు. సంసారం మాయ అంటారు కదా! అదేంటో తెలుసుకోవాలని ఉందని తన కోరికను విష్ణుమూర్తికి తెలియజేస్తాడు. భూలోకంలో ఒక కొలను (కాకినాడ దగ్గర, సర్పవరం భావనారాయణ గుడి ఎదురుగా వున్న తటాకము) చూపించి అందులో స్నా నం చేసి రమ్మంటాడు మహావిష్ణు.

సరేనంటూ వెంటనే వెళ్ళి అందులో దిగి స్నానం చేసి వచ్చేసరికి, నారదుడు ఒక స్త్రీగా మారి, పూర్వజన్మ జ్ఞానాన్ని కోల్పోతాడు. అంతలో అటుగా వచ్చిన ఒక రాజు, స్త్రీ రూపంలో వున్న నారదుడిని చూసి మోహం చి ఆమెను వివాహము చేసుకుంటాడు. సంసార బం ధాల్లో చిక్కుకుంటాడు. వీరికి 60 మంది సంతానం కలుగుతా రు. కొన్నేళ్ళ తరువాత శత్రువులతో జరిగిన యుద్ధములో, రాజు తన 60 మంది పుత్రులతో సహా మరణిస్తారు. స్త్రీ రూపంలో వున్న నారదుడు అంతు లేని దు:ఖానికి గురవుతాడు. మరణించిన వారికి ఉత్తర క్రియలు జరిపించి తరువాత తాను పూర్వం స్నానం చేసిన కొలనులో స్నానం చేయడంతో, అతనికి స్త్రీ రూపం పోతుంది. అయి నాపుత్రులు యుద్ధంలో మరణిం చిన దు:ఖము నుంచి తేరు కోలేకపోతాడు. అప్పుడు విష్ణువు ప్రత్యక్షమై, ఇదంతా తన మాయ వల్ల జరిగిందని చెపుతాడు. నారదుడి సంతానం పేరు శాశ్వ తంగా నిలిచి వుండేలా వారు పేర్లే కాలప్రమా ణాలుగా మారి, సంవత్సరం పేర్లుగా మారుతా యని వరమిచ్చాడు. అలా నారదుడి సంతానమైన ప్రభవ, విభవ, శుక్ల , ప్రమోద, ప్రజాపతి, అంగిరస, శ్రీముఖ, భావ, యువ, ధాత, ఈశ్వర%ళా% ఇలా 60మంది పుత్రుల 60 మంది పేర్లే ఇప్పుడు మనం వుపయోగిస్తున్న సంవ త్సరం పేర్లుగా వ్యాప్తిలోకి వచ్చాయి.

# భక్తి అనేది ఓ మధురమైన భావన

**భగవంతుడి కోసం తన అనుకున్న సర్వస్వాన్నీ అర్పించటమే భక్తి. నిజమైన భక్తి అనుభవైకవేద్యమైనదే తప్ప ఇదీ అని చెప్పగలిగేది కాదు. అందుకే నిజమైన భక్తుడు నిరంతరం సాధన చేస్తూనే ఉంటాడు.**



భగవంతుడిని ప్రేమించడం భక్తికి తార్కాణం. ఆయన కోసం అశ్రులు చాచడం, ఆరాట పడటం, ఏడ్వటం, బాధ పడటం అన్నీ భక్తికి నిదర్శనాలే. భగవంతుడికి అన్నీ అర్పించడమే భక్తి. కలిమి లేముల్లో, సుఖదుఃఖాల్లో ఒకటేమిటి ప్రతిస్థితిలో, ప్రతి అవస్థలో, అన్ని వ్యవస్థల్లో, అంతటిలో భగవంతుడిని చూడగలగడమే భక్తి. అనుక్షణం అణువణువునా పరమాత్మను హృదయంలో దర్శించడం భక్తి అవుతుంది. భగవంతుడిని అనుభవించటం భక్తి. అనుభవంలోకి తెచ్చుకోవటం భక్తి.

తమ మనస్సుకు నచ్చిన ఇష్టదైవాన్ని ప్రసన్నం చేసుకునేందుకు భక్తులు తమకు తోచిన రీతిలో ప్రార్థిస్తుంటారు. మంత్రాలు పఠిస్తారు. పూజలు, జపాలు చేస్తారు. ఇంకొంతమంది కోరికలు నెరవేరడానికి ఉపవాసాలు ఉంటుంటారు. వ్రతాలు చేస్తుంటారు. ఇవన్నీ భక్తి కలిగిన వారు చేసే వివిధ సాధనా మార్గాలు మాత్రమే. అంతేకానీ పరిపూర్ణ భక్తికి ప్రతీకలు మాత్రం కావు. భగవంతుడిని ఆరాధించే కొద్దిసేపైనా ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా మనసా వాచా కర్మణా భగవంతునిపైనే మనసును లగ్నం చేసి తనను తాను భగవంతుడికి అర్పణ చేసుకోవడమే అసలైన భక్తి అవుతుంది. ఇటువంటి భక్తి అత్యంత అమోఘమైంది. భగవంతుడికి భక్తులను దగ్గర చేసేది ఇటువంటి భక్తి మార్గం మాత్రమే. భగవంతుడిని మనసా స్మరిస్తూ, అన్యథా శరణం నాస్తి, త్వమేవ శరణం మమ అని మనల్ని మనం ఆయనకు అర్పించుకోవడమే భక్తి. ఏమీ ఆశించకుండా, కేవలం ఆ సర్వేశ్వరుడిని స్మరించడమే భక్తి. రాముడిపై హనుమంతుడికి ఉండేది భక్తి. శివుడిపై నందీశ్వరునికి ఉండేది భక్తి. గురువుపై శిష్యునికి ఉండేది భక్తి. భగవంతుడి తత్వం తెలుసుకున్న వారికి భక్తి గుండెలోతుల నుంచీ పొంగుకొస్తుంది. ఆయన మీద విశ్వాసం ఉన్న వారు చేసే ప్రతీ పనిలోనూ భక్తి అంతర్లీనంగా ఉంటుంది. భక్తి అంటే భగవంతుని వద్దకు వెళ్లి మన కోర్కెల చిట్టా చదవటం కాదు. ముడుపుల పేరుతో దేవుడితో లావాదేవీలు జరపడం అంతకన్నా కాదు. ఇవన్నీ కేవలం సాధనా మార్గాలు మాత్రమే. కోర్కెల గురించి మాత్రమే సర్వాంతర్యామిని ప్రార్థించాలనుకునేవారికి అసలు భక్తితత్వం బోధపడలేదని తెలుసుకోవాలి. పరమాత్మ సర్వాంతర్యామి. ఆయనకు తెలియనిది లేదు. అలాంటి సర్వవ్యాపకుడికి మన కోర్కెలు తెలిపి, 'ఇదీ నా ఫలానా అవసరం, దాన్ని తీర్చు' అని చెప్పుకోవడం హాస్యాస్పదమే కదా! మనతోపాటు, మన భూత భవిష్యత్ వర్తమాన కాలాల్ని సృష్టించిన ఆ దేవదేవుడికి, మనకు ఏం కావాలో ఏం అక్కర్లేదో తెలియదా..?

భగవంతుడిపై అచంచల విశ్వాసం, నమ్మకం ఉండాలి. మరి భగవంతుడి గురించి ఎలా తెలుసుకోవాలి? ఎవరు చెబుతారు? అనే ప్రశ్న ఉదయించినప్పుడే ఆలోచన, సాధన మొదలవుతాయి. అవే క్రమంగా పరిశోధనగా మారతాయి. నచికేతుడి తండ్రి వాజశ్రవుడు. అతడు విశ్వజిత్ అనే యాగం చేస్తూ అందులో భాగంగా అనేక దానాలు చేస్తుంటాడు. తండ్రి చేస్తున్న దానాల్ని గమనించిన నచికేతుడు 'నాన్నా! నన్ను ఎవరికి దానం చేస్తావు?' అని అడిగాడు. యాగ పనులతో తీరికలేకుండా ఉన్న వాజశ్రవుడు పిల్లవాడి మాటలకు విసుగెత్తి 'నిన్ను యముడికి దానం ఇచ్చాను' అన్నాడు. వెంటనే నచికేతుడు తనను తాను సమర్పించుకునేందుకు యముడి వద్దకు వెళ్లాడు. యముడు పిల్లాడిని చూసి ముచ్చటపడి మూడు వరాలు ఇస్తానంటాడు. అందులో ఒక వరంగా బ్రహ్మజ్ఞానం గురించి చెప్పమంటాడు నచికేతుడు. పసిబాలుడు ఊహించని వరం కోరేసరికి ఆశ్చర్యపోతాడు యముడు. అనేక ఆశలు చూపించి అతని దృష్టి మరల్చాలని చూస్తాడు. కానీ, నచికేతుడు దేనికీ లొంగడు. తన ప్రశ్నకు సమాధానం కావాలని పట్టుబడతాడు. బాలుడి పట్టుదలకు సంతోషించిన యముడు అతడికి బ్రహ్మజ్ఞానం బోధిస్తాడు. అదే కఠోపనిషత్తుగా అవతరించి అందరికీ ఆత్మజ్ఞానాన్ని అందిస్తున్నది. ఇలా తెలుసుకోవాలన్న తపన ప్రశ్నించిన భక్తుడితోపాటు మనందరినీ తరింపజేసింది. భగవంతుని పొందడానికి భాగవతంలో శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మని వేదనం ఇలా తొమ్మిది రకాల మార్గాలు సూచించారు. ఇవే నవవిధ భక్తిమార్గాలుగా ప్రసిద్ధి. ఏ మార్గాన్ని ఎంచుకున్నా అంతిమంగా భగవం తుడి అనుగ్రహం లభిస్తుంది. నిర్మలమైన భక్తికి భగవంతుడి అందదండలు ఉంటాయి. నిశ్చలమైన భక్తుడికి స్వామి కటాక్షం తప్పకుండా సిద్ధిస్తుంది.

## దేవుణ్ని ప్రశ్నిస్తే?

భక్తి ఉన్నంత మాత్రాన ప్రశ్నించకూడదనేమీ లేదు. ప్రశ్నకు తగిన సమాధానం దొరికితే భక్తి మరింత పెరుగుతుంది. కార్యకారణ సంబంధాలను విశ్లేషించిన తరువాత ఏర్పడే భక్తిలో గాఢత ఎక్కువగా ఉంటుంది. కొడుకుకు ఏదైనా సందేహం వస్తే తండ్రిని ప్రశ్నిస్తాడు కదా! అనుమానం నివృత్తి చేసుకుంటాడు కదా! మరి జగత్తుకు తండ్రి అయిన దేవుడిని ప్రశ్నిస్తే మాత్రం తప్పేముంది. దేవుడు కూడా తనను నిలదీసే భక్తులను ఎక్కువ అనుగ్రహిస్తాడు. కత్తి పదునుతేలాలి అంటే సానబెట్టాలి. భక్తికీ అంతే! ఆటవికుడైన తిన్నడు పరమశివుడిని అంత తేలిగ్గా నమ్మలేదు. 'అసలు నువ్వెవరు?' అని ప్రశ్నించాడు. 'నీ జాడ ఎక్కడ?' అని నిలదీశాడు. భగవంతుడి జాడను తెలుసుకున్నాకే విశ్వసించాడు. పరమ భక్తుడిగా మారాడు. భాగవతం రాసిన పోతనామాత్యుడు పరమ భాగవతోత్తముడు. అయితేనేం. ఆయన దేవుడి గురించి బోలెడన్ని ప్రశ్నలు సంధించాడు.

# హనుమంతుడి పుత్రుడు మకరధ్వజుడు!





వాయుదేవుడి వరంతో అంజనాదేవి, కేసరిలకు జన్మించిన ఆంజనేయస్వామి సాక్షాత్తు పరమశివుని అవతారుడు. ప్రధానంగా రామాయణంలో శ్రీరాముని భక్తుడిగా పేరుగాంచాడు. ఇతర కొన్ని పురాణాలు, ఉపనిషత్తుల ప్రకారం ఆంజనేయస్వామికి భార్య సువర్చలాదేవి వున్న ట్టే ఆయనకు ఒక కొడుకు ఉన్నాడు. కానీ ఈ విష యం చాలామందికి తెలియదు. ఆంజనేయస్వా మి కొడుకు ఎవరు? అతని జన్మ రహస్యం%ళా% ఆం జనేయస్వామి ఆయన కొడుకును గుర్తించిన విధానం అన్నీ అద్భుతంగా జరిగిన సంఘటనలే.

రామాయణ కథ ప్రకారం సీతాదేవిని వెతక డానికి ఆంజనేయస్వామి లంకకు వెళతాడు. సీతాదేవిని అప్పగించమని ఆంజనేయస్వామి చేసిన హితబోధ రావణాసురుడికి నచ్చదు. అత ను సైన్యాన్ని పిలిచి ఆంజనేయుడి తోకకు నిప్పం టించమంటాడు. ఆంజనేయస్వామి నిప్పంటిం చిన తోకతో లంకంతా అంటించాడు. చివరకు లంక నుంచి తిరిగి రాములవారి చెంతకు వెళు తూ సముద్రంలో మునిగి తోకకున్న మంటను ఆర్పుకుని సేదతీరాడు. ఆంజనేయస్వామి సము ద్రంలో మునిగినప్పుడు ఆయన శరీరం నుంచి వెలువడిన ఒక స్వేదబిందువు జలకన్య నోటిలోకి ప్రవేశించడంతో ఆమె గర్భం దాలుస్తుంది. ఈ విషయం గ్రహించిన హనుమంతుడు సముద్రం నుండి బయటకు వెళ్ళిపోతాడు.

కొన్నిరోజుల తరువాత పాతాళరాజు మైరా వణుడి భటుల వలలో ఆ జలకన్య చిక్కుతుంది. మైరావణుడికి ఆహారంగా ఆ జలకన్యను భటులు రాజుదగ్గరకు తీసుకువెళతారు. ఈ క్రమంలోనే జలకన్య పొట్టకోసినప్పుడు ఆమె గర్భంలో ఓ వింత శిశువు కనిపిస్తాడు. ఆ శిశువు శరీరం సగ భాగం కోతిని సగభాగం చేపను పోలి ఉంటుంది. ఈవిధంగా రెండు రూపాలు కలిగి ఉన్నటువం టి ఆ జీవికి మకరధ్వజుడు అని నామకరణం చేశారు. మైరావణుడు అతన్ని ద్వారపాలకుడిగా నియమించాడు. మకరధ్వజుడు సాహసోపేత మైన యుద్ధవీరుడు.

రావణాసురుడు రాముడితో యుద్ధంచేసే సమయంలో రామలక్ష్మణులను బంధించి మైరా వణుడి కోటలో బంధించాడు. ఈ విషయం తెలు సుకున్న ఆంజనేయుడు రామలక్ష్మణులను విడి పించడానికి మైరావణపురానికి వెళతాడు. అక్క డ మకరధ్వజునితో హనుమంతుడు తలపడాల్సి న పరిస్థితి తలెత్తుతుంది. ఈ క్రమంలోనే మకర ధ్వజుని బలపరాక్రమాలను చూసి ఆంజనేయ స్వామి విస్మయానికి లోనై నీవు ఎవరి పుత్రుడవు ? అని అడుగుతాడు. మకరధ్వజుడు తాను హను మంతుడు పుత్రుడినని చెప్పగా ఆశ్చర్యపోయిన ఆంజనేయస్వామి తాను బ్రహ్మచారని చెప్తాడు. జరిగిన సంఘటనలన్నిటినీ కళ్లు మూసుకుని తన మనోనేత్రంతో హనుమంతుడు గుర్తుచేసుకు న్నాడు. అప్పుడే అతడికి తన స్వేద బిందువు జల కన్య నోటిలోకి పోవడం ద్వారా మకరధ్వజుడు జన్మించాడని భావించి, అతనిని ఆలింగనం చేసు కొని పరవశించిపోతాడు. మైరావణుని సంహ రించి రామలక్ష్మణులను విడిపిస్తాడు. మకరధ్వ జుడుని పాతాళానికి అధిపతిని చేసి రామలక్ష్మణు లను తీసుకుని వెళ్ళిపోతా డు ఆంజనే యస్వామి.

## ఆపరేషన్ కగారు నిలిపివేయాలి శాంతి చర్చలు జరపాలని. గోడపత్రిక విడుదల



ఆపరేషన్ కగారును నిలిపివేయాలని శాంతి చర్చల కమిటీ ప్రచురించిన గోడపత్రికలను నేడు శంషాబాద్ మండల కేంద్రంలో విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య గారు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు టి రామకృష్ణ ప్రభు లింగం భారతరాజు నరసింహ జిల్లా సమితి సభ్యులు కే చందు యాదవ్ నల్లగిరి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓట్ల సత్యనారాయణ మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల ఇన్సా బ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మక్బుల్ మీనాక్షి తదితరులు పాల్గొన్నారు

## 15,6,2025, రోజు శేర్లింగంపల్లిలో భారత జాతీయ మహిళా సమాఖ్య మూడవ మహాసభ టీ వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా భారత జాతీయ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎం డి ఫై మీద గారు హాజరై మాట్లాడుతూ భారత జాతీయ మహిళా సమాఖ్య నాటికి 71 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల చరిత్ర మన సమైక్యకు,ఉందని నాటినుండి నేటి వరకు మహిళా సమస్యలపై అనేక సుదీర్ఘ,పోరాటాలు నిర్వహించిన సంఘం ప్రతిరోజు ఏదో సందర్భంగా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉన్నాయి హింస హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయి కానీ పాలకవర్గాలు వైఫల్యం చెందుతున్నాయని చెప్పడం జరిగింది అట్లాగే ఈ మహాసభలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు టి రామకృష్ణ గారు మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు ఈరోజు ప్రతి పనిలో ముందుంటున్నారు వారిని గౌరవించాలని మహిళా సంఘం బలోపేతానికి మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని అట్లాగే ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని మనకొచ్చే హక్కులను సొంతంగా పోరాడి తెచ్చుకోవాలని మహిళలకు ధైర్యాన్ని చెప్పారు అట్లాగే నాయకులు చందు యాదవ్ గారు ప్రజానాట్యమండలి నాయకులు సుధాకర్ లు మాట్లాడుతూ శేర్లింగంపల్లి లో మహిళా సంఘం జిల్లాలోని గుర్తింపు వచ్చేలాగా వారికి మా సహకారం ఉంటుందని చెప్పడం జరిగింది భారతీయ మహిళా సమాఖ్య నూతన కమిటీ 7 వీరితో ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షురాలు టి వరలక్ష్మి ప్రధాన కార్యదర్శి డి లక్ష్మి ఉపాధ్యక్షులు ఈశ్వరమ్మ చంద్రకళ సహాయ కార్యదర్శి బాలమ్మ శేషమ్మ తిరుపతమ్మ లతోపాటు 15 మంది కౌన్సిల్ ఎన్నుకోవడం జరిగింది

## ప్రైవేటు స్కూళ్లలో పేద విద్యార్థులకు 25% సీట్లు కేటాయించాలి...



తెలంగాణ రాష్ట్రం లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలనీ, ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించి ఉచితం గా విద్యా బోధన చేయాలనీ బహుజన సమాజ్ పార్టీ,(బి ఎస్ పి) నాగర్ కర్నూల్ జిల్లా ఈసీ నెంబర్ బంకల దాసు, కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్యలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను డిమాండ్ చేశారు కొల్లాపూర్ నియోజక వర్గం లో బహుజన సమాజ్ పార్టీ,బీఎస్పీ సమావేశం ను ఆ పార్టీ నేతలు ఆదివారం రోజు నిర్వహించు కొన్నారు. ఈ సందర్భం గా బహుజన సమాజ్ పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య విలేకర్ల తో మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం తెలంగాణ రాష్ట్రం లో అమలు అవుతున్నదా..? ప్రైవేటు విద్యా సంస్థ లలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లను కేటాయించకపోవడమే విద్యా హక్కు చట్టం అమలా ...? అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించినా విద్యా హక్కు చట్టం అమలు ఇదేనా...? హైకోర్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ను ప్రశ్నిస్తూ మండిపడినా, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్య హక్కు చట్టంను అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యా హక్కు చట్టం 2009 అమల్లోకి వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రం లో ఇప్పటి వరకు పూర్తి స్థాయి లో ఎందుకు అమలు చేయట్లేదు అని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒక వేళ విద్య హక్కు చట్టం అమలు చేస్తే ఆ వివరాలను కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు సమర్పించలేదని ఆయన అన్నారు. విద్య హక్కు చట్టం అమలుపై పూర్తి వివరాలు సమర్పించాలంటూ బొల్లి కురుమయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టం అమలు పూర్తి వివరాలను బహిర్గతము చెయ్యక పోతే కొల్లాపూర్ నియోజకవర్గం లో ఉన్నటువంటి అన్ని ప్రైవేటు పాఠశాలలో 25 శాతం స్వీట్లు ఎస్సి, ఎస్టీ బీసీలకు రిజర్వేషన్స్ అమలు అవుతున్నాయా...? లేదా...? అని రికార్డులను తనిఖీ చేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ నాయకులు అన్నారు. విద్యాహక్కు చట్టం 2009 లోని సెక్షన్121 సీ ప్రకారం అన్ని ప్రైవేటు పాఠశాలలో కనీస వసతులు ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థులకు 25% సీట్లను కేటాయించాల్సి ఉందని ఆ దిశగా ప్రభుత్వము ప్రైవేటు పాఠశాలలు కృషి చేయాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశ కార్యక్రమం లో బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు విష్ణు, ప్రధాన కార్యదర్శి అంజి, కోళ్ల మధు, లక్ష్మణ్, నాగశేషి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా ను విజయవంతం చేయండి

**చలో హైదరాబాద్, 17 06 2025**
**మంగళవారం**
**లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా ను విజయవంతం చేయండి,**
**మారేడు శివశంకర్ ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి**




నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాగర్ కర్నూల్ మండల కౌన్సిల్ సమావేశం జరిగింది, ఈ సమావేశ అధ్యక్షులుగా సిద్దేశి విజయ్ మేస్త్రి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగింది,నాగర్ కర్నూల్ మండల భవన సంగం కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా మారేడు శివశంకర్ ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, చిన్నపాగ శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గారితో కలిసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మిక వర్గానికి చాలా తీరని అన్యాయం చేస్తుందని అన్నారు, ఏఐటీయూసీ మరియు ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నో జాతీయ సమ్మెలు పికిటింగులు నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినిపించకుండా కార్మిక హక్కులు చట్టాలు 44 చట్టాలను సాధిస్తే నాలుగు కోట్లుగా విభజించి కార్మికుల పుట్టగొట్టడం సరైన విధానం కాదన్నారు,
బడ పారిశ్రామికవేతల కు దారాదత్తంగా ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా అమ్మడం మే మొదటి ఏజెండగా పెట్టుకున్నారు, నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఇప్పటికైనా కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని లేని యెడల ఎన్నో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి జులై 9 జరిగే జాతీయ సమయం విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా నిర్వహిస్తామని తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగానికి అప్పజెప్పే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి, ఏఐటీయూసీ డిమాండు, బాగున్నా నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు ద్వారా ఎన్నో పథకాలు వర్తిస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకొని లేబర్ కార్డు తీయించుకుంటే ఫిదా లేబర్ కార్డు వచ్చిన తర్వాత మరణం, జననం, మ్యారేజ్ గిఫ్ట్ ల ద్వారా వచ్చే కార్మికులకు బెనిఫిట్ ను ఇవ్వకుండా మరణిస్తే క్లైమ్ చేయకుండా రకాలుగా కార్మికులను ఇబ్బందుల గురిచేస్తూ డేటు అయిపోయిందని కార్మికులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు, తక్షణమే లేబర్ కమిషనర్ ఆఫీసర్లు స్పందించి కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల హక్కులను కాలరాయకొండ చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం మీద ఉంది, కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల మీద రేపు జరగబోయే 17 06 2025 మంగళవారం నాడు జరిగే కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయాల్సిందిగా నాగర్ కర్నూల్ మండల భవన కార్మికుల అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సిద్దేశ్ విజయ్ మేస్త్రి, భవన కార్మిక సంఘం జిల్లా నాయకులు గొర్ల సత్యం, బత్తుల శివశంకర్, నాయకులు లింగం మేస్త్రి, లక్ష్మయ్య మేస్త్రి, రాములు మేస్త్రి, నాగయ్య మేస్త్రి, తదితర మేస్త్రీలు పాల్గొన్నారు,

# కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్ ఆపరేషన్

**కార్పొరేట్ శక్తుల కోసం కేంద్రంలో బిజెపి ఊడిగం**
**పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే..**
**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు,**
**ఘనంగా సిపిఐ భూపాలపల్లి పట్టణ 18 వ మహాసభలు**




జయశంకర్ భూపాలపల్లి : దేశంలో కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ చేపట్టిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ భూపాలపల్లి పట్టణ మహాసభ ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాసభ ప్రాంగణంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సుభాష్ కాలనీలోని సింగరేణి ఫంక్షన్ హాల్ లో జరిగిన మహాసభకు సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ అద్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్రం ఎంతోమందిని పాశవికంగా హత్య చేస్తున్నదని అన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశంలోని సహజ వనరులను కట్టబెట్టేందుకు, అడవులను వారికి అప్పగించేందుకు మావోయిస్టులను లేకుండా చేసేందుకే ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఒకవైపున మావోయిస్టులు తాము చర్చలకు సిద్దం అని ప్రకటించినా, లొంగిపోతున్నా వారిని చంపడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి మావోయిస్టులను దేశంలో లేకుండా చేస్తామని చెప్పడం ఫ్యూడల్, ఫాసిజం, హంతకుల మనస్తత్వానికి నిదర్శనం అని అన్నారు. తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలకు జరపాలని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మరోవైపు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, సింగరేణి సంస్థలను ప్రైవేటు పరం చేసి నిర్వీర్యం చేయడం కోసం కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను వారికి దారాధత్తం చేస్తున్నదని విమర్శించారు. కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీలకు వంతపాడుతూ పేదల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు వేలకోట్ల రూపాయల రాయితీ కల్పించి పేదల పై మాత్రం పెనుభారాలు మోపుతున్నారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో ప్రధాని మోడీ పావుగా మారాడాని, అమెరికాలో మన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నా మోడీ మాట్లాడడం లేదని అన్నారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని ప్రజలు మళ్లీ కాంగ్రెస్ అధికారం ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని, కాళేశ్వరం వల్ల ఉమ్మడి వరంగల్ భూపాలపల్లి జిల్లాలకు ఒక్క ఎకరానికి నీరు అందలేదని అన్నారు. ఎప్పటికైనా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని, భవిష్యత్తులో ప్రజల పక్షాన మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

**భూపాలపల్లి మున్సిపాలిటీపై ఎర్రజెండా ఎగరేద్దాం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భూపాలపల్లి మున్సిపాలిటీ పై ఎర్రజెండాను ఎగరవేద్దామని సిపిఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు.
చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. నూతన కమిటీ నిర్ణయాలను అమలు చేసే దిశగా పనిచేయాలని కోరారు.ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని మహాసభలో తీర్మానించారు.మీరు చేయబోయే ప్రతి పోరాటం లో రాష్ట్ర, జిల్లా పార్టీ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.ఈ మహా సభల్లో సిపిఐ కౌన్సిల్ సభ్యులు గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, జి శ్రీనివాస్, మాతంగి రామ్ చందర్, కొరిమి సుగుణ, మాజీ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమౌళి, ఆసిఫ్ పాషా, తాళ్ల పోషం నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్ తో పాటు 250 మంది డెలిగేట్స్ పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది- పగడాల యాదయ్య సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి




సిపిఎం పార్టీ నిరంతరం పేద ప్రజల కోసం పనిచేసే పార్టీ అని సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. శేరిలింగంపల్లి, గండిపేట్ మండలాల ముఖ్య కార్యకర్తల శిక్షణ తరగతులు గచ్చిబౌలి సుందర విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. నిరంతరం పేదల కష్టాలపై పోరాటం నిర్వహిస్తూ పాలకపక్ష ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహించే పార్టీ సిపిఎం మాత్రమే అని ఆయన అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా పరిపాల ఉన్నప్పటికీ ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం కేవలం ప్రజల మధ్య యువజన తీసుకొస్తూ తన పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. రోజురోజుకీ నిత్యవసరంగా పెరిగిపోతున్నాయని ప్రజలకు జీవన ప్రమాణాలు మాత్రం పెరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాటం చేసిన నాయకులను దేశద్రోహులనే ముద్రవేస్తూ అనేక నాయకులను జైలకు పంపారని గుర్తు చేశారు. కార్మికులను పూర్తిగా వారి హక్కులను కదరాశి విధంగా లేబర్ కోడి బిళ్ళను తీసుకొచ్చి కనీస వేతనాలు అమలు కార్మిక సంఘం పెట్టుకునే హక్కులను చాలా రాస్తుందని తెలిపారు. భవిష్యత్తు సిపిఎం కార్యకర్తలు రాజకీయ చైతన్యం పెంపొందించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తే దానిపై కఠినమైన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, జగదీష్,
జిల్లా నాయకులు శోభన్, మాణిక్యం, ప్రవీణ్, కృష్ణ పాల్గొన్నారు.



# మొయినాబాద్ ప్రజలు సిద్ధం కావాలి

సిపిఐ మొయినాబాద్ మండల మహాసభ. శీను అధ్యక్షతన. కేతిరెడ్డిపల్లి లో జరిగినది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ. మొయినాబాద్ ప్రాంతంలో ఇల్లు లేని నిరుపేదలకు. ఇంటి జాగాని ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వ భూములను గుర్తించి వాటిలో భూ పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు గారు. రామస్వామి గారు. ప్రభు లింగం. సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు

# దోపిడీ రహిత సమాజం కోసం.. పునరంకితమవుదాం

**వందేళ్ల కిందట మన దేశంలో మొట్టమొదటిసారిగా మే డే జరుపుకున్నాం. 1923లో మే డే సందర్భంగా మద్రాస్ మెరీనా బీచ్‌లో కామ్రేడ్ సింగరవేలు ఎర్రజెండా ఆవిష్కరించారు. అయితే నేడు మన కార్మిక వర్గం తిరిగి బ్రిటిష్ వలస పాలన నాటి పరిస్థితులలోకి నెట్టివేయబడుతోంది. ఎనిమిది గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల స్వేచ్ఛాధీనం కోసం చేసిన పోరాటానికి చిహ్నం మేడే. కార్మిక వర్గ పోరాటాలు, త్యాగాల ఫలితంగానే 8 గంటల పని విధానం ఏర్పడింది. గరిష్టంగా రోజుకి 8 గంటల పని, వారానికి 48 గంటల పని వుండాలని 1919లో జరిగిన ఐఎల్‌ఓ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) మొదటి సమావేశం నిర్ణయించింది. అంతేగాదు, కార్మికులు వర్గపోరాటం ద్వారా మాత్రమే మెరుగైన పని పరిస్థితులను సాధించుకోగలిగారు. సంఘాన్ని ఏర్పాటుచేసుకునే హక్కు సమ్మె చేసే హక్కు కూడా వారు పొందగలిగారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే 1948లో ఫ్యాక్టరీల చట్టం రూపొందించబడింది. స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్న కార్మికవర్గ ఆకాంక్షలు కొంతమేరకు ప్రతిబింబించేలా పని గంటలకు సంబంధించిన కొన్ని సెక్షన్లను ఈ చట్టంలో పొందుపరిచారు. అయితే, పెట్టుబడిదారుల లాభాల పెంపుకోసం ఏర్పడిన నయా ఉదారవాద పాలనలో పని గంటలను పెంచడం ద్వారా, వారు కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడి చేయడం ద్వారా కార్మికులను దోచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.**

మోడీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లలో ఒకటైన ఉపాధి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన నిబంధనల విషయమై సంస్థలకు మినహాయింపునిచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్నది. ఆ వెంటనే పలు రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలను 8 నుంచి 12కు పెంచుతూ ఫ్యాక్టరీ చట్టాన్ని సవరించాయి. అయితే కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిలో కొన్ని రాష్ట్రాలు వెనక్కి తగ్గాయి. ఈ క్రమంలోనే బిజెపి పాలనలో వున్న కర్ణాటక, డిఎంకె నాయకత్వంలోని తమిళనాడు ప్రభుత్వం కార్మికుల పనిగంటలను పెంచేలా ఫ్యాక్టరీల చట్టాన్ని సవరించాయి. కార్మిక సంఘాలతో పాటు పాలక డిఎంకె మిత్రపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తమిళనాడు ముఖ్యమంత్రి బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటించాల్సి వచ్చింది. కార్మికుడి నుంచి మరింత శ్రమను పిండుకోవాలన్నా, యజమాని లాభాలను మరింత పెంచుకోవాలన్నా పని గంటల పెంపు ముఖ్య సాధనంగా ఉపయోగపడుతుందన్నది తెలిసిన విషయమే.ద్రవ్యోల్బణం పెరిగిపోతోంటే మరీ ముఖ్యంగా ఆహారం, చమురు ధరలు పెరిగిపోతోంటే...అమెరికా, బ్రిటన్, అనేక యూరోపియన్ యూనియన్ దేశాలలో నిజవేతనాలు పడిపోతున్నాయి. బ్రిటన్‌లో జీవన ప్రమాణాలు 2022లో దారుణంగా పడిపోయాయి. భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం గత రెండేళ్లలో సుమారు 36.5 కోట్ల మంది గ్రామీణ కార్మికుల నిజవేతనాలు స్తబ్ధుగా వున్నాయి. 2014-15 నుంచి 2021-22 మధ్య నిజ వేతనాల వృద్ధి రేటు ఏడాదికి ఒక్క శాతం కంటే తక్కువగా నమోదైంది.

ప్రపంచవ్యాప్తంగా కార్మకవర్గం మేడే జరుపుకుంటున్న ఈ సందర్భంలో...పెట్టుబడిదారీ దేశాలలో 8 గంటల పని దినంతో పాటుగా కష్టపడి సాధించుకున్న హక్కులన్నీ దాడికి గురవుతున్నాయి. వేతనాలు, బోనస్‌లు, పింఛన్లు కోతకు గురవుతున్నాయి. పూర్తి పెన్షన్ పొందేందుకు రిటైర్మెంట్ వయసు పెంచుతున్నారు. కార్మిక సంఘాల హక్కులపై, మరీ ముఖ్యంగా సమ్మె చేసే హక్కుపైన దాడి జరుగుతోంది.

వ్యవస్థాగత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దాని నుంచి బైటపడే పరిష్కార మార్గాన్ని ఇప్పటికీ కనిపెట్టలేకపోయింది. కార్మిక వర్గం, శ్రమ జీవులు సృష్టించిన అపార సంపదను కొన్ని ధనిక దేశాలలో కొద్దిమంది స్వాధీనం చేసుకుంటున్నారు. అపూర్వమైన శాస్త్రసాంకేతిక పురోగతులను ప్రజా ప్రయోజనాల కోసం గాక, బడా కార్పొరేట్లు, బహుళజాతి కంపెనీల లాభాల కోసం వినియోగిస్తున్నారు. 1970లలో పెట్టుబడిదారీ సంక్షోభానికి పరిష్కారంగా తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానం విఫలమైనట్టుగా చాలా చోట్ల అంగీకరిస్తున్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికులకు, ఆ సంపదను సొంతం చేసుకొనే బడా పెట్టుబడిదారులకు మధ్య తీవ్రమౌతున్న వైరుధ్యాలకు పరిష్కారాన్ని కనుగొనలేకపోతున్నట్లు పెట్టుబడిదారీ విధానం గ్రహించింది.

ఈ తీవ్ర వైరుధ్యాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అన్ని రకాల భారీ పోరాటాలలోనూ



కనిపిస్తున్నాయి. రవాణా కార్మికులు, రైల్వే కార్మికులు, నర్సులు, డాక్టర్లతో సహా ఇతర ఆరోగ్య రంగ కార్మికులు, టీచర్లు, లెక్చరర్లు, విద్యారంగ ఉద్యోగులు, రిటైల్ రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, ఆటోమొబైల్ కార్మికులు, అమేజాన్, గూగుల్, స్టార్‌బక్స్ కార్మికులు, గిగ్ వర్కర్లు తదితరులు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, గ్రీస్...ఇతర అనేక దేశాలలో మునుపెన్నడూ లేని విధంగా సుదీర్ఘ సమ్మెలకు, అపూర్వమైన పోరాటాలకు దిగుతున్నారు.

మన దేశానికి వచ్చేసరికి 2022 మార్చిలో పది కేంద్ర కార్మిక సంఘాలు ఐక్య వేదికను ఏర్పాటు చేసుకుని రెండు రోజుల పాటు సమ్మె చేశాయి. ఇదిగాక బొగ్గు కార్మికులు, విద్యుత్, స్టీల్, బ్యాంకు, బీమా, స్కీమ్ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు రంగాల వారీగా పోరాటాలు చేపడుతున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాను, ఇతర డిమాండ్ల సాధన కోసం సమ్మెలు చేస్తున్నారు. ఈ పోరాటాల ధాటికి నూతన ఆర్థిక విధానాలు కొంత మేరకు వెనకపట్టు పట్టాయి. లేబర్‌కోడ్లు పార్లమెంట్‌లో పాసై మూడు సంవత్సరాలైనప్పటికీ వాటిని ప్రకటించలేకపోయింది. స్కీమ్ వర్కర్లు పోరాటాల ద్వారా వేతనం, ఇతర బెనిఫిట్లను సాధించుకోగలిగారు. పేదలకు, మరీ ముఖ్యంగా మహిళలు పిల్లలకు సేవ చేసే ఈ పథకాలను ప్రైవేటీకరించకుండా, నిర్వీర్యం చేయకుండా అడ్డుకోగలిగారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన రైతాంగం చేపట్టిన చారిత్రిక పోరాటంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సి వచ్చింది.

సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తమ ఉమ్మడి సమస్యలపై పోరాడేందుకు కలిసికట్టుగా ముందుకొస్తున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో వున్న మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలే వారి సమస్యలకు మూల కారణం. అందుకే వీటికి వ్యతిరేకంగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐడబ్ల్యుయు ఏప్రిల్ ఐదవ తేదీన భారీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని నిర్వహించాయి. అయితే, మన దేశంతోపాటు ప్రపంచ స్థాయి అనుభవాలను చూసినట్లయితే కేవలం పోరాటాలే సరిపోవు. నాయకత్వానికి నయా ఉదారవాద విధానాల పట్ల స్పష్టమైన ప్రత్యామ్నాయ దృక్పథం లేకపోవడాన్ని...

దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు చెందిన మితవాద శక్తులు అవకాశంగా తీసుకుని ప్రజల్లో వున్న అసంతృప్తి నుంచి ప్రయోజనం పొందుతున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, హంగేరి, పోలాండ్, నెదర్లాండ్స్...వంటి అనేక యూరోపియన్ దేశాలలోను, అమెరికాలోను ఇదే విధంగా జరిగింది. మన దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలోని మతతత్వ విభజన శక్తులు లాభం పొందుతున్నాయి. మితవాద శక్తులు ఉదారవాదాన్ని వ్యతిరేకించకుండా...కులం, మతం, జాతి, భాష పేరిట శ్రామికుల మధ్య చిచ్చు పెట్టి ఐక్య పోరాటాలను బలహీన పరుస్తున్నాయి. భారత దేశంలో మనం చూస్తున్నట్టుగా పాలక వర్గాలు మితవాద శక్తులకు మద్దతునిస్తున్నాయి. అపఖ్యాతి పాలైన ఉదారవాదానికి స్పష్టమైన ప్రజానుకూల ప్రత్యామ్నాయాన్ని కలిగివున్న వామపక్షాలు పోరాటాల్లో గెలుపొందకూడదన్నదే వాటి లక్ష్యంగా వుంది.

అందుకే, తమ తక్షణ సమస్యలైన పని గంటలు, వేతనాలు, సాంఘిక భద్రత, పని ప్రాంత హక్కులు వంటి వాటికి...ఈ విధానాలను పెంచి పోషించే నయా ఉదారవాద రాజకీయాలకు మధ్య గల సంబంధాన్ని కార్మికులకు, ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. కార్మిక వర్గానికి, శ్రమజీవులకు తమ తక్షణ శత్రువు ఎవరో మిత్రుడు ఎవరో తెలుసుకునేలా చేయాలి. వారి అసలు శత్రువులైన నయా ఉదారవాద విధానాలకు, దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు, పాలక- కాషాయ-కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరు సల్పేలా దిశానిర్దేశం చేయాలి. దోపిడీ రహిత సమాజాన్ని సాధించుకునే దిశగా కదలాలి. కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే కాకుండా...పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మొత్తం సమాజాన్ని విముక్తి చేయడం కోసం పునరంకితమవుదాం. 2023 మేడే నాడు మనం చేస్తున్న ప్రతిజ్ఞ ఇది.

# ప్రపంచీకరణపై సంధించిన కవితాస్త్రం

**అనునిత్యం మనిషిని సమ్మోహనపరుస్తూనే ఇప్పుడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్నఅతిపెద్ద సమస్య అయిపోయింది ప్రపంచీకరణ. జనజీవితమంతా మెల్లమెల్లగా దాని వ్యామోహపు కోరల్లో చిక్కుకొని దాని ఉక్కు పిడికిలిలో బిగుసుకుపోతూవుంది. ఆది చాప కింద నీరులా ప్రపంచ మంతా ఆక్రమించుకుంటూ వుంటే మనిషి దానికి దాసోహమైపోయి తన అస్తిత్వాన్నే కోల్పోతున్నాడు. ప్రపంచీ కరణ ఆవాహనతో మన సంపదే మనకు దూరమైపోతూ వుంది. మన హృదయాల్ని స్పృశించే అనుబంధాలు ఆర్థిక బంధాలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ధాటికి కవిత్వమూ నిరసన వెల్లువవుతోంది. అగ్రరాజ్యాల సామ్రాజ్యవాద దాహానికి చిన్నదేశాలు దాసోహమయ్యే వైనాన్ని అది తూర్పారబడుతోంది. ప్రపంచీకరణ నీడలో మనుగడ సాగిస్తున్న మనిషి జీవితం విలువలు కోల్పోవడాన్ని అది ఎత్తిచూపుతోంది. గ్లోబల్కైజేషన్ ఉక్కుపాదాల కింద నలిగిపోతున్న జనజీవితాల విషాదాన్నీ, పైకి కనిపించే పూల దరహాసం వంటి మోజులో పడి పతనమైపోతున్న సంస్కృతిని చూసి కవిత్వం కన్నీళ్ల పర్యంతమై పోతోంది. రోజురోజుకూ సహజ సౌందర్యాలను కోల్పోతూ కృత్రిమత్వాన్ని నింపుకుంటున్న మన పల్లెల దీనస్థితిని అది దృశ్యమానం చేస్తూ ప్రపంచీకరణ పట్ల వుండవలసిన అప్రమత్తతను ప్రమాద హెచ్చరికలా గుర్తుచేస్తూ వుంది.**



'భారతదేశం అట్లాంటిక్ మహాసముద్రం మీదికి ఒరిగి పోతోంది' అంటూ మూడు వాక్యాల్లో సామ్రాజ్యవాదపు వికటాట్టహాసాన్ని ధ్వనింపజేశాడు కవివరేణ్యుడు అద్దేపల్లి రామమోహనరావు. సామ్రాజ్యవాద దాహానికి అట్లాంటిక్ మహాసముద్రం ప్రతీక అయింది. మనిషికి ముంచుకొచ్చే ప్రమాదానికి సముద్రం సంకేతమైంది.

'ఇలా వుంటుందనుకోలేదు/ఉరితాడు
ఇంత అందంగా వుంటుందనుకోలేదు
ఒకర్నుంచి ఒకరిని వేరుచేసి
ఇంటినిండా శ్మశానం చేస్తుందనుకోలేదు
అందరం ఒకే ఇంటిలో వుంటాం
ప్రక్కప్రక్కనే కూర్చోనున్నా
ఒకరితో ఒకరం మాట్లాడుకోలేం
ఇల్లంతా పరచుకున్న రంగుల్లో
ఊపిరాడక మునకవేస్తుంటాం'
('ఉరితాడు' ఖండిక నుంచి)

అంటూ ఉరితాడ్కె మానవజీవితాన్ని కబళిస్తూ మనిషి అనుభూతుల్నీ, అనుబంధాల్ని పూర్తిగా తన వశం చేసుకుంటున్న ప్రపంచీకరణ పదఘట్టనల ఉద్ధృతాన్ని వర్ణిస్తాడు వర్తమాన కవి ఆశారాజు. ప్రపంచీకరణ విసిరిన అందమైన సాంకేతికత వలలో చిక్కుకుని విలవిలలాడు తోంది మానవ జీవితం. మన శరీరాలు మాత్రం పక్కపక్కనే వున్నా ఆప్యాయంగా మాట్లాడుకోలేని మన మనసులు మాత్రం ఆ సాంకేతికతకు కనెక్టు అయిపోయి వుంటుంది. మన ఆప్యాయతల్నీ, అనుబంధాల్నీ రంగరంగుల చానళ్ల రూపంలో, ఎన్నో హంగుల సోషల్ మీడియా యాప్‌ల రూపంలో హరించివేయడానికి మనమధ్యే పొంచివుంటుంది ప్రపంచీకరణ. అవును%ొా%దానికి ఉరితాడును మించిన ప్రతీక ఏముంటుంది!? అది మనిషి నిండా కృత్రిమత్వాన్ని, యాంత్రికతనూ నింపేస్తూ అతనిలోని అసల్కెన స్పృహను మాయం చేసేస్తూవుంది. ఆ యాంత్రికతలోనే మనిషి కొట్టుమిట్టాడుతూ మనిషితనాన్నే కోల్పోతూ వుంటాడు. అందుకే మనచుట్టూ అన్నీ వున్నా, మనచుట్టూ అందరూ వున్నా ఎవరూ లేనితనంతో మనం తెచ్చిపెట్టుకున్న శ్మశాన వైరాగ్యాన్ని అనుభవిస్తుంటాం. మనల్ని ఆవహించేసిన టెక్నాలజీలో ఊపిరి తీసుకోవడం కూడా కష్టమైపోతోంది.

'చురుకుదారాలను ఒంటికి చుట్టుకొని
పెరటిబావి దగ్గర జలకాలాడిన
జ్ఞాపకాల ఊట ఒకటుండేది
జీవన వ్యాసార్థాలకు అటూ ఇటూ
గంటలమోతలేని రెక్కల విహారం
పక్షుల్ని కర్ణభేరీలకు తగిలించుకొని
లోపలి లోకాన్ని మేల్కొలిపే ప్రభాతగానం
కావిట్లో తెచ్చిన చెరువు చేర్వాలును
వసారాలో మట్టికుండతో అనుసంధానించే విన్యాసం
ఒకటుండేది ఒకటుండేది ఒకటుండేది'
('చాలా ఒకట్లుండేవి' ఖండిక నుంచి)

ఎన్నెన్నో అందాల్ని వొలికించిన, ఎన్నెన్నో మధురానుబూతుల్ని అందించిన జ్ఞాపకాలు ప్రపంచీకరణ ఉచ్చులో చిక్కుకొని క్రమంగా మాయమైపోతూ పురాజ్ఞాపకాలుగా మిగిలిపోవడాన్ని గుర్తుచేసుకుంటాడు వర్తమాన కవి ఎమ్వీ రామిరెడ్డి. పెరటిబావి, మనసులో రాగాల్ని పలికించే పక్షుల ప్రభాతగానం, మట్టికుండ ద్వారా మన వొంటినిండా ఆరోగ్యాన్నందించే చెరువు చేర్వాలు%ొా% ఇప్పుడు ఈ పల్లె సౌందర్యాలన్నీ పురాజ్ఞాపకాల్కె పోతున్నాయి. ఆ జ్ఞాపకాల కోసం మనిషి పదేపదే పలవరించే క్షణాలు దాపురించే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. ఆ పల్లెలోని పచ్చని పొలాలు కాలుష్యాన్ని వొంటినిండా నింపుకొనే ఫ్యాక్టరీలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ఒక అదృశ్యశక్తిలా మనిషి నుంచి అందమైన జీవితాన్ని వేరుచేసేస్తూ వుంది. అతడి పలుకుకూ, కులుకుకూ, ఆఖరికి అతడి పూర్తి బతుకుకూ కృత్రిమత్వపు నాజూకుతనాన్ని తొడిగేస్తూవుంది. అతడిలోని అసల్కెన మనిషితనాన్ని కడిగేస్తూవుంది. ఆ దృశ్యాల్ని చూసి కవిత్వం కొండంత ఆవేదనను వెళ్లగక్కుతూ పూలకీ, ప్లాస్టిక్ పూలకీ గల తేడాను విడమరచిచెబుతోంది. అది మనిషి మనుగడను ప్రశ్నిస్తూ ఒక బృహత్తర బాధ్యతతో చ్కెతన్యవాహిక్కె అనేక హెచ్చరికలు చేస్తూనేవుంది.